www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 16- 8 - 2024 | సంపుటి : 20 | సంచిక : 336 | పేజీలు : 12 + 24 వెల : రూ. 6/-

Hyderabad, Vijayawada, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

# తెలంగాణకు స్వేచ్ఛ కల్పించాం

## ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నాం

ఆరు గ్యారెంటీలను అమలు చేసి చూపాం






**హైదరాబాద్, ఆగస్ట్15 (నినాదం న్యూస్):**

దేళ్లలో కోల్పోయిన స్వేచ్ఛను పునరుద్ధరించడంతోపాటు.. ఇచ్చిన హామిీలను అమలు చేస్తూ చిత్తశుద్ధితో పాలన సాగిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆరుగ్యారెంటీల్లో భాగంగా రైతులకు రుణమాఫీ చేశామని, రైతుభరోసా కూడా త్వరలోనే అందచేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ సాధించుకొని దశాబ్ద కాలమైనా రాష్ట్ర గీతం లేని పరిస్థితి మొన్నటి వరకు ఉందని సీఎం రేవంత్ అన్నారు. అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ...' గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించి ఆ లోటును భర్తీ చేశామని, తద్వారా సాంస్కృతిక పునరుజ్జీవనానికి నాంది పలికామని గోల్కొండ కోటలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రేవంత్ పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పోలీసులు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలను సీఎం తిలకించారు. పరేగడ్ గ్రౌండ్‌లో అమరులకు నివాళి అర్పించారు.

2

- రుణమాఫీతో రైతన్నల్లో ఆనందం
- త్వరలోనే రైతు భరోసా ..
- సన్న ధాన్యానికి 5వందల బోనస్
- రాష్ట్రగీతంగా జయజయహేను ప్రకటించాం
- అప్పలకుప్పగా చేసిన రాష్ట్రాన్ని సరిదిద్దుతున్నాం
- గోల్కొండ కోట వేదికగా సిఎం రేవంత్ స్వాతంత్ర్య సందేశం

voice



సీఎం రేవంత్ రెడ్డి ఆశీస్సులతో సీతారామ ప్రాజెక్టు నిర్మాణము నదుల అంగసంధానము అనే నా జీవిత ఆశయం నెరవేరినట్లు ఆయన అన్నారు.

– మంత్రి తుమ్మల



కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావు మాట్లాడే మాటలు అర్థరహితం... ఈ ప్రాజెక్టు పనులు 90శాతం పూర్తి చేశామని గొప్పలు చెప్పుకుంటున్న టిఆర్ఎస్ నాయకులు ప్రాజెక్టుని ఎందుకు పూర్తి చేయలేకపోయారు ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.

– మంత్రి పొంగులేటి

## రీ డిజైన్ పేరుతో వేల కోట్ల దోపిడి

సీఎం రేవంత్ రెడ్డి

సీతారామ ప్రాజెక్టు రాజీవ్ లెఫ్ట్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రారంభం

- రీ డిజైన్ పేరుతో గోదావరిలో ముంచేసిన కేసీఆర్
- దుమ్ముగూడెం సాగునీటి ప్రాజెక్టులు 18 వేల కోట్లు వేందల కోట్లు దోపిడి
- సీతారామ ప్రాజెక్టు రెండో లెఫ్ట్ కెనాల్‌ను ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి





**హరీష్.. చీము, నెత్తురు ఉంటే రాజీనామా చెయ్: సీఎం**

బ్రేక్ డ్యాన్స్ చేసుకోండనే ధైర్యం

## ఎలా వచ్చింది కేటీఆర్..?

- కేటీఆర్ అభ్యంతర వ్యాఖ్యలు
- మంత్రి సీతక్క ఫైర్





**హైదరాబాద్, (నినాదం):**

తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో మహిళలు బ్రేక్ డాన్సులు, రికార్డింగ్ డాన్సులు వేసుకోవచ్చని మాజీ మంత్రి కేటీఆర్ చేసిన అభ్యంతర వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిన సంగతి తెలిసిందే. ఈ అవకాశంపై రాష్ట్రంలోని మహిళలు హర్షం వ్యక్తం చేస్తుండగా.. కేటీఆర్ మాత్రం తీవ్ర అభ్యంతర వ్యాఖ్యలు చేయడంతో యావత్ మహిళా లోకం ఒక్కసారిగా భగ్గుమన్నది. కేటీఆర్ వ్యాఖ్యలపై తాజాగా.. మంత్రి సీతక్క వీడియోను రిలీజ్ చేశారు. మాజీ మంత్రి వ్యాఖ్యలను సీతక్క తీవ్రంగా తప్పుబట్టారు.

02

## ఓఆర్ఆర్‌పై ఘోర రోడ్డు ప్రమాదం..

ఐదుగురి మృతి.. పలువురికి తీవ్ర గాయాలు

02




# ఎట్టకేలకు ఒక్కరు



**సింగరేణిలో భారీగా బదిలీలు**

- లాంగ్ స్టాండింగ్‌పై నినాదం కథనం ఎఫెక్ట్
- జీడీకే 2 ఇంక్లైన్ అడిషనల్ మేనేజర్ బదిలీ
- మిగతా వారి సంగతేంటని ప్రశ్న


లాంగ్ స్టాండింగ్..
బడా లాబీయింగ్
సింగరేణిలో బదిలీలు లేని అధికారులు

**గోదావరిఖని ఆగస్టు 15( నినాదం):**

సింగరేణి ఆర్జీ వన్ ఏరియాలో ఒకే చోట పదేళ్లు పాతుకుపోయిన ఓ ఉద్యోగిని నినాదం కథనం కదిలించింది. లాంగ్ స్టాండింగ్ బడాలాబీయింగ్ అనే శీర్శికన ఈనెల 8న నినాదం దినపత్రిక ప్రధాన సంచిక మొదటిపేజీలో ఓ కథనం ప్రచురించింది. ఏండ్లతరబడి ఒకే చోట పనిచేస్తూ,కార్మికుల్ని నానా రకాలుగా ఇబ్బందిపెడుతున్న పలువురు అధికారుల వ్యవహారంపై సదరు కథనంలో తెలిపింది.కాగా గురువారం సింగరేణి సంస్థ భారీగా బదిలీలు చేపట్టింది.మొత్తం 56 మంది ఉద్యోగులకు స్థానచలనం కలుగగా ఇందులో 11 మంది స్థానికులున్నారు. వీరిలో లాంగ్ స్టాండింగ్‌లో ఉన్న మాధవరెడ్డి బదిలీ మాత్రం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. బదిలీయే లేని అధికారులనే వ్యాఖ్యకు సింగరేణి సంస్థ అడ్డుకట్టవేసినట్లయింది. ఇదేతరహాలో ఎస్ అండ్ పిసి,ఓసి 5 తదితర మైన్లలో మరికొందరు వేళ్లూనుకున్నారు. వారిని సైతం నిబంధనల ప్రకారం సాగనంపితే ఇక్కడి అనేక అవకతవకలకు పక్కాగా ఫుల్ స్టాప్ పడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. వీళ్ల బాధితులయిన పలువరు కార్మికులకు సైతం ఉన్నతాధికారులు విముక్తి కల్పించినవారవుతారని స్థానికులు భావిస్తున్నారు. కాగా లాంగ్ స్టాండింగ్ అధికారి అడిషనల్ మేనేజర్ మాధవరెడ్డి ఎం విటిసి కి బదిలీ అంశంలో ఇటీవలి నినాదం కథనం ప్రాధాన్యతగా మారింది.

Singareni

## శభాష్ రంగనాథ్.. మంచి పని చేస్తున్నారు!

**హైదరాబాద్, (నినాదం):**





హైడ్రా చేపడుతున్న కూల్చివేతలపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నా.. ఆ సంస్థ కమిషనర్ ఏవీ రంగనాథ్ వెనకడుగు వేయకపోవడం పట్ల మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళి ప్రశంసించారు. హైడ్రా చేపడుతున్న కూల్చివేతలపై మురళి గురువారం ఎక్స్ వేదికగా స్పందించారు. ఏవీ రంగనాథ్ పై ప్రశంసల వర్షం కురిపించారు.

2

## స్కిల్స్ యూనివర్సిటీ చైర్మన్‌గా ఆనంద్ మహీంద్రా

- ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం

**హైదరాబాద్, (నినాదం):**



తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ చైర్‌పర్సన్‌గా ప్రముఖ పారిశ్రామిక వేత్త, మహీంద్రా గ్రూపు సంస్థల చైర్మన్ ఆనంద్ మహీంద్రా నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆటోమొబైల్, ఏయిరోస్పేస్, డిఫెన్స్, ఎనర్జీ, ఐటీ వంటి ప్రముఖ రంగాల్లో మహీంద్రా గ్రూపు సంస్థలకు ఆయన చైర్మన్‌గా ఉన్నారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో స్కిల్స్

2

## రుణమాఫీ పేరుతో మభ్యపెడుతున్న ప్రభుత్వం

**మాఫీ జరగనందువల్లనే రాహుల్ రాలేదు**

- అప్పడు కరెంట్ పోతే వార్త.. ఇప్పడు కరెంట్ ఉంటే వార్త
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



**హైదరాబాద్, (నినాదం):**

కాంగ్రెస్ సర్కార్ రూ.2 లక్షల రైతు రుణమాఫీ పేరుతో రైతులను మభ్యపెడుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీరామారావు ఆరోపించారు. రుణమాఫీ సంపూర్ణంగా చేయనందుకే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాష్ట్రానికి రాలేదని విమర్శించారు. గురువారం ఆయన తెలంగాణ భవన్‌లో జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ.. పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు నుంచి ఎప్పుడైనా తీర్పు రావొచ్చని తెలిపారు. మైసూర్ బజ్జీలో మైసూర్ ఉండదనేది ఎంత వాస్తవమో, జాబ్ క్యాలెండర్లో జాబ్స్ ఉండయనేది అంతే నిజమని సెటైర్లు వేశారు. ఆగస్టు 15లోపు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్ అబద్దం చెప్పారని మండిపడ్డారు.

➢ 2వ పేజిలో..

## మీరు దగా చేస్తే.. రాజీనామా ఎవరు చేయాలి

- రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు సీరియస్



**హైదరాబాద్, (నినాదం):**

రుణమాఫీ హామీపై మాట తప్పినందుకు సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ధ్వజమెత్తారు. తాను ముఖ్యమంత్రి స్థాయికి తగ్గట్టు ప్రవర్తించ లేడనే విషయాన్ని ప్రతి సందర్భంలోనూ రేవంత్ రెడ్డి నిరూపించుకుంటున్నాడని విమర్శిం చారు.

2లో.

## ప్రపంచ నైపుణ్యాల రాజధానిగా భారత్

తయారీ రంగంలో గ్లోబల్ హబ్‌గా మారాలి
ప్రపంచానికే అన్నం పెట్టే స్థాయికి భారత్ ఎదగాలి

**వికసిత్ భారత్ 2047 నినాదం.. 140 కోట్ల మంది ప్రజల కల**

- దేశాభివృద్ధికి నూతన ఆర్థిక విధానాలు అమలు
- అంతరిక్ష రంగంలో బలమైన శక్తిగా భారత్
- వచ్చే ఐదేళ్లలో 75వేల మెడికల్ సీట్ల
- నూతన నేర చట్టాలతో న్యాయానికే ప్రాధాన్యత
- మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు
- ఎర్రకోట వేదికగా ప్రధాని మోడీ సందేశం



Modi's Speech

**న్యూఢిల్లీ, ఆగస్ట్15(నినాదం న్యూస్):**

భారత్‌ను ప్రపంచ నైపుణ్యాల రాజధానిగా మార్చాలని, తయారీ రంగంలో గ్లోబల్ హబ్‌గా భారత్‌ను మార్చాలన్నదే లక్ష్యమని ప్రధాని మోడీ అన్నారు.2047 నాటికి వికసిత భారత్ మనందరి లక్ష్యమని తెలిపారు. ప్రపంచానికే అన్నం పెట్టే స్థాయికి భారత దేశం ఎదగాలని, దేశాభివృద్ధికి పాలనా సంస్కరణలు అవసరమని, అలాగే న్యాయ వ్యవస్థలో సంస్కరణలు అవసరమని, అంతరిక్షంలో భారత్ స్పేస్ స్టేషన్ త్వరలో సాకారం కావాలన్నారు. దళితులు, పీడితులు, ఆదివాసీలు గౌరవంగా బతకాలని పేర్కొన్నారు. ఢిల్లీలో 78వ స్వాతంత్య దినోత్సవం వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఎర్రకోటపై జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు..

2






నినాదం

తెలంగాణ వార్తలు

శుక్రవారం తెలంగాణ
16 ఆగస్టు 2024
www.ninadam.co.in

# తెలంగాణకు స్వేచ్ఛ కల్పించాం



మా సిద్ధాంతం గాంధీ సిద్ధాంతం. మా వాదం గాంధేయవాదం. తెలంగాణ రాష్ట్ర పేరును సూచించే సంక్షిప్త అక్షరాల విషయంలో టిఎస్ స్థానంలోటిజిని ప్రభుత్వం పునరుద్ధరించింది. ఇది ప్రజల ఆకాంక్ష. మా ప్రభుత్వం అధికారం చేపట్టేనాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా విధ్వంసమై ఉంది. గత పది సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అప్పు దాదాపు 10 రెట్లు పెరిగింది. రాష్ట్ర ఆవిర్భావ సమయంలో రూ.75,577 కోట్లుగా ఉన్న అప్పు, గత ఏడాది డిసెంబరు నాటికి దాదాపు రూ.7 లక్షల కోట్లకు చేరింది. దీనిపై శ్వేతపత్రం కూడా విడుదల చేశాం. దయనీయ స్థితిలో ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచేందుకు ఆర్థిక పునరుజ్జీవనం అవసరం అని భావించాం. ఆ దిశగా రాష్ట్ర అప్పులను రీస్ట్రక్చర్ చేయించే ప్రయత్నంలో ఉన్నాం. ఇటీవల అమెరికా పర్యటనలో ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడితో సమావేశమయ్యాం. తక్కువ వడ్డీలతో రాష్ట్రాభివృద్ధికి అవసరమైన నిధులు సమకూర్చుకునే అంశంపై మా మధ్య సానుకూల చర్చలు జరిగాయని చెప్పడానికి సంతోషిస్తున్నాం. గతంలో మాదిరిగా అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి... రాష్ట్ర ప్రజల నెత్తిన మోయలేని భారం మోపే పనులు మేం చేయబోం అని స్పష్టం చేశాం. ఆర్థిక అవరోధాలు ఉన్నా ప్రతి ఇంటా సౌభాగ్యాన్ని నింపాలనే మహాసంకల్పంతో రూపొందించిన అభయహస్తం హామీలన్నీ తూ.చ తప్పకుండా అమలు చేసే ప్రయత్నం చేస్తున్నాం అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.. పంచవర్ష ప్రణాళికలు రచించి, ఈ దేశానికి వ్యవసాయ, పారిశ్రామిక అభివృద్ధి అన్నవి రెండు కళ్లు అని నమ్మి ఆ దిశగా తొలి అడుగులు వేయించిన దార్శనికుడు పండిట్ నెహ్రూ, ఆయన ప్రారంభించిన సాగునీటి ప్రాజెక్టులను మనం ఈ రోజు ఆధునిక దేవాలయాలుగా పిలుచు కుంటున్నాం. ఈ దేశంలో కోట్లాది ఎకరాలు పంటలతో పచ్చతోరణాన్ని కట్టుకున్నాయంటే దానికి కారణం నెహ్రూ ప్రారంభించిన సాగునీటి ప్రాజెక్టులే. నాగార్జున సాగర్, శ్రీశైలం, భాక్రానంగల్, శ్రీరాంసాగర్ లాంటి ప్రాజెక్టులు నెహ్రూ ప్రారంభిస్తే... ఆ తర్వాత వాటిని పూర్తి చేసి, కోట్లాది మంది రైతుల పొలాలకు సాగు జలాలు పారించిన ఘనత స్వర్గీయ ఇందిరాగాంధీకి దక్కుతుంది. అంతేకాదు, పారిశ్రామికంగా బిహెచ్‌ఇఎల్, ఇసిఐఎల్, ఐడిపిఎల్, మిథాని వంటి ఎన్నో ప్రభుత్వ రంగ సంస్థలు ఆ స్వర్ణయుగంలో నెలకొల్పబడినవే. హరిత విప్లవం, శ్వేత విప్లవం, నీలి విప్లవం చేపట్టి అన్నిరంగాల సమగ్రాభివృద్ధికి కృషిచేసిన ఘనత నాటి ప్రభుత్వానిది. వరంగల్ డిక్లరేషన్ అమలులో భాగంగా రుణమాఫీ చేస్తున్నాం. ఆరోగ్యశ్రీ పథకానికి పూర్వ వైభవం తెచ్చాం. దీని పరిమితిని రూ.10 లక్షలకు పెంచాం. సన్నరకం వరి సాగును ప్రోత్సహించే దుకు రూ.500 బోనస్ చెల్లిస్తాం. దీని కోసం 33 రకాల వరి ధాన్యాలను గుర్తించాం. పెండింగ్ ధరణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించాం. భూ సమస్యల పరిష్కారానికి సమగ్ర చట్టం తీసుకురావాలని భావిస్తున్నాం. డ్రగ్స్ నియంత్రణకు కఠిన నిర్ణయాలు తీసుకున్నాం. టీ-న్యాబ్‌ను బలోపేతం చేశాం. సైబర్ మోసాలు, నేరాల బారిన పడిన వారికి సహాయం కోసం 1930 నంబర్ ఏర్పాటు చేశాం. త్వరలో విద్యా కమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. అంగన్వాడీలను ప్రీప్రైమరీ స్కూళ్లుగా మార్చబోతున్నాం. ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్లను నిర్మిస్తాం. ఇటీవలే స్కిల్ యూనివర్సిటికి శంకుస్థాపన చేశాం. స్కిల్ వర్సిటీకి ఆనంద్ మహీంద్రాను ఛైర్మన్‌గా నియమించాం. మరోవైపు హైదరాబాద్ నగరాన్ని ప్రణాళికాబద్ధంగా నిర్మించడానికి హైడ్రా ఏర్పాటు చేసుకున్నాం.' అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

ప్రముఖ ప్రజాకవి అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ...' గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించి తెలంగాణ సాధించుకొని దశాబ్ద కాలమైనా రాష్ట్ర గీతం లేని పరిస్థితికి భర్తీ చేశామన్నారు. 2014లో కాంగ్రెస్ అధికారం కోల్పోయే నాటికి గ్యాస్ ధర 410 రూపాయలు ఉండే..నేడు అది 1200లకు చేరిందన్నారు. అందుకే తిరిగి దాన్ని 500 రూపాయలకే ఇవ్వాలన్న సంకల్పంతో మహాలక్ష్మి పథకం ఫిబ్రవరి 27న ప్రారంభించామన్నారు. 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ వాడే ప్రతి ఇంటికీ ఉచిత వెలుగులు పంచుతున్నామని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా ప్రస్తుతం 47 లక్షల 13 వేల 112 మంది లబ్ధి పొందుతున్నారని తెలిపారు. కేంద్రం అందిస్తున్న ఫసల్ బీమా యోజన పథకంలో చేరి రైతులకు పంటలబీమా పథకం వర్తింప చేస్తామన్నారు. 'ధరణి సమస్య పరిష్కారానికి 2024 మార్చి 1 నుంచి 15 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించామన్నారు. ప్రతీ నియోజకవర్గంలో కనీసం 3,500 ఇళ్ల చొప్పున నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. పేదలు ఇళ్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటపై జాతీయ జెండాను తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం పోలీసు సిబ్బంది నుంచి గౌరవవందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రుణమాఫీ పేరుతో మభ్యపెడుతున్న ప్రభుత్వం

స్టేషన్ ఘనపూర్‌కి త్వరలోనే ఉప ఎన్నిక వస్తుందని.. అక్కడి నుంచి బీఆర్ఎస్ నేత రాజయ్య గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. స్టేషన్‌ఘనపూర్ నియోజక వర్గంలో కడియం కావ్య, శ్రీహరిని ప్రజలు త్వరలోనే నిలదీస్తారని హెచ్చిరించారు. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట రావుపై హైకోర్టుకు వెళ్లాం. మిగతా వారిపై కూడా సుప్రీం కోర్టుకు వెళతాం. అసెంబ్లీ ఎన్నికల్లో 14 స్థానాల్లో స్వల్ప తేడాతో ఓడిపోయాం. నేతలు, కార్యకర్తలు బాధపడాల్సిన పనిలేదు, భయపడాల్సిన అవసరం లేదు. కాంగ్రెస్ అడ్డగోలు హామీలను ప్రజలు నమ్మి మోసపోయారు. సీఎం రేవంత్ రెడ్డి 8 నెలల పాలనలో రాష్ట్రంలో కరెంట్ మాయమైంది. కేసీఆర్ పాలనలో కరెంట్ పోతే వార్త, రేవంత్ పాలనలో కరెంట్ ఉంటే వార్త. ఊసరవెల్లులు పాలన చేస్తే తొండలు, బల్లుల వల్ల కూడా కరెంట్ పోతుంది. నోటిఫికేషన్ ఇవ్వకుండానే 30వేల ఉద్యోగాలు ఎలా ఇచ్చారు. కాంగ్రెస్ నిజస్వరూపం తెలంగాణ యువతకు ఇప్పుడిప్పుడే అర్థం అవుతోంది. జాబ్ క్యాలెండర్ పేరుతో జాబ్‌లెస్ క్యాలెండర్ విడుదల చేశారు. రేవంత్ ప్రభుత్వం రైతుబంధు ఎగ్గొట్టి రుణమాఫీ అని బిల్డప్ ఇస్తోంది. ఆగస్టు 15 వచ్చినా రెండు లక్షల రుణమాఫీ కాలేదు. అందుకే రాహుల్ గాంధీ రమ్మన్నా రావడం లేదు. రేవంత్ రెడ్డి తులం బంగారం కాదు తులం ఇనుము కూడా ఇవ్వరు. ఆసరా రూ.4 వేలు పెంచుతాం అని మాట తప్పారు. బీఆర్ ఎస్‌ది కుటుంబ పాలన అని విమర్శలు చేశారు. ప్రస్తుతం ఎక్కడ చూసినా రేవంత్ రేవంత్ సోదరులే కనిపిస్తున్నారు. రేవంత్ రెడ్డి బావమరిది సృజన్ రెడ్డి కంపెనీకి రూ. వెయ్యి కోట్ల టెండర్ ఇచ్చారు. రాష్ట్రం దివాళా తీసిందని రేవంత్ మాట్లాడుతున్నారు. ఇలా అబద్దాలు చెబితే ఎవరైనా నమ్ముతారా? 2019లోనే మా సర్కార్‌తో కాగ్నిజెంట్ ఒప్పందం చేసుకుంది. కాగ్నిజెంట్‌ను కాంగ్రెస్ తీసుకొచ్చినట్లుగా కవరింగ్ ఇస్తున్నారు. '2014లో కాంగ్రెస్ సర్కార్ మాకు రాష్ట్రాన్ని అప్పజెప్పిన నాటికి తెలంగాణ రూ.300 కోట్ల రెవెన్యూ మిగులు రాష్ట్రం. 2023లో మేము తిరిగి రాష్ట్రాన్ని అప్పగించే నాటికి రూ.5 వేల 900 కోట్ల రెవెన్యూ మిగులు ఉంది. అప్పులు చేస్తే రెవెన్యూ మిగులు రాష్ట్రంగా ఎలా ఉంటుంది. బీజేపీతో చీకటి ఒప్పందం చేసుకోవడానికి మాకేం ఖర్మ. మాకు ఒప్పందం ఉంటే మా ఇంటి ఆడ బిడ్డ ఇన్ని రోజులు జైలులో ఉంటుందా. ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ వీపు చింతపండు అవుతుంది. త్వరలోనే అన్ని నియోజక వర్గాల్లో శిక్షణ తరగతులు పెడతాం. కేసీఆర్ పూర్తి చేసిన సీతారామ ప్రాజెక్ట్‌ను రేవంత్ తానే పూర్తి చేసినట్లు చెబుతున్నారు. ఈ స్టంట్లతో ప్రజలను మోసం చేయలేరు' అని కేటీఆర్ అన్నారు.

### స్కిల్స్ యూనివర్సిటీ ఛైర్మన్‌గా ఆనంద్ మహీంద్రా

ఇండియా యూనివర్సిటీని ఏర్పాటు చేస్తూ ఇటీవలే అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందింది. దీని ఏర్పాటు కోసం ఆగస్టు ఒకటో తేదీన రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేట బేగరికంచెలో సీఎం రేవంత్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. అలాగే ముఖ్యమంత్రి ఇటీవలి కాలంలోనే ఆనంద్ మహీంద్రాతో సమావేశమై స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు, లక్ష్యాలను వివరించి దానికి ఛైర్ పర్సన్ గా కొనసాగాలను కోరారు. కొత్త స్కిల్ యూనివర్సిటీ ఛైర్మన్ గా ఉండటానికి ఆనంద్ మహీంద్ర సానుకూలంగా స్పందించారని, కొద్ది రోజుల్లో ఆయన స్కిల్స్ యూనివర్సిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ ఛైర్ పర్సన్ గా ఆయన పేరును ఖరారు చేస్తూ.. ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే ఏడాది పాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొంది.

## రీ డిజైన్ పేరుతో గత ప్రభుత్వం వేల కోట్ల దోపిడి

**మణుగూరు ఆగస్టు 15( నినాదం న్యూస్):**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పేరుతో పదేళ్ల అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం రీ డిజైన్ ల పేరుతో వేల కోటి రూపాయలు దోసుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం పూసుగూడెం వద్ద నిర్మించిన సీతారామ ప్రాజెక్టు రాజీవ్ లెఫ్ట్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ ఎత్తిపోతల పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం నీటిని దిగువ ప్రాంతాలకు విడుదల చేస్తూ ఆయన మాట్లాడారు..... రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పదేళ్ల కాలంలో గత ప్రభుత్వం దివాలా తీపిచ్చిన వివిధ ప్రాంతాల నుంచి మిగతా మంత్రులు ఒత్తిడి ఉన్న ఆ ఒత్తిడిని తట్టుకుంటూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సస్యశ్యామలం చేసేందుకు ముందుకు వచ్చి సీతారామ ప్రాజెక్టును పూర్తి చేయడం జరిగిందని తద్వారా ఈరోజు నుంచి నీటిని కూడా విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. మొదట్లో ఇందిరా రాజీవ్ సాగర్ ప్రాజెక్టుగా నామకరణం చేసిన దానిని మార్పులు చేర్పులు చేస్తూ కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుని చివరకు రీ డిజైన్ పేరుతో సీతారామ ప్రాజెక్టుని గోదావరిలో ముంచేసి వెళ్లిపోయాడని ఆయన ఆరోపించాడు. కేసీఆర్ మేనల్లుడు హరీష్ రావు కేటీఆర్ మాటలు బోగస్ మాటలతో మళ్ళీ తెలంగాణ ప్రజలను బురిడీ కొట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. పదేళ్ల అధికారంలో ఉండి సీతారామ ప్రాజెక్టుని పూర్తి చేయలేక రీ డిజైన్ పేరుతో ఎస్టిమేషన్ అమౌంట్ ని రెట్టింపు చేసి వేలకోట్లు దోచుకుని దాసుకున్నారని ఆయన ఆరోపించారు. హరీష్ రావు కేసీఆర్ పరిస్థితి ఎలా ఉందంటే శివుడి గుడికి వెళ్లి శివుడి మీద భక్తి చెప్పులు మీద ముక్తి అన్న చందాగా వాళ్ళ తీరు మారిందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు ఈ సీతారామ ప్రాజెక్టు ద్వారా లక్ష ఇరవై వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేశామని ఆయన తెలిపారు సాగునీటి ప్రాజెక్టులకు 1,80,000 కోటి రూపాయలు ఖర్చు చేసినా ఇప్పటివరకు నీళ్లు ఇవ్వలేక లేకపోయారని ఇదే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన వనరుల శాఖ మంత్రి కలిసి వారి అనుమతులు తీసు కొని కృష్ణా గోదావరి నదులను అనుసం ధానం చేయడం జరిగిందని ఆయన అన్నారు. దుమ్ముగూడెం సాగునీటి ప్రాజెక్టులు 1500 కోట్లకు పూర్తి అవ్వాల్సిన ఉండగా ప్రాజెక్టుల్ని రీడిజైన్ పేరుతో కేసీఆర్ ప్రభుత్వం 18 వేల కోటి రూపాయలు నిధులు కేటాయించి వందల కోటి రూపాయలు దోచుకోవడం జరిగిందన్నారు. అలాగే 400 కోట్ల రూపాయలు రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు విద్యుత్ బకాయిలు పెండింగ్లో ఉన్నాయి వాటికి సంబంధించిన డిపిఆర్ చెల్లించక పెండింగ్లో పెట్టడం జరిగిందని ఆయన అన్నారు. వారు చేసిన లోపాలు సరిదిద్దుకుంటూ ఇప్పుడిప్పుడే నెమ్మదిగా రాష్ట్ర అభివృద్ధిని గాడిలో పెడుతున్నామని ఆయన అన్నారు. సీతమ్మ సాగర్ ని పూర్తి చేసిన సందర్భంగా భద్రాద్రి రాముల వారి దయవలన గోదారమ్మ తల్లి మాపై ప్రేమ గుర్తించేందుకు ఆ నీటితో మమ్మల్ని తడిపి సంప్రుష్టి చేసుకోవడం జరిగిందని ఆయన అన్నారు.

**రాష్ట్ర మంత్రి తుమ్మల మాట్లాడుతూ....** సీతారామ ప్రాజెక్టు పూర్తి అవటం రాజీవ్ కెనాల్ ద్వారా లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటిని విడుదల చేయటం నా జీవిత కళ నా రాజకీయ కల నెరవేరిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. 2004లో అప్పటి ఉమ్మడి రాష్ట్రాలు ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కృష్ణ గోదావరి జలాలను అనుసంధానం చేయాలని ప్రతిపాదనతోనే దుమ్ముగూడెం వద్ద సీతారామ ప్రాజెక్టు పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. దీనిని గత ప్రభుత్వం కేసీఆర్ నిర్లక్ష్యంతో ఎక్కడ పనులు అక్కడే వదిలేసి వెళ్లిపోవడం సీఎం రేవంత్ రెడ్డి ఆశీస్సులతో సీతారామ ప్రాజెక్టు నిర్మాణము నదుల అంగసంధానము అనే నా జీవిత ఆశయం నెరవేరినట్టు ఆయన ఆనందం వ్యక్తం చేశారు

**మంత్రి పొంగిలేటి మాట్లాడుతూ......** వైయస్సార్ కలను ప్రాజెక్టు పనులను నిర్వీరామం చేసిన కేసీఆర్ కల్లబొల్లి మాటలతో ప్రజలను మళ్లీ బురిడీ కొట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు. అసలు ప్రాజెక్టు నిర్మాణ వ్యూహకర్త దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. ఈ ప్రాజెక్టు కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావు మాట్లాడే మాటలు అర్థరహితంగా ఉన్నాయని ఒక్కసారి వాళ్లకు వెనక తిరిగి ఆలోచించుకోవాలని ఆయన పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టు పనులు 90 శాతం పూర్తి చేశామని గొప్పలు చెప్పుకుంటున్న టిఆర్ఎస్ నాయకులు ప్రాజెక్టుని ఎందుకు పూర్తి చేయలేకపోయారు ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందని అని అన్నారు. 18 వేల కోట్ల రూపాయలు రీడిజన్ పేరుతో నిధులు మంజూరు చేసి 39% పనులను నిర్వహించి ఎక్కడ పనులు అక్కడ వదిలేసి వెళ్లిపోవడం జరిగిందని ఆయన అన్నారు. ఆరు నెలల్లో మరలా ఏడు వేల కోటి రూపాయలు మంజూరు చేసి మరల ప్రాజెక్టు పనులు పూర్తి చేసి నీటిని విడుదల చేయడం జరిగిందని అన్నారు

**2 లెఫ్ట్ కెనాల్ ను ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం బి జి కొత్తూరు వద్ద నిర్మించిన సీతారామ ప్రాజెక్టు రాజీవ్ లెఫ్ట్ రెండవ కెనాల్ ను గురువారం రాష్ట్రమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి బటన్ నొక్కి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రారంభించారు. ప్రారంభంతో గోదావరి జలాలు పరువలతోకుతూ రాజీవ్ కాలువల ద్వారా దిగు ప్రాంతానికి వెళుతున్నాయి. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ ఇన్చార్జి మంత్రిగా ఈ జిల్లాకు ఉండి సీతారామ ప్రాజెక్టును ప్రారంభించడంతో నా జన్మ ధన్యమైందని అన్నారు. . సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు డిఎస్పి రవీంద్రారెడ్డి స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మీరు దగా చేస్తే.. రాజీనామా ఎవరు చేయాలి

అబద్ధం కూడా సిగ్గుపడి మూసీలో దూకి ఆత్మహత్య చేసుకునేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రవర్తన ఉందని అన్నారు. దేవుళ్ల మీద ఒట్లు పెట్టుకొని కూడా మాట మీద నిలబడక పోగా, నిస్సిగ్గుగా బీఆర్ఎస్‌పై, తనపై అవాకులు చెవాకులు పేలాడని హరీశ్‌రావు విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు సోనియా గాంధీ పుట్టిన రోజు కానుకగా డిసెంబర్ 9 నాటికి రూ.40వేల కోట్లను రుణాలను ఏకకాలంలో మాఫీ చేస్తానని రేవంత్ రెడ్డే అన్నారని హరీశ్‌రావు గుర్తు చేశారు. అది నెరవేర్చలేక పార్లమెంట్ ఎన్నికల ముందు మరో నాటకానికి తెరలేపారని విమర్శించారు. ఆగస్టు 15వ తేదీ వరకు 31వేల కోట్లు మాఫీ చేస్తానని ఎన్నికల ప్రచారంలో ఊదరగొట్టిందని.. 9వేల కోట్లు కోత పెట్టిందని అన్నారు. అయినప్పటికీ ప్రజలు నమ్మడం లేదని ప్రతి ఊరి దేవుడి మీద ప్రమాణాలు చేసిందని ఎద్దేవా చేశారు. సోనియా మీద ఒట్టు పెట్టినా, దేవుళ్ల మీద ఒట్టు పెట్టినా అబద్ధమే నా లక్షణం. మోసమే నా విధానం. మాట తప్పడమే నా నైజం అనే విధంగా తన నిజస్వరూపాన్ని రేవంత్ రెడ్డి బట్టబయలు చేసుకున్నారని హరీశ్‌రావు విమర్శించారు. తమ హయాంలో మొదటి దఫాలో రైతులకు రూ.లక్ష రుణమాఫీ చేస్తేనే 35లక్షల మంది రైతులకు దాదాపు 17వేల కోట్లు అయ్యిందని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి చేసిన తప్పు తెలంగాణ ప్రజలకు ముప్పుగా మారొద్దని ఆ దేవుళ్లను ప్రార్థించి వస్తానని పేర్కొన్నారు.

## హరీష్.. చీము, నెత్తురు ఉంటే రాజీనామా చెయ్: సీఎం

ఖమ్మం,ఆగస్ట్15(ఆర్ఎన్ఎ): రుణమాఫీ చేయలేరని.. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తే సిద్ధిపేట ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేసిన హరీశ్‌రావు వెంటనే రాజీనామా చేయాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. రుణమాఫీ అమలు చేశాం.. హరీశ్‌రావు రాజీనామా చేయాలి లేదంటే తెలంగాణ రైతాంగానికి క్షమాపణ చెప్పాలి. లేదా అమర వీరుల స్తూపం వద్ద ముక్కు నేలకు రాయాలి. తాను విసిరిన సవాల్‌ను వెనక్కి తీసుకుంటున్నట్టు హరీశ్‌రావు చెప్పాలఅని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. మూడో విడత రైతు రుణమాఫీ సందర్భంగా.. 'సాగుకు జీవం.. రైతుకు ఊతం' పేరుతో ఖమ్మం జిల్లా వైరాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశామని.. చీము, నెత్తురు ఉంటే హరీష్ రాజీనామా ఖమ్మం జిల్లా వైరా బహిరంగసభలో ఛాలెంజ్ చేశారు. రాజీనామా చేస్తే సరే.. లేకుంటే ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమండ్ చేశారు. అంతేకాదు.. ' హరీష్‌రావు రాజీనామా చెయ్యి.. మళ్లీ ఎలా గెలుస్తావో చూస్తా. సిద్ధిపేటలో హరీష్‌ను ఓడించే బాధ్యత నాది. బీఆర్ఎస్ పార్టీ బతుకు బస్టాండ్ అయ్యింది. బీఆర్ఎస్‌ను బంగాళాఖాతంలో కలుపుతాం' అని ఈ సభావేదికగా రేవంత్ మరో ఛాలెంజ్ చేశారు. తెలంగాణలో మూడో విడత రుణమాఫీ నిధులు విడుదల అయ్యాయి. రైతు డిక్లరేషన్‌లో చెప్పిన విధంగా రుణమాఫీ చేసినట్లు రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మూడో విడతలో రూ.2 లక్షల వరకు రైతు రుణాలు మాఫీ చేస్తున్నట్లు ప్రకటించారు. కాగా.. ఈ మూడో విడతలో 14.4 లక్షల మంది రైతులకు రుణమాఫీ కానుంది. శుక్రవారం నాడు రైతుల ఖాతాల్లో రుణమాఫీ నగదు జమ కానుంది. ఇప్పటికే 2 విడతల్లో రూ.లక్షన్నర వరకు రుణాలు మాఫీ కాగా.. 2 విడతల్లో రూ.12 వేల కోట్లు రుణమాఫీ చేసింది రేవంత్ సర్కార్. ఖమ్మం గడ్డ కాంగ్రెస్ అడ్డా అని ధీమాగా చెప్పారు సీఎం. దేశానికి స్వాతంత్య్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ అని చెప్పుకొచ్చారు. రైతులకు రుణమాఫీ చేస్తామని రాహుల్ మాట ఇచ్చారని.. రైతుల ఖాతాల్లో రూ.18 వేల కోట్లు వేస్తున్నామని సభావేదికగా రేవంత్ ప్రకటించారు. బ్యాంకుల నుంచి రైతులకు విముక్తి కలిగించాం. రైతులు స్వేచ్ఛా వాయువులు పీల్చుకునేలా చేశాం. ఎంతమంది అడ్డుపడినా రుణమాఫీ అమలు చేశాం. లోక్‌సభ ఎన్నికల తర్వాత కూడా బీఆర్ఎస్ బుద్ధి మారలేదు. ప్రజలే తప్పు చేశారన్నట్లుగా కేటీఆర్ మాట్లాడుతున్నాడు' అని రేవంత్ కన్నెర్రజేశారు. వరంగల్ వేదికగా తెలంగాణ రైతులకు రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ మాట ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు రూ.31వేల కోట్లతో రుణమాఫీ చేశాం. లక్షన్నర నుంచి రెండు లక్షల వరకు రైతురుణాలను మాఫీ చేసింది తెలంగాణ ప్రభుత్వం. ఇప్పటికే లక్షన్నర లోపు రుణాలు మాఫీ చేసిన ప్రభుత్వం ఇవాళ రెండు లక్షల వరకు మాఫీ చేసింది. రైతుల ఖతాల్లో 18 వేల కోట్లు డబ్బులు జమ చేసింది. ఖమ్మం జిల్లా వైరాలో బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బటన్ నొక్కి నిధులను విడుదల చేశారు.. ఆ వెంటనే రుణాలు ఉన్న రైతుల ఖాతాల్లో నిధులు జమ అయ్యాయి. ఆగస్టు 15లోపు రూ.2 లక్షల వరకు రైతుల పంట రుణాలు మాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. 6 గ్యారంటీల అమలుకు నిరంతరం కష్టపడు తున్నాం అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొ న్నారు. సాధ్యం కాదన్న 2లక్షల రుణమాఫీ చేసిచూపిం చామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. దేశ చరిత్రలో తొలిసారి రూ.2లక్షల రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందన్నారు. ఛాలెంజ్ చేసి ఆగస్టు 15నాటికి రుణమాఫీ చేస్తామని చెప్పాం... చేసి చూపించామన్నారు. గత సర్కార్ నాలుగు దఫాలుగా ఇచ్చిన రుణమాఫీ వడ్డీలకే సరిపోలేద న్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. పదేళ్లలో బీఆర్ ఎస్ సర్కార్ లక్ష రుణమాఫీ కూడా చేయలేదన్నారు. పదేళ్లలో వేలకోట్లు ఖర్చు చేసి సీతారామ ప్రాజెక్టు కట్టారు.. ఒక్క ఎకరాకు కూడా నీళ్లివ్వలేదని విమర్శించారు. రూ. 30వేల కోట్లతో పూర్తి చేయాల్సిన కాళేశ్వరం, సీతారామ ప్రాజెక్టులను రూ లక్షా 30వేల కోట్లు ఖర్చు చేశారని అన్నారు. కమీషన్లకోసమే ఇందిర, రాజీవ్ ప్రాజెక్టులను రీడిజైన్ చేశారని భట్టి చెప్పారు.

## స్వాతంత్య్ర దినోత్సవం వేళ ఎన్ని అపశ్రుతులో..

**హైదరాబాద్ ఆగస్టు15 (నినాదం న్యూస్):** 78వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. వాడవాడలా మువ్వన్నెల జెండా ఎగురుతోంది. ఆదిలాబాద్ ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో వైభవంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుగుతున్నాయి. మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్ మువ్వెన్నల జెండా ఎగుర వేశారు. నిర్మల్ జిల్లా ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుగుతున్నాయి. జాతీయ జెండాను స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య ఆవిష్కరించారు. మంచిర్యాల కలెక్టరేట్‌లో ప్రభుత్వ సలహాదారు హర్కార వేణు గోపాల్ రావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఇక పలు చోట్ల అపశ్రుతలు చోటు చేసుకున్నాయి. తెలంగాణలో పలు చోట్ల స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా అపశ్రుతులు దొర్లాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కేంద్రంలో ఎస్‌బీఐ బ్యాంకు పైన జెండా ఆవిష్కరణలో భాగంగా ప్రమాదవశాత్తు విద్యుత్ తగిలి కేలోత్ నరేష్ ( ఔట్ సోర్సింగ్ ఉద్యోగి) తీవ్ర గాయాలు అయ్యాయి. పరిస్థితి విషమంగా ఉండడంతో కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. మరోవైపు పెద్దపల్లి జిల్లాలో జాతీయ జెండా సాక్షిగా కార్పొరేషన్ కార్మికుడు ఆత్మహత్యా యత్నం చేశాడు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో అవుట్ సోర్సింగ్ కార్మికుడు గంగిపెల్లి విజయ్ ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. హెల్త్ అసిస్టెంట్ కిరణ్ కుమార్ వేతనం ఇవ్వకుండా వేధిస్తున్నాడంటూ మేయర్, కమిషనర్ ఎదుట విజయ్ పెట్రోల్ పోసుకున్నాడు. కార్పొరేషన్ సిబ్బంది గమనించి ఆత్మహత్య యత్నాన్ని నిలిపివేయడంతో ప్రమాదం తప్పింది. మహబూబాబాద్ జిల్లా దోర్నకల్ మండల కేంద్రంలో జాతీయ జెండాకు అవమానం జరిగింది. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన తర్వాత కింద పడిపోయింది. సిబ్బంది నిర్లక్ష్యంతో జాతీయపతాకానికి అవమానం జరిగింది. సిద్దిపేటలో సైతం జాతీయ పతాకానికి అవమానం జరిగింది. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో త్రివర్ణ పథకాన్ని మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్తా తలకిందులుగా ఎగరవేశారు. సూర్యాపేట జిల్లాలో జాతీయ జెండాకు, మహాత్మాగాంధీ చిత్రపటాలకు అవమానం జరిగింది. తిరుమలగిరి మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో జెండా ఎగరేసి అధికారులు, సిబ్బంది వెళ్లిపోయారు. ఎవరూ లేకుండా వెళ్లిపోవడంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జాతిపిత గాంధీ, ఫోటోలను కోతులు కిందపడేసి పాడు చేశాయి.

### బ్రేక్ డ్యాన్స్ చేసుకోండనే ధైర్యం

## ఎలా వచ్చింది కేటీఆర్..?

**హైదరాబాద్ ఆగస్టు15 (నినాదం న్యూస్):** తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో మహిళలు బ్రేక్ డాన్సులు, రికార్డింగ్ డాన్సులు వేసుకోవచ్చని మాజీ మంత్రి కేటీఆర్ చేసిన అభ్యంతర వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిన సంగతి తెలిసిందే. ఈ అవకాశంపై రాష్ట్రంలోని మహిళలు హర్షం వ్యక్తం చేస్తుండగా.. కేటీఆర్ మాత్రం తీవ్ర అభ్యంతర వ్యాఖ్యలు చేయడంతో యావత్ మహిళా లోకం ఒక్కసారిగా భగ్గమన్నది. కేటీఆర్ వ్యాఖ్యలపై తాజాగా.. మంత్రి సీతక్క వీడియోను రిలీజ్ చేశారు. మాజీ మంత్రి వ్యాఖ్యలను సీతక్క తీవ్రంగా తప్పుబట్టారు.

**ఇదేనా సంస్కారం..?**

ఆర్టీసీ బస్సుల్లో మహిళలు బ్రేక్ డాన్స్‌లు, రికార్డింగ్ డాన్స్‌లు చేసుకోవచ్చని కేటీఆర్ అత్యంత జుగుప్సాకరంగా మాట్లాడారు. మీ తండ్రి కేసీఆర్‌గారు మీకు నేర్పిన గౌరవం సంస్కారం ఇదేనా కేటీఆర్?. మీ ఆడపడుచులు అంతా బ్రేక్ డాన్స్‌లు చేస్తున్నారా?. ఆడవాళ్ళంటే మీకు గౌరవం లేదు. మహిళల పట్ల కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం. భేషరతుగా కేటీఆర్ తెలంగాణ మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలి. ఆడవాళ్ళను కించపరిచే విధంగా బ్రేక్ డాన్సులు చేసుకోండి అనడం మీ బుర్రలో ఉన్న బురదకు నిదర్శనం. గత పది సంవత్సరాలు హైదరాబాద్‌లో క్లబ్బులు, పబ్బులు, బ్రేక్ డాన్సులు ఎంకరేజ్ చేసిన చరిత్ర మీది. మహిళలు ఆర్థికంగా ఎదగాలని మహిళల కోసం సంక్షేమ పథకాలను అమలుపరుస్తున్నాము. అందులో భాగంగా పేద మహిళలకు రవాణా భారాన్ని తగ్గించేందుకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేస్తున్నాం. శ్రమ జీవులు, శ్రామిక మహిళలు ప్రయాణ సమయంలో సమయం వృధా చేయకుండా ఏదో పని చేసుకుంటే తప్పేంటి?' అని కేటీఆర్‌పై సీతక్క ప్రశ్నల వర్షం కురిపించారు.

**మీ నోటికి ఎలా వచ్చాయ్..?**

'ఇంటి వద్ద చేసుకునే చిన్నా చితక పనులు బస్సుల్లో చేసుకుంటే.. వారిని బ్రేక్ డ్యాన్స్‌లు వేసుకోమనడం దుర్మార్గం. మహిళలు బ్రేక్ డ్యాన్స్‌లు చేసుకోండి అనే మాటలు నీ నోటికి ఎలా వచ్చాయి కేటీఆర్..? కేటీఆర్ మాట్లాడిన మాటలు అత్యంత అసభ్యకరంగా ఉన్నాయి. మహిళలు పట్ల అసభ్యకర మాటలు మాట్లాడిన కేటీఆర్ తీరును ఖండిస్తున్నాను. తెలంగాణ మహిళలను బ్రేక్ డ్యాన్స్ చేసుకొండి అనే ధైర్యం ఎలా వచ్చింది కేటీఆర్..?. తెలంగాణ మహిళలకు కేటీఆర్ తక్షణమే క్షమాపణ చెప్పాలి.. ఆయనతో పాటు బీఆర్ఎస్ పార్టీ కూడా క్షమాపణ చెప్పాలి. ప్రజలకు ఉపయోగపడే పథకాలు మీకు నచ్చవు. ఉచిత బస్సు ప్రయాణ ఆలోచన మీకు రాలేదు.. పదేండ్లు మీరు చేయలేదు. మేము చేస్తే దాని మీద తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఆర్టీసీలో ప్రయాణాలు చేసేవాళ్లు తప్పుడు పనులు చేస్తున్నారన్నట్టుగా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. గుమ్మడికాయ దొంగలు అంటే కేటీఆర్ భుజాలు తడుముకోవడం ఎందుకు..?. కేటీఆర్ తక్షణ మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి' అని సీతక్క డిమాండ్ చేశారు.

**ఇంతకీ కేటీఆర్ ఏమన్నారు..?**

ఈ మధ్య బస్సుల్లో కొందరు కూరగాయలు అమ్మడం, బ్రష్ చేస్తూ కనిపించడం, వెల్లుల్లి ఒలుస్తూ, కుట్లు వేస్తూ కనిపించడంపై సోషల్ మీడియా వేదికగా పెద్ద చర్చే జరిగింది. ఈ వ్యవహారంపై కేటీఆర్ స్పందిస్తూ.. కుట్లు, అల్లికలే కాదు.. అవసరమైతే డ్యాన్సులు కూడా చేసుకోండని అవమానకరంగా మాట్లాడటం గమనార్హం. తాము తప్పు అని అనడం లేదని.. బస్సులు పెంచండని, అవసరమైతే ఒక్కొక్కరికి ఒక్కో బస్సు కేటాయించండి అంటూ కేటీఆర్ హేళనగా కామెంట్ చేయడం ఇప్పుడు వివాదాస్పదం అయ్యింది. ఇప్పటికే సీతక్క స్పందిస్తూ.. మహిళల ఆర్థిక ప్రగతి, సామాజిక భద్రతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని చెప్పుకొచ్చారు. ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను ఎగతాళి చేస్తున్న వారికి స్వయం సహాయక సంఘాల మహిళలు బుద్ధి చెప్పాలని కూడా మంత్రి సీతక్కసూచించారు.

### ప్రపంచ నైపుణ్యాల

## రాజధానిగా భారత్

భారీ సంస్కరణలు తెచ్చేందుకు ప్రభుత్వం సంకల్పం తీసుకుందని, దేశాభివృద్ధికి నూతన ఆర్థిక విధానాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఉపాధి కల్పనలో గణనీయమైన ప్రగతి సాధించామని, యువతకు నూతన ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అన్నిరంగాల్లో ఆధునిక సాంకేతికతకు పెద్దపీట వేస్తామని, భారత్ త్వరలోనే ప్రపంచంలోనే మూడో ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భావిస్తుందన్నారు. స్వయం సహాయక రంగాలకు ఇప్పటి వరకు రూ.9 లక్షల కోట్ల రుణాలు ఇచ్చామని, కోటి మంది మహిళలను లక్షాధికారులుగా మారుస్తామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. వికసిత్ భారత్ థీమ్ తో హర్ ఘర్ తిరంగా పేరుతో ఘనంగా స్వాతంత్య వేడుకలు జరుగుతున్నాయని అన్నారు. జల్‌జీవన్ మిషన్ ద్వారా 15 కోట్ల మందికి లబ్ది చేకూరుతుందని, భారత్‌లో చిరు ధాన్యాలు ప్రపంచంలో అందరికీ చేరాలని మోదీ ఆకాంక్షించారు. అంతరిక్ష రంగంలో భారత్ బలమైన శక్తిగా ఎదిగిందని, వందల కొద్దీ స్టార్టప్‌లు వచ్చాయని, ప్రైవేట్ ఉపగ్రహాలు, రాకెట్లు ప్రయోగిస్తున్నారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లలో 75వేల మెడికల్ సీట్లు రాబోతున్నాయని తెలిపారు. చంద్రయాన్ ప్రయోగం యువతలో శాస్త్రీయ ఆసక్తిని పెంచిందని, ప్రపంచానికి సేంద్రీయ ఆహారం అందించే స్థాయికి మన రైతులు చేరాలని ప్రధాని ఆకాంక్షించారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మోదీ స్పష్టం చేశారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే.. భయపడే పరిస్థితి తీసుకొస్తామన్నారు. ఇండియా 5ఉతోనే ఆగదని.. 6ఉపైనా అధ్యయనం కొనసాగుతోందని తెలిపారు. గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా భారత్‌ను తయారుచేస్తామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.



## శభాష్ రంగనాథ్.. మంచి పని చేస్తున్నారు!

భవిష్యత్తు తరాలకు..

"రంగనాథ్ శభాష్.. మంచి పని చేస్తున్నారు. అలాగే ముందుకు సాగండి. ప్రజాప్రతినిధులు చాలా మంది దీనిని సహజంగా తీసుకొని అడ్డగోలుగా ప్రభుత్వ, చెరువు శిఖం భూములను ఆక్రమిస్తున్నారు. గత పాలకులు మేం తింటాం మీరు తినండి అని అందరిని దొంగలుగా మార్చారు. లక్షల కోట్ల భూములను, ప్రాణాలను రక్షించే చెరువులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. భవిష్యత్తు తరాలకు మంచి పర్యావరణాన్ని అందించాలి" అని ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ పోస్ట్‌కి తెలంగాణ సీఎంవో, డీజీపీ అధికారిక ఎక్స్ అకౌంట్లను ట్యాగ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి రంగనాథ్‌కి పూర్తి ప్రోత్సాహాన్ని ఇవ్వాలని ఆయన కోరారు. మనం విధుల్లో పారదర్శకంగా ఉండడమే కాదు ఉన్నట్టు కూడా కనిపించాలని, ఇది రంగనాథ్‌కి తాను ఇస్తున్న అడ్మినిస్ట్రేటివ్ టిప్ అని ఎక్స్‌లో రాసుకొచ్చారు. ముఖ్యమంత్రి హైడ్రాని మరింత బలోపేతం చేయాలని ఆయన కోరారు. దీంతో పాటు మురళి తన ఎక్స్ పోస్ట్‌లో ఆంధ్రజ్యోతి ప్రచురితమైన వార్తను షేర్ చేశారు.

## ఓఆర్ఆర్‌పై ఘోర రోడ్డు ప్రమాదం..

### ఐదుగురి మృతి, పలువురికి తీవ్ర గాయాలు

హైదరాబాద్ : రంగారెడ్డి జిల్లాలో ఘోర రోర్డు ప్రమాదం చోటు చేసుకుంది. పెద్ద గోల్కొండ ఔటర్ రింగు రోడ్డుపై తుఫాన్ వాహనాన్ని అతివేగంతో వచ్చిన ఓ కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదంలో మరో పది మందికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలికి చేరుకుని క్షతగాత్రులను హాస్పిటల్‌కు తరలించారు. కాగా, తుక్కుగూడ నుంచి శంషాబాద్ వెళ్తుండగా ప్రమాదం జరిగినట్లు సమాచారం. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది

# త్యాగధనుల ఆశయాలను నిలబెట్టాలి

### జాతీయ జెండాలు ఎగురవేసిన శ్రీఎస్‌పిఆర్ గ్లోబల్ స్కూల్ చైర్మన్ సొంటి రెడ్డి పున్నారెడ్డి - చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆలరింపజేశాయి







**కుత్బుల్లాపూర్, ఆగస్టు 15 (నినాదం న్యూస్) :** భారత స్వాతంత్ర్య సాధన కోసం ఎందరో త్యాగధనులు చూపిన త్యాగం వారి ఆశయాలను ప్రతి వ్యక్తి ఆచరిస్తూ అమలులో పెట్టాలని టీపిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ చైర్మన్ సొంటి రెడ్డి పున్నారెడ్డి తెలిపారు. శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ జాతీయ జెండాను ఎగురవేసి పాఠశాల చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిరుప్రాయం నుండి స్వాతంత్ర్య సాధనలో సమిధలుగా మారిన మహనీయులను వారి జీవిత చరిత్రలను తెలుసుకొని వారి వ్యక్తిత్వాలను పునికిపుచ్చుకుంటూ మహోన్నత వ్యక్తులుగా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ పాఠశాలలో క్రమశిక్షణతో కూడిన అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విద్యను అందించడంతోపాటు విద్యార్థులలో సామాజిక స్పృహ, బంధుప్రీతి, పెద్దలను గౌరవించడం వంటి లక్షణాలను అలబడేలా నేర్పిస్తామన్నారు. భవిష్యత్తులో తమ లక్ష్యాలను చేరుకొనుటకు కావలసిన దృక్పధాన్ని అమలుపరచుటకు తీసుకోవాల్సిన అవసరం అంశాలను అవగాహన కల్పిస్తామని వివరించారు. శాలలో జరిగిన స్వాతంత్ర్య వేడుకలు సందర్భంగా పాఠశాల చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక వేడుకలు చూపర్లను ఎంతగానో ఆకట్టుకున్నాయి. దేశ మహోన్నత నేతలు, స్వాతంత్ర్య సమరయోధులు, దేశభక్తిని పెంపొందించే వ్యక్తుల వేషధారణలో చిన్నారులు ఎంతగానో ఆకట్టుకున్నారు. గురువారం నిర్వహించిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో ఆయన పలు ప్రాంతాలలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాలను టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హోదాలో హాజరై జెండాలను ఎగురవేశారు. అందులో భాగంగా గాజులరామారం 125 డివిజన్ గాజులరామారంలో, 126 డివిజన్ జగద్గిరిగుట్టలో గల వివిధ కాలనీలలో 78వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా త్రివర్ణ పథకాన్ని ఎగరవేసి , ప్రజలందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా స్వతంత్ర సాధన కోసం పోరాటం చేసిన అమరులను గుర్తు చేస్తూ , అమరుల యొక్క త్యాగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల నాయకులు , కమిటీ సభ్యులు,ప్రజలు పాల్గొన్నారు.





**ఆక్సిజెంట ఫార్మాస్యూటికల్ లిమిటెడ్**
(పూర్వపు ఎస్.ఎస్.ఆర్గానిక్స్ లిమిటెడ్)
రిజిస్టర్డ్ ఆఫీస్ : సర్వే నెం.252/1, ఆరూర్ గ్రామం, సదాశివపేట్ మండలం, మెదక్ జిల్లా, మెదక్, తెలంగాణ, 502291, ఇండియా. ఫోన్ నెం. 040-23355938, CIN: L24110TG1990PLC012038
ఇ-మెయిల్ ఐడీలు: md@oxygentapharma.com, cs@oxygentapharma.com, వెబ్‌సైట్: www.oxygentapharma.com

**30 జూన్, 2024 నాటి మొదటి త్రైమాసికపు ముగింపు కొరకు ఆడిట్‌కాని స్టాండలోన్ ఆర్థిక ఫలితాల నమూన**

(రూ.లక్షలలో)

| వివరములు | త్రైమాసిక ముగింపు కొరకు | | | సంవత్సర ముగింపు కొరకు |
|---|---|---|---|---|
| | జూన్ 30, 2024 ఆడిట్‌కాని | మార్చి 31, 2024 ఆడిట్ అయినవి | జూన్ 30, 2023 ఆడిట్‌కాని | మార్చి 31, 2024 ఆడిట్ అయినవి |
| మొత్తం ఆదాయం | 1,264.33 | 1,056.52 | 686.39 | 3,968.45 |
| నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటమ్‌లకు ముందు) | (281.70) | (283.45) | (442.99) | (1,390.87) |
| నికర లాభం/(నష్టం) పన్నుకు పూర్వము (మినహాయింపు మరియు / లేదా అసాధారణ ఐటమ్స్ తరువాత) | (281.70) | (258.71) | (455.88) | (1,387.17) |
| నికర లాభం/(నష్టం) పన్ను తరువాత (మినహాయింపు మరియు / లేదా అసాధారణ ఐటమ్స్ తరువాత) | (136.33) | 801.58 | (455.88) | (347.93) |
| మొత్తం సమగ్ర ఆదాయము (లాభం కలిగియున్నది పన్ను తరువాత మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)) | (136.33) | 808.69 | (455.88) | (340.82) |
| పెయిడ్ అప్ ఈక్విటీ షేర్ క్యాపిటల్ (ఈక్విటీ షేర్ ఒక్కొక్కటి రూ.10/-) | 3,548.35 | 3,348.35 | 3,348.35 | 3,348.35 |
| రిజర్వులు (క్రితం సంవత్సరం ముగింపు బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లు రీవాల్యుయేషన్ రిజర్వు మినహాయించి) | | | | |
| ఒక్కొక్క షేర్‌కు ఆదాయములు (ఒక్కొక్కటి రూ.10/-) (వార్షికం కానిది) | | | | |
| ఎ) బేసిక్ | (0.39) | 2.55 | (1.65) | (1.09) |
| బి) డైల్యూటెడ్ | (0.37) | 2.44 | (1.65) | (1.04) |

1. త్రైమాసికపు ముగింపు జూన్ 30, 2024 కొరకు కంపెనీ యొక్క ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాల స్టేట్‌మెంట్ ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 14 ఆగస్టు, 2024న జరిగిన వారి సంబంధిత సమావేశంలో బోర్డ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
2. కంపెనీల (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్) అమెండ్‌మెంట్ రూల్స్, 2016 మరియు కంపెనీల (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్) రూల్స్ 2015లోని రూల్ 3తో చదువబడు కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 133 క్రింద సూచించిన విధముగా ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ ("Ind AS") ను అనుసరించి పైన తెలిపిన ఆర్థిక ఫలితాల స్టేట్‌మెంట్ తయారు చేయబడినది.
3. కంపెనీ సింగిల్ సెగ్మెంట్‌లో నిర్వహించబడుతున్నది మరియు సింగిల్ సెగ్మెంట్‌కు సంబంధించిన ఫలితాలు.
4. Ind-AS ఆర్థిక ఫలితాలు SEBI (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 ప్రకారం కంపెనీ యొక్క చట్టబద్ధ ఆడిటర్లచే సమీక్షించబడినవి.
5. గత సంవత్సరపు/కాలానికి చెందిన సంఖ్యలు పోలిక నిమిత్తం అవసరమైనచోట రీ గ్రూప్ చేయబడినవి.

బోర్డు డైరెక్టర్ల కొరకు మరియు తరపున
ఆక్సిజెంట ఫార్మాస్యూటికల్ లిమిటెడ్
సం/-
సాయి సుధాకర్ వంకినేని
మేనేజింగ్ డైరెక్టర్
డిఐఎన్: 00733001

ప్రదేశము: హైదరాబాద్
తేది: 14.08.2024


## ఏబీవీపీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**చేవెళ్ల ఆగస్టు 15 (నినాదం న్యూస్):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా లిఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కల్లెం సూర్యప్రకాష్ మరియు నగర అధ్యక్షులు శ్రీశైలం సార్‌లి మాట్లాడుతూ" దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఇక స్వాతంత్రం కోసం అనేకమంది వీరుల ప్రాణాలకు పణంగా పెట్టి పోరాడిన కారణంగా ఈరోజు మనము స్వేచ్ఛా వాయువుల్ని పిలుస్తా ఉన్నాం వచ్చినటువంటి స్వాతంత్రాన్ని ప్రపంచంలోనే భారతదేశాన్ని గురు స్థానంలో ఉంచే విధంగా దేశ ప్రజలు పాటుపడాలని విద్యార్థి పరిషత్ విన్నవించుకుంటుంది. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రతి పౌరులు కూడా బాధ్యతాయుతమైన నడుచుకోవాలని ఏబీవీపీ సమాజానికి విన్నవించుకుంటుంద. అలాగే దేశంలో ఉన్నటువంటి పౌరులు అందరూ కూడా దేశ హితం కోసం ,దేశం భద్రత కోసం ఎల్లప్పుడూ ముందుండాలని పిలుపునిస్తుంది" అన్నారు. ఈ కార్యక్రమంలో లినగర కార్యదర్శి మహిపాల్‌లి , ప్రదీప్,కిషోర్, హరిక్రిష్ణ ,శివ, నితీష్ రెడ్డి, అనీల్, నవ్యలక్మి, రాఘవేందర్, ప్రేమ్ కుమార్, ప్రణయ్, అనీల్, ప్రవలిక

## మహనీయుల త్యాగ ఫలితమే స్వాతంత్రం

### పామేన గ్రామంలో 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**చేవెళ్ల ఆగస్టు 15 (నినాదం న్యూస్):** ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితమే మనము ఇప్పుడు అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వాతంత్రం అని ఆమెనా మాజీ సర్పంచ్ డబల్ గారి గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. 78వ స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని చేవెళ్ల మండలం పామేన గ్రామంలో మాజీ సర్పంచ్ దావల్ గారి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవం ఘనంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జెండా ఎగరవేశారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ దావల్ గారి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎగురుతున్నది మూవ్వెనల కీర్తి పతకం దేశ సమైక్యత కి అది తలమానికం మహాత్ములా త్యాగానికి అది త్యాగఫలం ధైర్యానికి ప్రతీక అయిన కాషాయ వర్ణం సత్యానికి చిహ్నంయిన శ్వేత వర్ణం అని అన్నారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యూవజన సంఘము అధ్యక్షులు కృష్ణ ,మాజీ ఉప్పు సర్పంచ్ విజయ్ ఎర్ర గోపాల్ ,డి చంద్రరెడ్డి ,విష్ణువర్ధన్ రెడ్డి,యాదయ్య కుమార్ వెంకటేష్,కృష్ణ, ప్రవీణ్ కుమార్ బలరాజ్,శ్రీకాంత్ ,వినోద్, అరుణ్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చామంతి... ఏమిటే ఈ వింత..!

### పూజల వేళ పెరిగిన పూల ధర - అరటి పండ్ల ధరలకు రెక్కలు



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 15( నినాదం):** పండగల వేళ పండ్లు, పూల ధరలు పెరగడం షరా మామూలైంది. ధరల భారాన్ని భరించడం తప్పడం లేదు. శుక్రవారం ప్రజలు వరలక్ష్మీ వ్రతం జరుపుకోనుండగా పూలు పండ్ల ధరలకు రెక్కలొచ్చాయి. చామంతి పూలు 50 గ్రాములకు రూ. 50 లు ధర పలికింది. శుక్రవారం ధర మరింత పెరిగే అవకాశం ఉందని విక్రయదారులు తెలిపారు. సాధారణ రోజుల్లో అయితే రూ.30 లు మాత్రమే ఉండేది. చామంతి పూలదండలను గురువారం మూర రూ.60 లకు విక్రయించారు. పండగ కోసం రూ.20లు పెంచారు. చామంతి పూలు కిలో రూ. వేయి లకు చేరడంతో చామంతి ఏమిటే ఈ వింత అని పాడుకోవాల్సి వస్తోంది. మొన్నటి వరకు డజను రూ.50-60 లు ఉన్న అరటిపళ్ల ధర గురువారం రూ.80 లకు చేరింది. శుక్రవారం అరటి పండ్ల ధర సెంచరీ దాటనుందని వ్యాపారులు చెప్పారు. భక్తులకు పూజల ఫలం ఎలా ఉన్నా వ్యాపారులకు లాభాల పంట పండుతోంది.

## జడ్పీ కార్యాలయంలో స్వాతంత్ర దిన వేడుకలు

### జాతీయ పతాకం ఆవిష్కరించిన కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 15( నినాదం)** జిల్లా పరిషత్ కార్యాలయంలో స్వాతంత్ర దిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు. పెన్నులు పంపిణీ చేశారు. పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ' పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ప్రజలకు స్వాతంత్ర దిన శుభాకాంక్షలు తెలిపారు.

## బిపిఎస్ ఒలింపియాడ్ పాఠశాలలో

### ఘనంగా 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 15 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం చింతల్ వెంకటేశ్వర నగర్ లోని బిపిఎస్ ఒలింపియాడ్ పాఠశాలలో గురువారం పాఠశాల చైర్మన్ టివిఆర్ కోటిరెడ్డి ఆధ్వర్యంలో 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీనివాస రెడ్డి, తనూజ లు ముఖ్య అతిథులుగా పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం జాతీ య జెండాకు వందనం చేసి జాతీయ గీతాన్ని ఆలపిం చారు. ఈ సందర్భంగా చిన్నారులు స్వాతంత్ర్య సమర యోధులను గుర్తు చేసుకుంటూ నిర్వహించిన దేశభక్తి గీతాలు, నాటికలు, ప్రసంగాలు, పలు సాంస్కృతిక కార్యక్ర మాలు ప్రదర్శించి తమ దేశభక్తిని చాటుకున్నారు. ఇందు లో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



చేవెళ్ల తాసిల్దార్ కార్యాలయంలో స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అధికారులు ప్రజాప్రతినిధులు. - చెవెళ్ల ఆగస్టు 15 (నినాదం న్యూస్):

## ఘనంగా జెండా పండుగ

### పలు ప్రాంతాలలో జాతీయ జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 15 (నినాదం న్యూస్):** కుత్బు ల్లాపూర్ నియోజక వర్గంలో 78వ స్వాతంత్ర్య దినో త్సవ జెండా పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాలను ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాలను ఎగురవేసి జాతీయ గీతాలాపన చేశారు. అందులో భాగంగా 132 - జీడిమెట్ల డివిజన్ పలు కాలనీల సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. బీరప్ప నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే హాజరై జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్ర మంలో ఆయా కాలనీల సంక్షేమ సంఘం ప్రతినిధులు పార్టీ ముఖ్య నేతలు అభిమానులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవం వేళా.. రిటైర్డ్ ఉపాధ్యాయుడి ఔదార్యం

### తాను చదువు చెప్పిన పాఠశాలకు ఆర్ అంజయ్య గౌడ్ రూ.లక్ష విరాళం




**చేవెళ్ల, ఆగస్టు 15 (నినాదం న్యూస్):** 78 వ స్వాతంత్ర్య దినోత్సవం రోజున రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల పరిధిలోని అంతారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఆ గ్రామ రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఆర్ అంజయ్య గౌడ్ రూ.లక్ష విరాళం అందించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం ఆ పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. అనంతరం పాఠశాల అభివృద్ధి కోసం తన వంతు సహకారంగా ప్రధానోపాధ్యాయులు రామరావుకు రూ.లక్ష మొత్తాన్ని అందజేశారు. రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఆర్ అంజయ్య గౌడ్ మాట్లాడుతూ.. బాల్యంలో తాను చదువుకున్న, ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా డిప్యూటేషన్ పై ఒక సంవత్సరం కాలం పాటు పనిచేసిన పాఠశాల అభివృద్ధికి ఈ మొత్తాన్ని విరాళంగా ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గ్రామస్తులు పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందించాలన్నారు. ప్రభుత్వ బడులను కాపాడేందుకు రిటైర్డ్ టీచర్లతో పాటు, నాయకులు, గ్రామస్తులు కూడా ఏకమై ముందుకు వస్తే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. అలాగే పేద, మధ్యతరగతి విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన ఉచిత విద్య లభిస్తుంన్నారు. ప్రైవేట్ పాఠశాలలో చేర్పించి తల్లిదండ్రులు తమ పిల్లలను అప్పులు చేసి చదివించాల్సిన పరిస్థితి ఉండదన్నారు. మున్ముందు కూడా పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామారావు మాట్లాడుతూ.. రిటైర ఉపాధ్యాయులు ఆర్ అంజయ్య గౌడ్ పాఠశాల అభివృద్ధికి లక్ష రూపాయలు సహకరం అందించడం అభినందనీయమన్నారు. అలాగే బీఆర్ఎస్ నాయకులు నడికుడ అంజన్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు కావాలి వెంకటేష్ బాబులు కూడా పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారాలను అందించడం, మున్ముందు అంజన్ గౌడ్ పాఠశాల అభివృద్ధి కోసం పోడియంను, పాఠశాల క్లీనింగ్ కు సంబంధించిన వాటిని ఏర్పాటు చేస్తామని, వెంకటేష్ బాబు పాఠశాలకు విద్యావలంటీరును ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. అదేవిధంగా గ్రామ వాస్తవ్యులు ఆవుల శ్రావణ్ కుమార్ విద్యార్థులందరికీ షూ, సాక్స్ ఇప్పించి తన ఔదార్యం చాటడం అభినందనీయమని అన్నారు. అదేవిధంగా పాఠశాల అభివృద్ధి కోసం జుట్టు సుధాకర్ చేస్తున్న సేవలు మరువలేనివని, తన కృషి అభినందనీయమని అన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆర్ అంజయ్య గౌడ్, అంజన్ గౌడ్, వెంకటేష్ బాబు, జుట్టు సుధాకర్ లకు శాలువాలు కప్పి సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి రూ.లక్ష సహకారంగా అందించిన ఆర్ అంజయ్య గౌడ్ ను గ్రామ యువకులు ప్రత్యేకంగా శాలువాలు కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయులు శివకుమార్, బుచ్చిబాబు, రాజు, హాథిరాం, రేష్మా, హని, హైమావతి, రోజ్ మేరీ, విజయ కుమారి, ఉమాదేవి, స్కూల్ విద్యా కమిటీ మాజీ చైర్మన్ మాణెమ్మ, మాజీ చైర్మన్ మాణిక్యం, మాజీ వార్డు మెంబర్ ఆంజనేయులు, అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు మణికంఠ, విద్యార్థులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం



**హైదరాబాద్, (నినాదం న్యూస్) :** 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పవన్ కళ్యాణ్, నవీన్ రెడ్డి మరియు స్థానిక కాలనీ వాసులు జిహెచ్ఎంసి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**హైదరాబాద్, (నినాదం న్యూస్) :** దేశంలోని ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఒకటైన సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. జోనల్ హెడ్ దారాసింగ్ నాయక్, సిబ్బంది మరియు మాజీ సిబ్బంది సమక్షంలో బ్యాంకు జోనల్ కార్యాలయంలో ఈ వేడుకలు జరిగాయి. జాతీయ పతాకాన్ని ఎగురవేయడంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం జాతీయ గీతాలాపన జరిగింది. జోనల్ హెడ్ స్వాతంత్ర్యం యొక్క ప్రాముఖ్యతను మరియు దేశ పురోగతిలో బ్యాంకింగ్ రంగం యొక్క పాత్రను వివరిస్తూ ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. ఈ వేడుక ప్రస్తుత మరియు మాజీ ఉద్యోగులను ఒకచోట చేర్చి, దేశ స్వేచ్ఛ మరియు ఐక్యతను స్మరించుకునే ఆనందకరమైన సందర్భంగా మార్చింది. ప్రస్తుత బ్యాంక్ సిబ్బంది మరియు మాజీ సిబ్బంది యొక్క అంకితభావం మరియు కృషికి జోనల్ హెడ్ అభినందనలు తెలిపారు. దేశానికి, ప్రజలకు సేవ చేయాలనే తమ బ్యాంకు నిబద్ధతను ఆయన పునరుద్ఘాటించారు. ఈ వేడుక మన స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలను గుర్తు చేయడమే కాకుండా, మనందరినీ ప్రేరేపించే స్వాతంత్ర్య స్ఫూర్తికి నివాళిగా నిలుస్తుందని జోనల్ హెడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జోనల్ హెడ్ జి. రామకృష్ణన్ మాజీ జనరల్ మేనేజర్ డి. బాపన్న మాజీ జనరల్ మేనేజర్ ఆర్. గోవింద్ మాజీ జనరల్ మేనేజర్ డి. ఎన్. రాజేంద్ర కుమార్ మాజీ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎన్. లక్ష్మణ్ రావు కొత్తగా చేరిన ప్రొబేషనరీ అధికారులు, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ఎల్బీనగర్,ఆగస్టు 15(నినాదం న్యూస్):** నాగోల్, లలిత నగర్ నార్త్ కాలనీలో 78వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరుపుకుంటూ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా కాలనీ ప్రెసిడెంట్ మాట్లాడుతూ కాలనీ వాసులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు నేడు ప్రతి చోట మువ్వన్నెల జెండా రెపరెపలాడుతుందని అన్నారు. ఎందరో త్యాగాధనుల కృషి ఫలితంగా నేడు మన స్వేచ్ఛా వాయువులను పీలుస్తు న్నామని అన్నారు. ఇప్పటికే మన దేశ సరిహద్దుల వద్ద సైనికులు అనునిత్యం పహారా కాస్తూ మన భద్రతకు కృషి చేస్తున్నారని, మన కాలనీ యూత్ అంతా కలిసి స్వాతంత్ర్య సమరయోధుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు, నేద్ర శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేశం గురించి ఆలోచించాలని స్వతంత్ర పోరాట వీరుని తలుచుకొని కొనియాడారు ప్రతి ఒక్కరు దేశం మనకేమిచ్చిందని కాకుండా దేశానికి మనమేమిస్తాము అని ఆలోచించాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు నాగేంద్రప్రసాద్, సెక్రటరీ సత్యనారాయణరెడ్డి, సభ్యులు రంగారెడ్డి,కిరణ్ రెడ్డి, రామకృష్ణారెడ్డి , నినాదం పత్రిక రిపోర్టర్ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్పొరేటర్ రజిత రవికాంత్ జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన మేయర్ దంపతులు, డిప్యూటీ మేయర్, సహచర కార్పొరేటర్లు



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 15 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ రజిత రవికాంత్ జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు ఆత్మీయులు అభిమానుల మధ్య అత్యంత ఘనంగా నిర్వహించారు. రజిత రవికాంత్ జన్మదిన వేడుకల సందర్భంగా మేయర్ దంపతులు కొలను నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజు యాదవ్, సహచర కార్పొరేటర్లు కోఆప్షన్ సభ్యులు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సిబ్బంది హాజరై రజిత రవికాంతకు శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ దంపతులు మాట్లాడుతూ కార్పొరేటర్ రజిత రవికాంత్ రాబోయే కాలంలో మరిన్ని ఉన్నత పదవులు పొంది ప్రజాసేవలో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ప్రజలకు మెరుగైన సేవలందించి పేరు ప్రఖ్యాతులు పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం కార్పొరేటర్ రజిత రవికాంత్ మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలు సందర్భంగా తనకు శుభాశీస్సులు అందించి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

సంపాదకీయం


### పాలకుల్లో చిత్తశుద్ధి లోపం..
# ప్రజలకు శాపం!

దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా భారత స్వాతంత్ర్య ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మువన్నెల జెండా రెపరెపలాడింది. ఆకాశాన్ని ముద్దాడుతుందా అన్న రీతిలో త్రివర్ణ పత కాలు ఎగురవేశారు. ప్రజలంతా తమవంతుగా దేశభక్తిని చాటారు. నేతలు కూడా జెండాలు ఆవిష్కరించారు. ఊరూవాడా త్రివర్ణపతాకం ఎగిరింది. ప్రజలు ఉత్సాహంగా ఉత్సవాల్లో పాల్గొని ఐక్యతను చాటారు. మనమంతా ఒక్కటే అని చాటారు. ప్రజాస్వామ్యం వర్ధిల్లు తోంది... దినదిన ప్రవర్ధమానమవుతోంది... అని ప్రకటించు కోవడం కాదు..ప్రజలు ఏ మేరకు దానిని పొందగలుగుతున్నారన్నదే ముఖ్యం. ఇదే సందర్భంలో మనం మనదేశ పురోగతిపై మననం చేసు కోవాలి. నేతలంతా ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఏటా స్వాతంత్ర్య ఉత్సవాలు ఘనంగా జరుపు కుంటున్నా.. గంభీరమైన ఉపన్యాసాలు ఇస్తున్నా దేశం గురించి నేతలు ఆలోచిస్తున్నారా అన్న అనుమానం కలుగుతోంది. ఎందుకంటే నానాటికి తీసికట్టు నాగంబొట్లు అన్న చందంగా పరిస్థితి తాయరవుతోంది. ఇన్నేళ్లయినా సామాన్యుల బతు కులు బాగుప డడం లేదు. నాయకులు అభివృద్ధి చెందుతున్నారు. అధికారం అనుభవిస్తు న్నారు. కానీ ప్రజల బతుకులు మాత్రం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నచందంగా తయా రయ్యింది. ఈ పరిస్థితి మారాలంటే నాయకుల్లో మార్పు రావాలి. వారి ఆలో చనా ధోరని మారాలి. తామంతా దేశ సేవకోసం అధికారం చేపడు తున్నా మన్న ప్రతిజ్ఞ చేసుకోవాలి. ఎందుకంటే నెహ్రూ నుంచి నేటి వరకు మన స్వతంత్ర భారతావనిలో ఎన్నో సవాళ్లు ఎదురయ్యాయి. ఇప్పటికీ ఎదురవుతూనే ఉన్నా యి. ప్రధానంగా ఉగ్రవాదం, నిరుద్యోగం, మాదకద్ర వ్యాల వాడకం పెచ్చుమీ రాయి. ఉగ్రవాదులు విదేశీ గడ్డపై నుంచి సవాళ్లు విసురుతున్నారు. దేశ విభ జనతో ప్రత్యేక దేశంగా ఏర్పడ్డ పాకిస్తాన్ తన కుత్సిత బుద్ధితే తన దేశంలో ఉగ్రవాద ఫ్యాక్టరీని పెట్టి సవాళ్లు విసరుతోంది. దీంతో ఎంతోమంది అమా యకులు ప్రాణాలు కోల్పోతున్నారు. సరిహద్దుల రక్షణలో జవాన్లు అమరుల వుతున్నారు. ఈ సవాళ్లను అధిగమించేలా ప్రజలను చైతన్యం చేసేలా పాల కులు సంకల్పం తీసుకోవాలి. ప్రధానంగా రాజకీయ అవినీతి ప్రజాస్వామ్యానికి పట్టిన చీడగా గుర్తించాలి. పాలకులు ప్రజాస్వామ్యాన్ని ప్రైవేట్ వ్యాపారంగా చూడరాదు. ప్రస్తుతం ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ కూడా ఒకటిగా ఉందన్న కితాబులతో ఉప్పొంగి పోకుండా క్షేత్రస్థాయి పరిశీలనలతో ప్రజల సమస్యలను పరిష్కరించే సత్తా చూపాల్సిన బాధ్యత పాలకులదే. అప్పుడే మన మనుగడకు అర్థం ఉంటుంది. మన దేశంలో స్టార్టప్ కంపెనీలు మంచి విజయం సాధిస్తున్నా.. యూనికార్న్ కంపెనీల సంఖ్య నానా టికీ పెరుగుతున్నా..ఉపాధి, ఉద్యోగ రంగాల్లో దారుణ పరిస్థితులు చోటు చేసుకున్నాయి. ఇది దేశాన్ని పట్టి పీడిస్తున్న అతిపెద్ద సమస్యగా చూడాలి. మన ఆర్థిక వ్యవస్థ బలపడడానికి స్టార్టప్ కంపెనీలు దోహద పడుతున్నాయని చెప్పుకుంటున్నా..ఉద్యోగ కల్పన మాత్రం కానరావడం లేదు. మనం సాధిస్తున్న అభివృద్ధి ఖచ్చింతంగా పేదలకు చేరాలి. అప్పుడే మనం అభివృద్ధి సాధించినట్లు చెప్పుకోవాలి. దీర్ఘకాలంలో ఉపయోగపడేలా ఆర్థిక సంస్క రణలు చేపట్టాలి. విధాన నిర్ణయాలు అమలు చేయాలి. ఆర్థిక విజయం ప్రజల జీవితాలను సులభతరం చేసేలా ఉండాలి. దేశాన్ని,రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే నేతల్లో చిత్తశుద్ధి కావాలి. నాయకుల్లో పరివర్తన రావాలి. గంభీరమైన ఉపన్యాసాలు కాకుండా చిత్తశు ద్ధితో పనిచేసే సంకల్పం కావాలి. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చగలిగేలా పనిచేస్తామన్న సంకల్పం రావాలి. ఇడి కేసులంటే వేధింపులుగా చూపుతూ తమ డొల్లతనాన్ని చాటుకుంటున్నారు. విచారణలను రాజకీయ కక్షలుగా చూపుతున్నారు. నీతులు వల్లించే నేతలంతా అవినీతికి కొమ్ముకాస్తున్నారు. ఆకలి, దరిద్రం, మందుల కొరత, ఆహార ధాన్యాల ధరలు, ప్రజలను పట్టిపీడిస్తున్నా..పట్టించుకోకుండా ధనార్జనే ధ్యేయంగా రాజకీయాలు నడుపుతున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలోని అసలైన శక్తిసామర్థ్యాలను గుర్తించడంలో ప్రపంచానికి భారత్ తోడ్పాటును అందించి సత్తా చాటుతున్న వేళ దేశంలో ఉన్న సమస్యలను గుర్తించాలి. అణగారిన వర్గాలు, పేదలు, అవసరాల్లో ఉన్నవారి పట్ల దయార్ధ్ర హృదయంతో ముందుకు సాగాల్సి ఉంది. ఈ దేశ సంపద ఏ కొందరిదో కాకుండా..అందరిదీ అన్న సంకల్పం చాటాలి. ఆర్థిక సంస్క రణలతోపాటు వినూత్న ప్రజా సంక్షేమ పథకాలతో దేశం ముంద డుగు వేస్తోందని చెప్పుకుంటున్న పాలకుల అవి ఏ మేరకు ప్రజలకు మేలు చేస్తున్నాయో విశ్లేషం చుకోవాల్సి ఉంది. సమున్నతంగా ఎదుగుతున్న నూతన భారత్‌ను ప్రపంచం కీర్తి స్తోంది. దీనిని కాదనలేం. కానీ ఇదే సందర్భంలో దేశాన్ని పట్టి పీడుస్తున్న అనేకానేక సమస్యలపై పోరాటంలో పాలకుల్లో చిత్తశుద్ధి లోపించింది. పేదరికం, నిరక్షరాస్యత తాండవిస్తున్నది. దేశ భద్రత, ప్రగతి, సౌభాగ్యం కోసం ప్రజలు సర్వశక్తులూ ధారపోస్తు న్నారు. అయితే ప్రాంతీయ అసమానతలను తగ్గించడం తోపాటు సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పాలకులు తీసుకుంటున్న చర్యలు అంతగా ప్రతిఫలించడం లేదు. పెరిగిన ధరలు సామాన్యులను, మధ్యతరగతి ప్రజలను సొంతింటి కలకు దూరం చేస్తోంది.మనం స్వేచ్ఛగా జీవించేందుకు ఎంతోమంది మహనీయులు ఎన్నో త్యాగాలు చేశారు. వారిని స్మరించు కోవాల్సిన సందర్భం ఇది. వారి త్యాగాలను కేవలం కొందరే అనుభవిం చడం అభివృద్ధి కాదు. ముఖ్యంగా మహిళలు ఉన్నత స్థానాలకు చేరుకుం టున్నా..వారికి రక్షణ లేకుండా పోయింది. నిర్భయంగా వారు బజారులో తిరిగే పరిస్థితి లేదు. ఈ సమస్యలను ఆకళింపు చేసుకుని విధానాలు రూపొందించి చిత్తశు ద్ధితో అమలు చేస్తూ పోతేనే మనం సమగ్రాభివృద్ధి సాధించగలం. మన భారత ప్రజాస్వామ్యం పరిఢవిల్లగలదు. అందుకు నేతలు గుండెలమీద చేయివేసుకుని ఆలోచన చేయాలి.

# అజాత శత్రువు అటల్ జీ"
## వాజ్ పేయి వర్ధంతి

**రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని దక్కించుకున్న గొప్ప నాయకుడు వాజ్ పెయి. ప్రజా సేవ కోసం బ్రహ్మచారిగా ఉండిపోయి... తన జీవితం మొత్తం దేశం కోసం అంకితం చేశారు. రెండు సీట్ల పార్టీని దేశ రాజకీయ చరిత్రలోనే అధికార పార్టీగా మలచిన అపర చాణుక్యుడు.**

పార్లమెంట్ సాక్షిగా నెహ్రూలాంటి నేతల్ని సైతం గడగడలాడించారు. హీటెక్కించే ప్రసంగాలు చేయడంలోనే కాదు.. హాస్యం పండిచండంలోనూ ఆయనకు ఆయనే సాటి. ప్రసంగాల్లో... చట్ట సభల్లో మధ్యమధ్యలో కవిత్వాన్ని కలగలిపి అందరితో శెభాష్ అనిపించుకున్నారు. ఆయన వాగ్ధాటి ఎలాంటిదంటే.. భారత ప్రధానిగా ఉన్న నెహ్రూనే ఓ సందర్భంలో.. అటల్ జీ దేశానికి ప్రధాని అవుతారని జోస్యం చెప్పారు.కాంగ్రెస్ పార్టీని, దాని మిత్రపార్టీలను ధీటుగా ఎదుర్కొని.. మిత్రపక్షాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి అధికారం హస్తగతం చేసుకున్న నేత వాజ్‌పేయి. ప్రధానిగా పూర్తి పదవీకాలం పూర్తి చేసిన తొలి కాంగ్రెసేతర నేతగా వాజ్‌పేయి నిలిచారు. ఆర్ఎస్ఎస్, జనసంఘ్ నుంచి వచ్చినా... బీజేపీ లీడర్ గా ఎదిగినా.. అన్నివర్గాల ప్రజల మనసును గెలుచుకున్న వ్యక్తి అటల్ బీహారీ వాజ్ పేయి. కాంగ్రెస్ కు వ్యతిరేకంగా ఏర్పడ్డ ఎన్డీయే కూటమికి సెక్యూలర్ ఫేస్ ఇవ్వడానికి ఎంతగానో కృషిచేశారాయన.



అటల్ బిహారీ వాజపేయి డిసెంబర్ 25 1924 న గ్వాలియర్ లోని ఒక మధ్య తరగతి బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. ఆయన తల్లిదండ్రులు కృష్ణాదేవి, కృష్ణబిహారీ వాజపేయి. ఆయన తాత పండిట్ శ్యాం లాల్ వాజపేయి వారి పూర్వీకుల నివాస ప్రాంతమైన ఉత్తరప్రదేశ్ లోని బటేశ్వర్ నుండి గ్వాలియర్ లోని మోరీనాకు వలస వెళ్ళాడు. ఆయన తండ్రి కృష్ణబిహారీ వాజపేయి గ్వాలియర్ ప్రాంతంలో ఒక ఉపాధ్యాయుడు, కవి. వాజపేయి గ్వాలియర్ లోని సరస్వతి శిశు మందిర్ లో విద్యాభ్యాసం చేశాడు. కాన్పూరు లోని దయానంద ఆంగ్లో వైదిక కళాశాలనుండి రాజనీతిశాస్త్రంలో ఎం.ఎ పట్టాను పొందాడు. ఎం.ఎ డిగ్రీని ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైనాడు. 1947 లో "పూర్తి స్థాయి సేవకుడు" అనగా ఆర్.ఎస్.ఎస్. ప్రచారక్ అయ్యాడు. వాజపేయి జీవితాంతం బ్రహ్మచారిగా జీవించాడు. 1942 ఆగస్టులో క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో, ఆయన తన అన్న ప్రేమ్‌తో కలిసి 23 రోజుల పాటు అరెస్టయిన సందర్భంలో వాజపేయికి తొలిసారిగా రాజకీయాలతో పరిచయ మేర్పడింది. 1995 నవంబరులో ముంబాయిలో జరిగిన బి.జె.పి సమావేశంలో బి.జె.పి అధ్యక్షుడైన లాల్ కృష్ణ అద్వానీ వాజపేయిని ప్రధానమంత్రి అభ్యర్థిగా ప్రకటించాడు. 1996 మే నెలలో జరిగిన పార్లమెంటు ఎన్నికలలో బి.జె.పి విజయం సాధించింది. వాజపేయి 1996 నుండి 2004 ల మధ్య మూడు పర్యాయాలు ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించాడు. నేషనల్ హైవే డెవలప్‌మెంటు ప్రాజెక్టు", "ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన" వాజపేయి అభిమాన ప్రాజెక్టులు చేపట్టాడు.2001 లో వాజపేయి ప్రభుత్వం, ప్రాథమిక, మాధ్యమిక విద్యాభివృద్ధి లక్ష్యంగా సర్వశిక్షా అభియాన్ అనే ప్రసిద్ధ కార్యక్రమాన్ని ప్రారంభించింది.

భారతదేశ రాజ్యసభలో అప్పటి ప్రధాని డా.మన్మోహన్ సింగ్ తన ప్రసంగంలో వాజపేయిని రాజకీయ భీష్మునిగా అభివర్ణించాడు. అటల్ బిహారీ వాజ్‌పేయిని ఆయన శత్రువులు కూడా విమర్శించరు. 'అజాత శత్రువు, సర్వప్రియుడు, సర్వమాన్య' లాంటి ఉపమానాలను ఆయన పేరుతో జోడిస్తారు. అనారోగ్య కారణాలతో అటల్ జీ 2018 ఆగస్టు 16న మృతి చెందారు. ఆటల్ జీ జన్మదినమైన డిసెంబర్ 25 ను భారత ప్రభుత్వం సుపరి పాలనా దినంగా ప్రకటించింది.

- రామకిష్టయ్య సంగనభట్ల
9440595494

# సిద్ధి పొందిన తాపసి రామకృష్ణుడు



స్వామి వివేకానంద గురువు అయిన స్వామి రామకృష్ణ పరమహంస,(గదాధర్ ఛటోపాధ్యాయ) (ఫిబ్రవరి 18, 1836 - ఆగష్టు 16, 1886) విభిన్న మతాలు భగవంతుడిని చేరడానికి విభిన్న మార్గాలు అని అనుభవపూర్వకంగా మొట్టమొదటి సారిగా ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయులు. భారతీయ జాతీయతపై రామకృష్ణ పరమహంస ప్రభావం అలేఖ్యం. హిందూ మతం లోని మూఢ నమ్మకాలు అధిక సంప్రాదాయాలను కొంతవరకు తొలగించి, హిందూ మతాన్ని ఇస్లాం, క్రైస్తవ మతాల సవాళ్లకు ధీటుగా నిలబెట్టిన మహనీయుడు రామకృష్ణుడు. అన్ని మతాల సారాన్ని ఆమూలాగ్రంగా ఆస్వాదించడం లక్ష్యంగా అవిరళ కృషి చేసి, సిద్ధి పొందిన తాపసి ఆయన. అన్ని మతాలు భగవం తుని చేరడానికి విభిన్న మార్గాలని అనుభవ రీత్యా మొదటి సారి ప్రపంచానికి చాటి చెప్పిన ఆధ్యాత్మిక గురువు. భారతీయ జాతీయతపై రామకృష్ణ పరమహంస ప్రభావం అలేఖ్యం. హిందూ మతం లోని మూఢ నమ్మకాలు అధిక సంప్రాదాయాలను కొంతవరకు తొలగించి, హిందూ మతాన్ని ఇస్లాం, క్రైస్తవ మతాల సవాళ్లకు ధీటుగా నిలబెట్టిన మహనీయుడు రామకృష్ణుడు.

Ramakrishna Paramahamsa

### రామకృష్ణ పరమహంస వర్ధంతి

అన్ని మతాల సారాన్ని ఆమూలాగ్రంగా ఆస్వాదించడం లక్ష్యంగా అవిరళ కృషి చేసి, సిద్ధి పొందిన తాపసి ఆయన. అన్ని మతాలు భగవం తుని చేరడానికి విభిన్న మార్గాలని అనుభవ రీత్యా మొదటి సారి ప్రపంచానికి చాటి చెప్పిన ఆధ్యాత్మిక గురువు. 1836 ఫిబ్రవరి 18న పశ్చిమ బెంగాల్ లోని హుగ్లీ జిల్లాలో కామార్పుకూర్ గ్రామంలో ధార్మిక పేద బ్రాహ్మణులైన క్షుదీరాం, చంద్రమణీ దేవికి జన్మించారు. బాల్యం నుండీ ప్రకృతి ఆరాధకునిగా, సాధు సజ్జన ప్రసంగాలలో ఆసక్తి కనబరుస్తూ, వారికి సేవలందించే వారు. బయట ప్రపంచంతో సంబంధాలను పక్కనపెట్టి ప్రకృతిని ఆస్వాదిస్తూ గడిపేవారు. ఉపనయనం కాగానే మొదటి భిక్ష ఒక శూద్ర యువతి వద్ద పొందుతానని మాటిచ్చి, పట్టుబట్టి, ఎందరు చెప్పినా వినక, యువతికి ఇచ్చిన మాటను నిలబెట్టుకుని, సాంప్రదాయ మార్పుకు శ్రీకారం చుట్టారు. 5 ఏళ్ళ శారదా దేవితో ఆయన పెళ్ళి కాగా, శారద... రామకృష్ణుని మొదటి శిష్యురాలుగా మారింది. తాను గురువుల వద్ద నేర్చుకున్న విద్యలన్నీ ఆమెకు నేర్పారు. ఆమె గ్రహణ శక్తికి మెచ్చి ఆమెను త్రిపుర సుందరి శక్తిగా పూజించడము మొదలు పెట్టారు. ఆమెను సాక్షాత్ కాళికాదేవిలా భావించి పూజించారు. ఆమెను కూడా తనంతటి వారిగా తీర్చిదిద్దారు. శారదా రామకృష్ణుల సంబంధము సామాన్య మానవులు అర్థము చేసుకోలేరని భావించేవారు. చాలా కాలము అమెతో గడిపిన తరువాత రామకృష్ణుడు వారి బంధము ఆధ్యాత్మికమైనదని నిర్ణయించారు. తండ్రి మరణానంతరం పెద్దన్న రాంకుమార్ కలకత్తాలో సంస్కృత పాఠశాల నడుపుతూ, పౌరోహిత్యం చేస్తున్న

> భైరవీ బ్రాహ్మణి అనే ఆమె ఆయనకు భక్తిభావంలో భగవత్ సాక్షాత్కారమును ఉపదేశించారు. తద్వారా మూడు రోజులలోనే నిర్వికల్ప సమాధిని పొందిన మహనీయుడు. జ్ఞానాన్ని సంపాదించడానికి, మానవ ఉనికికి సంబంధించిన అంశాల గురించి తెలుసు కోవాలని పరితపించారు. క్రమంగా ఆయన తన జీవితానికి గల పరమార్థాన్ని అర్థం చేసుకున్నారు.

క్రమంలో, రాణి రాషమోణి అనే యువతి దక్షిణేశ్వర్ కాళీమాత గుడి కట్టించగా, రాంకుమార్ పూజారిగా, రామకృష్ణుడు దేవతను అలంకరించే వారు. రాంకుమార్ మరణించాక, ఆయనే పూజారిగా మారారు. గుడిలో ఉన్నది. రాతి విగ్రహమా? లేక సజీవమా తెలుసుకునేందుకు రేయిం బవళ్ళు చేసిన కఠోర ప్రార్థన ద్వారా అమ్మవారి దర్శన భాగ్యం ఆయనకు కలిగింది. మనిషికి చేసేలాగే విగ్రహానికి సేవలు చేసేవారు. స్వామి రామకృష్ణ పరమహంస తన తంత్ర సాధనలో భాగంగా వివిధ గురువుల మార్గదర్శకత్వం క్రింద వైష్ణవ భక్తి గురించి, అద్వైత వేదాంతం గురించి తెలుసుకున్నారు. అన్ని మతాల పరమ సత్యాన్ని గ్రహించారనే ప్రచారంతో అన్ని మతాల వారూ ఆయన దర్శనానికి వచ్చేవారు. అనేకమంది విదేశీయులు ఆధ్యాత్మికతకు ప్రభావితమై, రామకృష్ణుని అనుసరించారు కూడా. తోతాపురి అనే సాధువు అద్వైతాన్ని బోధించారు. భైరవీ బ్రాహ్మణి అనే ఆమె ఆయనకు భక్తిభావంలో భగవత్ సాక్షాత్కారమును ఉపదేశించారు. తద్వారా మూడు రోజులలోనే నిర్వికల్ప సమాధిని పొందిన మహనీయుడు. జ్ఞానాన్ని సంపాదించడానికి, మానవ ఉనికికి సంబంధించిన అంశాల గురించి తెలుసు కోవాలని పరితపించారు. క్రమంగా ఆయన తన జీవితానికి గల పరమార్థాన్ని అర్థం చేసుకున్నారు. తాను ఏమి కోరుకుంటున్నాడో ఆ దిశగా అడుగులు వేసి చివరికి ఫలితం సాధించారు. బెంగాలీ గ్రామీణ కుటుంబంలో జన్మించిన రామకృష్ణ , తర్వాతి కాలంలో భగవత్, ఆత్మసాక్షాత్కారం పొంది, తర్వాత ఇస్లాం క్రైస్తవ మార్గాల సాధన ద్వారా ఫలితం పొందారు. స్వామి వివేకానంద నిజంగా భగవదనుభవం పొందిన వారిని అన్వేషిస్తూ... ఎందరినో కలిసి నిరాశకు లోనై, చివరికి రామకృష్ణులను కలిశారు. "మహాత్మా మీరు భగవంతున్ని చూసారా?" అని ప్రశ్నించి సానుకూల సమాధానం పొందారు. రామకృష్ణులు కేవలం స్పర్శతో ఆధ్యాత్మిక అనుభవాలను ప్రసాదించారు. అలా వివేకానంద ఆయన శిష్యులుగా మారారు. రామకృష్ణుడు తన ప్రత్యక్ష శిష్యులకు సన్యాసము ఇవ్వడము ద్వారా రామకృష్ణ మిషన్ ను స్వయముగా ప్రారంభించగా, స్వామీ వివేకానంద రామకృష్ణుని సందేశాలను పాశ్చాత్య దేశాలకు వ్యాపింప చేశారు. తాము చని పోయే ముందు తమ ఆధ్యాత్మిక శక్తులన్నీ వివేకానందునికి ధారవోసి, 1886 ఆగస్టు 16న మహా సమాధిని పొందారు. స్వార్థం నుండి విడివడితే భగవంతుడిని పొంద వచ్చునని నిరూపించి చూపారు.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# పుంభావ సరస్వతి వానమామలై
## వానమామలై వరదాచార్యులు జయంతి


**తెలుగుదేశం ఆధునికపు కవితా పోకడలకు అలవాటు పడిన కాలమది. భావకవిత్వం, అభ్యుదయ కవిత్వం, వచనకవిత్వం లాంటి ఎన్నో నూతన సాహిత్య ప్రయోగాలాతో వర్ధిల్లుతున్న కాలంలో, ప్రాచీన కవితారీతులతో ప్రజలను మెప్పించిన కవి వానమామలై. అమూల్యా సాహిత్య సంపదను తెలుగువారి కందించిన అద్వితీయ కవితా విశారదుడు, వాగీశ్వరీ మంత్ర సిద్ధిని పొందిన మహనీయుడు పుంభావ సరస్వతి వానమామలై వరదాచార్య. ఒక మహాకవి పోతన చరిత్రను మరోకవి గ్రంథస్థం చేయడం విశేషమే మరి.**

వానమామలై (1914–1984), 1914 ఆగస్టు 16న వరంగల్ జిల్లా మడికొండ గ్రామంలో వైఖానస బ్రాహ్మణుల పండిత కుటుంబంలో జన్మించారు. రైతు కుటుంబములో జన్మించిన వరదాచార్యులు ఏడవ తరగతి వరకు మాత్రమే చదివి ఎల్... సంస్కృతాంధ్ర సాహిత్యం, తార్కికం, వేదాంతం, వ్యాకరణాలను అభ్యసించారు. సంస్కృతం, తెలుగు, ఉర్దూ, హిందీ, ద్రవిడం, మరాఠీ, ఇంగ్లీషు భాషలలో పట్టు సాధించారు. హరికథాగానంలో ప్రావీణ్యతను సంతరించు కున్నారు. ఈయన అన్నలైన వానమామలై వేంకటాచార్యులు, వానమామలై లక్ష్మణాచార్యులు, వానమామలై జగన్నాథా చార్యులు కూడా సాహిత్యకారులే. కాళోజీ, పల్లా దుర్గయ్య, ఆచార్య బిరుదురాజు రామరాజువంటి సాహితీ దిగ్గజాలు మడికొండకే చెందిన వారేకాక, ఆయన ఆత్మీయులు కూడా.

ఆయన సహజ పాండిత్యాన్ని గుర్తించిన అప్పటి హైదరాబాద్ రాష్ట్ర ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు ప్రత్యేక ఉత్తర్వుల ద్వారా నిజామాబాద్ జిల్లా దోమకొండ జనతా కళాశాలలో సాంస్కృతిక కార్యక్రమ నిర్వాహకుడిగా నియమించారు. తర్వాత ఆంధ్ర సారస్వత పరిషత్తునుండి విశారద పట్టా పుచ్చుకున్నారు. విశారద పూర్తయ్యాక చెన్నూర్ ఉన్నత పాఠశాలకు బదిలీ అయ్యి 13 సంవత్సరాలు ఉపాధ్యాయుడిగా పనిచేసి 1972లో పదవీ విరమణ చేశారు. చెన్నూరులో వేదపాఠశాల నెలకొల్పారు. 1972లో అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పి.వి.నరసింహారావు శాసనమండలికి నామినేట్ చేయగా 1978 వరకు శాసనమండలి సభ్యుడిగా కొనసాగారు.

1968లో పోతన చరిత్రము గ్రంథానికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ అవార్డు, 1971లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ విశిష్ట సభ్యత్వము, 1973లో కరీంనగర్ జిల్లా కోరుట్లలో భారతీ సాహిత్య సమితి వారిచే గండపెండేరం, స్వర్ణ కంకణం,

> "పోతన చరిత్రము" వ్రాసి "అభినవ పోతన"గా వాసికెక్కిన వానమామలై తెలంగాణా కవులలో అగ్రగణ్యుడు, అపూర్వ సాహితీ దురంధరుడు.... దాశరథి కృష్ణమాచార్యులకు అతి సన్నిహితులు, ఆచార్య సి. నారాయణరెడ్డికి అత్యంత ఆప్తుడు, ఎన్నో గేయకృతులు, వ్యాసాలు, నాటకాలు, బుఱ్ఱకథలు ఎన్ని వ్రాసినా.. తెలుగు సాహిత్యంలో ఆయనకు సుస్థిర స్థానాన్ని సముపార్జించి పెట్టింది "పోతన చరిత్రము".


వానమామలై వరదాచార్యులు

రాత్నాభిషేకం,1976లో సంపూర్ణానంద సంస్కృత విశ్వ విద్యాలయం, వారణాసి వారిచే డి.లిట్ వాచస్పతి గౌరవ పట్టా పొందారు.

అభినవ కాళిదాసు, మహాకవి శిరోమణి,
ఆంధ్ర కవిత ఉత్ప్రేక్ష చక్రవర్తి, అభినవ పోతన,
ఆంధ్ర కవివతంస, మధురకవి, కవి కోకిల, కవిశిరో వతంస తదితర బిరుదాంచితులైనారు.

తెలంగాణ ప్రజలను జాగృతం చేసేందుకు హైదరాబాద్ రాజ్యంలో (తెలంగాణ) నిజాం నియంతృత్వ పాలనను వర్ణిస్తూ అనేక పాటలు, పద్యాలు రాశారు. పౌరాణికుడిగా ప్రదర్శనలు ఇచ్చారు. హరికథలు, పురాణాలు చెప్పారు.

"పోతన చరిత్రము" వ్రాసి "అభినవ పోతన"గా వాసికెక్కిన వానమామలై తెలంగాణా కవులలో అగ్రగణ్యుడు, అపూర్వ సాహితీ దురంధరుడు.... దాశరథి కృష్ణమాచార్యులకు అతి సన్నిహితులు, ఆచార్య సి. నారాయణరెడ్డికి అత్యంత ఆప్తుడు, ఎన్నో గేయకృతులు, వ్యాసాలు, నాటకాలు, బుఱ్ఱకథలు ఎన్ని వ్రాసినా.. తెలుగు సాహిత్యంలో ఆయనకు సుస్థిర స్థానాన్ని సముపార్జించి పెట్టింది "పోతన చరిత్రము". మహాభాగవత కర్త మహాకవి బమ్మెర పోతన్న జీవిత విశేషాలను అద్వితీయ ప్రబంధంగా అందించిన ఘనత మన వరదన్నదే. అలా తెలుగు రచయితల సంఘం ఆయనకు "అభినవ పోతన" బిరుదునిచ్చి సత్కరించింది.

వరదన్న పుట్టి పెరిగింది మడికొండలోనే అయినా స్థిరపడింది తాత ముత్తాతల ఊరైన చెన్నూరు లోనే.

'వరదన్నకు చిన్ననాటనే బాల్యగురువైన కాళోజీ రంగారావు శ్రీరామ తారక మంత్రోపదేశం గావించారు. మంథెనవాసి మేనమామ తిరువరంగం గోపాలాచార్యులు వాగీశ్వరి మంత్రోపదేశం చేయగా, ఖాజీపేట సమీపంలోగల మెట్టుగుట్టపై ఎనభైరోజులు కఠోరదీక్షతో ఉపాసించి వాణీ కటాక్ష వరసిద్ధిని పొందినట్లు చెపుతారు.

ఇతని శతజయంతి ఉత్సవాలు 18-8-2011 నుండి 18-8-2012 వరకు జరిగాయి. ఈ సందర్భంగా అనేక సభలు సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నూర్ లోని జగన్నాథ ఆలయానికి ఎదురుగా ఉన్న స్థలంలో ఆయన కాంస్య విగ్రహాన్ని నెలకొల్పారు.

క్షయవ్యాధి పీడితుడై, ఊపిరి తిత్తులకు పది సార్లు శస్త్రచికిత్సతో ఒక ఊపిరితిత్తి తోనే కడదాకా జీవించి,1984, అక్టోబరు 30నఈ లోకాన్ని వీడి వెళ్ళారు.

- రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

### అలుపెరుగని పోరాట యోధుడు
# గౌతు లచ్చన్న
## సర్దార్ గౌతు లచ్చన్న జయంతి



**భారత దేశంలో సర్దార్ లుగా పేరొందిన ప్రముఖులలో ఒకరు సర్దార్ వల్లభభాయి పటేల్. మరొకరు సర్దార్ గౌతు లచ్చన్న. ఒకరిది దేశ స్థాయిలో, మరొకరిది రాష్ట్ర స్థాయిలో రాణించారు. సర్దార్ అంటే సేనాని. స్వాతంత్ర్యోద్యమ పోరాట వీరునిగా ఎన్నో ఉద్యమాలు నడిపిన కురువృద్ధుడు సర్దార్ గౌతు లచ్చన్న. జమీందారీ వర్గాల వ్యతిరేక పోరాట వీరునిగా ప్రజాహృదయాలలో లచ్చన్న స్థానం చెక్కు చెదరనిది.**

గౌతు లచ్చన్న (ఆగష్టు 16, 1909 – ఏప్రిల్ 19, 2006) సాహసానికి, కార్య దక్షతకు మెచ్చి ప్రజలిచ్చిన కితాబే సర్దార్. సర్దార్ గౌతు లచ్చన్న, వి.వి.గిరి, నేతాజి సుభాష్ చంద్రబోస్, జయంతి ధర్మతేజ, మొదలగు అనేకమంది జాతీయ నాయకులతో కలిసి భారత దేశ స్వాతంత్ర్య పోరాటాలలో పాల్గొని, అనేక పర్యాయాలు జైలుకు వెళ్ళారు. ప్రకాశం పం తులు, బెజవాడ గోపాల రెడ్డి మంత్రివర్గంలో మంత్రి పదవి నిర్వహించిన లచ్చన్న, మద్యపాన నిషేధం విషయంలో ప్రకాశం పంతులుతో విభేదించి, అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి, ప్రకాశం ప్రభుత్వ పతనానికి కారణభూతుడయ్యారు. చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు మద్దతు ప్రకటించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనకు నాటి ఉద్యమ నేత మర్రి చెన్నారెడ్డితో చేతులు కలిపారు. తెలంగాణా రాష్ట్ర అవసరాన్ని, ఔచిత్యాన్ని వివరిస్తూ పుస్తకం వ్రాశాడు. ఇందిరా గాంధి అత్యవసర పరిస్థితి విధించినప్పుడు వ్యతిరేకించి, స్వేచ్ఛ కోసం పోరాడారు. చౌదరి చరణ్ సింగ్, జయప్రకాష్ నారాయణ, మసాని లతో కలిసి పనిచేశారు. తెలుగులో మంచి ఉపన్యాసకుడుగా, రాజాజి ఉపన్యాసాల అనువాదకుడిగా, చరిత్ర ముద్ర వేయించుకున్న బడుగువర్గ పోరాట యోధుడు లచ్చన్న. సర్దార్ గౌతు లచ్చన్న. ఉత్తర కోస్తా కళింగసీమలో ఉద్దానం ప్రాంతాన (నాటి గంజాం జిల్లా) సోంపేట తాలూకాలో బారువా అనే గ్రామంలో 1909 ఆగష్టు 16 వ తేదీన ఒక సాధారణ బీద గౌడ కుటుంబములో గౌతు చిట్టయ్య, రాజమ్మ దంపతులకు జన్మించారు.

బారువాలో గల ప్రాథమిక పాఠశాలలో 1916లో చ్ఛేరి, పాఠశాలలో 8 వ తరగతి వరకు చదివి, ప్రక్కనే ఉన్న మందసా రాజావారి హైస్కూల్లో 9 వ తరగతిలో చేరి, పరీక్ష తప్పాడు. శ్రీకాకుళంలో ఉన్నత పాఠశాలలో చేర్పించగా, అక్కడ జగన్నాథం పంతులుగారి ఇంటిలో ఉండి చదువు సాగించారు. ఆ స్కూల్లో డ్రిల్ మాష్టారు నేమాని నరసింహమూర్తి శిక్షణలో జాతీయ భావాల్ని అలవర్చుకున్నారు. లచ్చన్నకు ఆనాటికి 21 సవంత్స రాలు. 1929-30 విద్యా సంవత్సరం మెట్రిక్యులేషన్ చదువుతుండగానే 21వ ఏట గాంధీజీ పిలుపువిని విద్యకు స్వస్తి చెప్పి స్వాతంత్ర్యోద్యమంలో దూకారు. 1930లో మహాత్మాగాంధీ ఉప్పు సత్యాగ్రహానికి పిలుపిని చ్చారు. దీనికి ప్రభావితుడైన లచ్చన్న బారువా సమీపంలో ఉన్న సము ద్రపు నీరుతో ఉప్పు తయారుచేసి ఆ డబ్బుతో ఆ ఉద్యమాన్ని నడిపారు. విదేశీ వస్తు బహిష్కరణోద్యమంలో పాల్గొని అందరూ చూస్తుండగానే తన విలువైన దుస్తులను అగ్నికి అహుతి చేశారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొంటున్నప్పుడు లచ్చన్నను అరెస్టు చేసి టెక్కలి, నరసన్నపేట సబ్ జైళ్లల్లో నలభై రోజులు ఉంచారు. కోర్టు తీర్పు మేరకు మరో నెల రోజుల శిక్షను అతను బరంపురం జైల్లో అనుభవించవలసి వచ్చింది.

1932 వ సంవత్సరంలో శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొంటున్న లచ్చన్నను రాజమండ్రి జైల్లో ఐదు మాసాలు ఉంచారు. అంటరానితనం నిర్మూలన. అంటరానితనం మీద కత్తి ఝుళిపించాడు లచ్చన్న. అతను నడిపిన హరిజన సేవా సంఘాలు, చేపట్టిన హరిజన రక్షణ యాత్రలు ప్రజలను బాగా ప్రభావితం చేశాయి. ఆచార్య గోగినేని రంగాతో లచ్చన్న స్నేహం రాష్ట్ర రాజకీయాలలో ఒక నూతన శకాన్ని ఆరంభించింది. మహాత్మాగాంధీ, పండిట్ నెహ్రూ గురు శిష్య సంబంధం లాంటిదే రంగా- లచ్చన్నల సంబంధం. 1935లో రాష్ట్రంలో కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ శాఖ ఏర్పడినప్పుడు దానికి అతను సభ్యుడుగా ఎన్నికయ్యాడు. 1942లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న లచ్చన్నను ప్రభుత్వం అతి ప్రమాదకరమైన వ్యక్తిగా గుర్తించి, ఆయనను పట్టి యిచ్చిన వారికి పదివేల రూపాయల బహుమతిని ప్రకటించింది.

1950లో ఆచార్య గోగినేని రంగా కృషి కార్ లోక్ పార్టీని స్థాపించినప్పుడు అందులో లచ్చన్న ప్రధాన పాత్ర పోషించాడు. 1953 అక్టోబరు 1 న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. 1978లో లచ్చన్న ఆంధ్రప్రదేశ్ శాసనసభలో అధికార ప్రతిపక్ష నాయకుడుగా ఉన్నాడు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న 2006 ఏప్రిల్ 19 న కన్ను మూశారు.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

## పాఠశాల అభివృద్ధికి విరాళాలు అందజేత



**కొడంగల్, నినాదం:** కొడంగల్ మండలంలోని అంగడి రాయచూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థుల చేత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి మురళీధర్ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం గురించి స్వాతంత్ర సమర యోధుల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని భావించి పాఠశాలలో గతంలో విధులు నిర్వహించిన బ్రహ్మచారి సలహామేరకు పాఠశాల విద్యాభిమాని వి సాయి కాంత్ తమ తండ్రి లక్ష్మయ్య జ్ఞాపకార్థం శాశ్వత విద్యా నిధి కింద 40 వేల రూపాయలు మరియు గ్రామపెద్దలు గోడల రామిరెడ్డి 51,516 విరాళం అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు ఈ సందర్భం గా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం దాతలకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల, ఉర్దూ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశంసా పత్రం అందుకుంటున్న డిప్యూటీ డిపిఆర్ఓ బురాన్ ప్రభాకర్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 నినాదం న్యూస్:** 78వ భారత స్వతంత్ర వేడుకలను పురస్కరించుకొని వికారాబాద్ కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి, డిపిఆర్ఓ చెన్నమ్మ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకుంటున్న వికారాబాద్ జిల్లా డిప్యూటీ డిపిఆర్ఓ బురాన్ ప్రభాకర్.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు



**మహేశ్వరం, ఆగస్టు 15 (నినాదం న్యూస్):** స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించాలని సౌత్ జోన్ డిసిపి స్నేహమేహరా అన్నారు. గురువారం యాకూత్ పూర నియోజకవర్గంలో పరిధిలోని దారుసిఫా వద్ద ఆబిద్ అలీ ఖాన్ ఐ ఆసుపత్రి ఎదురుగా సెంట్రల్ పీస్ వెల్ఫేర్ కార్యాలయం వద్ద పీస్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డిసిపి స్నేహమేహర, సెంట్రల్ పీస్ అండ్ వెల్ ఫర్ కమిటీ సభ్యులు, ఆల్ జూన్ ఆల్ జోన్స్ జనరల్ సెక్రెటరీ ఖాజా ఘుజవుద్దీన్ జాతీయ పథకాన్ని ఎగరవేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పీస్ కమిటీ సభ్యులందరూ సమాజ సేవలో యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కమిటీ సభ్యులందరికీ ప్రత్యేక అభినందించారు. శాంతి భద్రతతో రానున్న వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా శాంతియుత వాతావరణంలో నిర్వహించు కోవాలన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలున్నా.. సంబంధిత పోలీసు అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఉత్సవాలకు పీస్ కమిటీ సభ్యుల సహకారం ఎంతో దోహదపడుతుందన్నారు. సమాజ సేవలో పీస్ కమిటీ సభ్యులు ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి జహంగీర్, ఏసిపి, సీఐ, సౌత్ జోన్ అధ్యక్షులు ఖాజా అబ్దుల్ మోయిజ్, అజీజ్ క్వాద్రి, ఎండి మున్నార్ క్వదరి, పీస్ కమిటీ సభ్యులు, తేజు, సంతోష్ నగర్, మాదన్నపేట్ సౌత్ ఈస్ట్ జోన్ పీస్ కమిటీ ఆర్గనైజేషన్ సెక్రెటరీ గోవింద్ సాగర్, పీస్ కమిటీ సభ్యులు మహమ్మద్ సలీం ఖాజా, మున్నార్ కురేసి, డాక్టర్ జునాల్ లుద్దీన్, డాక్టర్ మైజ్ హజారుద్దీన్, పీస్ కమిటీ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర మీడియా ఇన్ ఛార్జి జర్నలిస్టు సింగ్, పెద్దలు మహిళ సభ్యులు తదితరులు పాల్గొన్నారు




కొడంగల్ పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో శ్రీవిద్య టెక్నోస్కూల్ విద్యార్థులు,....
అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న పాఠశాల ప్రిన్సిపాల్ - కొడంగల్, నినాదం

# స్వాతంత్ర్య ఫలాలు కొందరికే కాదు అందరికీ అందాలి

### సిఐటియు మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 15 (నినాదం న్యూస్):** భారత స్వాతంత్ర్య ఫలాలు కొందరికే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు అందేలా చూడాలని సిఐటియు కుత్బుల్లాపూర్ మండల శాఖ కార్యదర్శి కీలు కానీ లక్ష్మణ్ తెలిపారు. సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంత లోడింగ్ అన్ లోడింగ్ అమాలి యూనియన్ అడ్డ వద్ద జీడిమెట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్, జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న హమాలీ అడ్డ దగ్గర ఐలా కమిషనర్ నజీర్, గాజులరామారం చౌరస్తా ఆటో స్టాండ్ వద్ద జీడిమెట్ల ట్రాఫిక్ ఏఎస్ఐ కిష్టయ్య, సెంట్రింగ్ కార్మికుల అడ్డా షాపూర్ నగర్ మార్కెట్ ఆటో స్టాండ్, షాపూర్ నగర్ రైతు బజార్ ముందు, సిఐటియు కార్యాలయం వడా సిఐటియు మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు దాటి 78వ సంవత్సరంలోకి అడిగిడుతున్న దేశంలో ప్రజల మధ్య అసమానతలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం సిద్ధించిన రోజు దేశంలో ఉన్న ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం, ఉద్యోగం కల్పించాలనే లక్ష్యాన్ని మనల్ని పాలించిన రాజకీయ పార్టీలు, నాయకులు మర్చిపోయాయని విమర్శించారు. స్వార్ధ ప్రయోజనాల కోసం దేశ సంపదను దోచుకొని అపర కుబేరులుగా మారారని పేదలు మాత్రం విద్యా, వైద్యం ఉపాధి అవకాశాలు కరువై మరీ పేదలుగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో 40 కోట్ల మంది అసంఘటిత రంగ కార్మికులకు రక్షణగా ఉండే ఎలాంటి చట్టాలు అమలు చేయకుండా అబాస్ పాలు చేస్తున్నారని పేర్కొన్నారు. కార్మికులు చేతిలో పనులు లేక కార్మికుల అడ్డాలను నమ్ముకుని బతుకుతున్నారని అటువంటి వాళ్ళకి ఎలాంటి సంక్షేమ పథకాలు, కార్మిక చట్టాలు అమలు కావడం లేదని ఆయన తెలిపారు. పాలకుల అనాలోచిత చర్యల వలన కార్మికుల జీవితాలు మరీ దుర్భరంగా మారుతున్నాయన్నారు. దేశంలో లౌకిక ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగ వ్యవస్థలను కాపాడుకోవాలని, ఉగ్రవాదాన్ని, మతోన్మాదాన్ని దేశం నుంచి పారద్రోలి దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాలని కీలుకాని లక్ష్మణ్ వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు కే బీరప్ప, ఈ దేవదానం, కే శీను, కరుణాకర్, భాష, ఖలీల్, జహీర్, సద్దాం, సిరాజ్, బాబురావు, రాజ్ కుమార్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# జంట సర్కిళ్లలో "ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్, ఆగస్టు 15 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జంట సర్కిల్లు కుత్బుల్లాపూర్, గాజులరామారం మున్సిపల్ కార్యాల యాలలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అహింసవాది, జాతి పిత మహాత్మా గాంధీ కలలుగన్న పరిశుభ్ర భారతావనిని నిర్మించడం వైపుగా మున్సిపల్ అధికారులు, సిబ్బంది పనిచేసి వారి ఆశయ సాధనకై కృషిచేయాలన్నారు. అనంతరం విధి నిర్వహణలో అకుంఠిత దీక్షతో ఉత్తమ ఉద్యోగులుగా సేవలు అందించిన పలువురు మున్సిపల్ సిబ్బందిని ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు మల్లారెడ్డి, నర్సింహా, ఇంజనీరింగ్ విభాగమ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# టివిఆర్ విద్యాసంస్థలలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 15 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోన టీవీఆర్ విద్యాసంస్థలలో 78వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టి. వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో అకాడమిక్ డైరెక్టర్ దీప్తి రెడ్డి అధ్యక్షతన త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. అందులో భాగంగా సుభాష్ నగర్ డివిజన్ ఎస్ఆర్ నాయక్ నగర్‌లో నిర్వహిం చబడుతున్న"సత్యవాణి విద్యానికేతన్ పాఠశాలకి ఏ హరీష్ కుమార్ (సబ్ ఇన్స్పెక్టర్ జీడిమెట్ల) ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగరవేశారు. అపురూప కాలనీలోని టి వి ఆర్ మోడల్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు"అనిత మిశ్రా(చీఫ్ క్రికెట్ కోచ్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా) ముఖ్య అతిథులుగా పాల్గొని జండా ఆవిష్కరణ చేశారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పాఠశాల చిన్నారులు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను చాటే నృత్యాలను ప్రదర్శించి చూపరులను ఆకట్టుకున్నారు. వందల సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొని చిన్నారులను ఆనందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. టి విఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ టి. కోటి రెడ్డి , అకాడమిక్ డైరెక్టర్ సూరా రవిచంద్ర రెడ్డి లు 78వ "స్వాతంత్ర దినోత్సవ" శుభాకాంక్షలు తెలిపారు.



### శ్రీ సాయి మేధా విద్యాలయంలో స్వతంత్ర వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 నినాదం న్యూస్:** తాండూరు పట్టణం శివాజీ చౌక్‌లోని శ్రీ సాయి మేధ విద్యాలయంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తాండూరు బీఆర్ఎస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పాల్గొని కరస్పాండెంట్ పెరుమళ్ల వెంకట్ రెడ్డితో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను గుర్తు చేస్తూ వారికి ఘన నివాళులర్పించారు. విద్యార్థులకు దేశభక్తి, దైవ భక్తితో చక్కటి విద్యను అందిస్తున్న యాజమాన్యాన్ని అభినందించారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధుల వేషాధారణ, దేశభక్తి సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ రాజు గౌడ్, ప్రిన్సిపల్ సజిత, వైస్ ప్రిన్సిపాల్ నవీన్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంది

### రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 నినాదం న్యూస్:** 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమాని సభపతి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముందుగా పోలీసు గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయహస్తం హామీలను ఒక్కొక్కటిగా అధికారంలోకి వచ్చిన 48 గంటల నుంచే అమలు చేయడం ప్రారంభించిందన్నారు. ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకునే విధంగా ఇందిరమ్మ గ్రామసభలు నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరించి పథకాలను అమలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆడపడుచులు ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. మహిళలు పైసా ఖర్చు లేకుండా రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణం చేసే సౌలభ్యం ఈ పథకం ద్వారా లభిస్తుందని తెలిపారు. కలెక్టరేట్ ఆవరణలో వివిధ శాఖలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన స్టాళ్లను సభాపతి, జిల్లా కలెక్టర్ లు, అదనపు కలెక్టర్, ప్రజా ప్రతినిధులతో కలిసి సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి , పరిగి , తాండూర్ శాసన సభ్యులు టి.రామ్మోహన్ రెడ్డి, బి.మనోహర్ రెడ్డి , బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధి పౌరుల శ్రమపై ఆధారపడి ఉంటుంది : డాక్టర్ కొప్పుల రాజశేఖర్



**వికారాబాద్:** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని మా శారద ఆసుపత్రి ఆవరణలో 78వ స్వతంత్ర వేడుకలను పురస్కరించుకొని డాక్టర్ కుప్పుల రాజశేఖర్ జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు, ఆస్పత్రి సిబ్బంది ప్రముఖులతో కలిసి స్వతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహిస్తూ సంస్కృతిక కార్యక్రమాలతో పండుగ జరుపుకున్నారు, ఈ సందర్భంగా డాక్టర్ కొప్పుల రాజశేఖర్ మాట్లాడుతూ నాడు స్వాతంత్ర్య పోరాట చివరి దశలో బ్రిటిష్ వారి మెప్పు పొందడానికి కొందరి నాయకులు తప్పిదమైనటువంటి నిర్ణయాలు తీసుకొని దేశ విభజనకు కారణమయ్యారని అదొక చరిత్రాత్మకమైన తప్పిదమన్నారు, మతం ఆధారంగా దేశ విభజన చేసి అఖండ భారత్ కు నష్టం మిగిల్చారని, స్వామి వివేకానంద చెప్పినట్టు మతం వ్యక్తిగతమని మత ప్రాతిపదికన విభేదాలు తెచ్చుకుని ప్రాంతాలుగా మనుషులు దూరమవ్వడం సరికాదని స్వామి వివేకానంద బాటలో ప్రతి ఒక్కరు నడిచి దేశ ఐక్యతకు పాటుపడాలన్నారు, ప్రపంచంలో ఏ దేశం అభివృద్ధి చెందాలన్నా దేశంలో ఉన్న ప్రతి ఒక్కరూ శ్రమించాలని దేశ అభివృద్ధి శ్రమపై ఆధారపడుతుందని భారతదేశంలో మాత్రం యువత తప్పుదారులు పడుతూ సులభమైన రీతిలో డబ్బు సంపాదించాలని సరైన మార్గంలో నడిచే పద్ధతి అలవర్చుకోలేకపోతున్నారని ఈ పద్ధతులు మార్చే విధంగా సమాజాన్ని మేల్కొల్పాలని అందులో ప్రతి పౌరుడు బాధ్యతగా పనిచేయాలని, దేశ అభివృద్ధికి ఐక్యతకు కృషిచేసి స్వాతంత్ర్య భారత ఫలాలను సమిష్టిగా ప్రతి భారత పౌరునికి అందే విధంగా కృషి చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్ గారి సతీమణి డాక్టర్ శైలజ, బీజేపీ జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి, మాజీ పిఏసిఎస్ చైర్మన్ కిషన్ నాయక్, వికారాబాద్ నియోజకవర్గం బీజేపీ పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు,సీనియర్ నాయకులు శంకర్, నరోత్తమ్ రెడ్డి, శరణరెడ్డి, యాదయ్య, డాక్టర్ హరిత, డాక్టర్ సోయల్, సిబ్బంది రాఘవులు, కార్తీక్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, దయాకర్, శ్రీకాంత్, సంధ్య లిఖిత తదితరులు పాల్గొన్నారు.

## శివరాంనగర్‌లో జెండావిష్కరించిన కౌన్సిలర్ నవీన్ కుమార్



**వికారాబాద్, నినాదం న్యూస్:** వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 32వార్డు శివరాం నగర్ కాలనీలో కౌన్సిలర్ యం. నవీన్ కుమార్ ఆధ్వర్యంలో కౌన్సిలర్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన కౌన్సిలర్ నవీన్ కుమార్, ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు శ్రీనివాస్ రెడ్డి, జమాలుద్దీన్,షరీఫ్,రాజు, మొగులయ్య, లక్ష్మయ్య, అబిద్,మల్లప్ప,రాజయ్య స్వామి, నర్సింలు, సుధాకర్ రెడ్డి, రాజు, గౌస్, ప్రభాకర్, చోటా మియా, రవి, అనిల్, ఇస్మాయిల్, ఫారుక్, అనంతయ్య, లక్ష్మణ్,సంతోష్, సోమీద్, సొహిల్,అజర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్రం దినోత్సవ వేడుకలు




**మహేశ్వరం, ఆగస్టు 15 (నినాదం న్యూస్):** రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ చంపాపేట్ డివిజన్ పరిధిలోని అలేఖ్య టవర్ వద్ద హ్మాజాహకార్స్ అన్ని రకాల కార్స్ అమ్మకాలు, కొనుగోలు యజమాని మహమ్మద్ హసన్ అలీ ఆధ్వర్యంలో స్వాతంత్రం దినోత్సవం గురువారం సాగర్ రింగ్ రోడ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన మహమ్మద్ హసన్ అలీ పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వాతంత్రం దినోత్సవం పురస్కరించుకొని రంగురంగుల సంబరాలతో స్వాతంత్రం దినోత్సవ వేడుకల్లో పండుగ వాతావరణంలో నెలకొంది. స్వాతంత్రం దినోత్సవం ఆనంద ఉత్సాహాలతో పాల్గొని ప్రత్యేక అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఆదర్శంగా తీసుకొని సాంప్రదాయక, సంస్కృతిక ఆచారం తెలంగాణ రాష్ట్రానికి ఆదర్శం అన్నారు. అన్ని పండుగలు స్వాతంత్రం దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. స్థానిక ప్రజలకు ఎంతో ఆనందం ఉత్సాహం పండుగ స్వాతంత్రం దినోత్సవ వేడుకలు ప్రతి ఒక్కరు జాతీయ జెండా ఆవిష్కరించుకుంటూ భారతదేశాన్ని గుర్తింపు తేవాలన్నారు. మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ ముజాహిద్ అలీ, మొహమ్మద్ జాహిద్ అలీ, మహమ్మద్ ఆబెద్ అలీ, మహమ్మద్ హమీద్ అలీ, మొహమ్మద్ అబ్దుల్ కయుం, మహమ్మద్ అబ్దుల్ రహిమాన్ వాసిబాని సంతోష్ నగర్ మాదన్నపేట్ సౌత్ ఈస్ట్ జోన్ పీస్ కమిటీ ఆర్గనైజేషన్ సెక్రెటరీ గోవింద్ సాగర్, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ సింగ్ సిబ్బంది స్థానికులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగఫలమే స్వాతంత్రం దినోత్సవం వేడుకలు



**మహేశ్వరం, ఆగస్టు 15 (నినాదం న్యూస్):** అమరవీరుల త్యాగఫలమే స్వతంత్ర దినోత్సవం వేడుకలు సందర్భంగా యువత రాబోయే తరాలకు గుర్తింపు ఉండాలని సౌత్ ఈస్ట్ జోన్ డిసిపి కాంతిలాల్ సుభాష్ అన్నారు. గురువారం హైదరాబాద్ జిల్లా యాకత్పుర నియోజకవర్గ మలక్పేట్ నియోజకవర్గ సైదాబాద్ డివిజన్ పరిధిలోని వెల కట్టలేని అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ పాతబస్తీ సైదాబాద్ లో వందలాది మంది యువకులు తెలంగాణ స్వాభిమాన్ పరిష్యత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరం లో స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. తెలంగాణ స్వాభిమాన్ రాష్ట్ర కన్వెనర్ వినయ్ కిషోర్ యాదవ్ రక్తదానం చేసి మీడియా తో మాట్లాడుతూ స్వతంత్రం కోసం రక్తాన్ని చిందించిన సమర యోధులు,సైనికుల త్యాగాలను గుర్తుచేసుకుంటు యువత మూడు నెలలకు ఒకసారి కచ్చితంగా రక్తదానం చేసి ఇతరుల ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ కాంతిలాల్ సుభాష్ పాటిల్ పాల్గొని యువత రక్తదానం చేయడం హర్షణీయం ఇలాంటి స్వచ్ఛంద కార్యక్రమాలు చేస్తున్న వినయ్ కిషోర్ యాదవ్ కి శుభాకాంక్షలు తెలిపారు.. కార్యక్రమానికి బీజేపీ నాయకులు కృష్ణ యాదవ్,సహదేవ్ యాదవ్, వీరేందర్ యాదవ్,బీ.ఆర్.స నాయకులు మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు కోట్ల శ్రీనివాస్,పాల్గొన్నారు.. పరిష్యత్ సభ్యులు వెంకటేష్,ప్రభాకర్,వినోద్,శేఖర్ జాన్సన్ లు పాల్గొన్నారు

## ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 నినాదం న్యూస్:** తాండూరు పట్టణం లోని పాత కూరగాయల మార్కెట్ కూడలిలో వార్డు కౌన్సిలర్ మొహమ్మద్ ఆసీఫ్ 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహనీయుల పోరాట ఫలితమే మనకు స్వాతంత్ర దినోత్సవమని, వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ ప్రజాసంఘం డివిజన్ సెక్రటరీ బుడగజంగం వెంకటేష్, దరియాపురం రమేష్, మహ్మద్ జహీర్, ఇంతియాజ్, సాబేర్, యూసుబ్, సాహెబ్, వసీం, నదీం తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ చేతుల మీదుగా బహుమతులు అందుకున్న బాలికలు

**కొడంగల్ నినాదం న్యూస్:** స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థుల కు నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో కొడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు బహుమతులు అందుకున్నారు. స్వచ్ఛదనం- పచ్చదనం, చిత్రలేఖనం, స్వాతంత్ర పోరాటంలో జాతీయ నాయకుల పాత్ర,అనే అంశాలపై నిర్వహించిన చిత్రలేఖనం ఉపన్యాస పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వీరు జిల్లా ప్రథమ విజేతలుగా నిలిచారు. ఈ విధంగా ప్రతిభ కనపరిచిన వీరికి గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, డి ఈ ఓ రేణుక దేవి, బీసీ సంఘం రాష్ట్ర సభ్యులు శుభప్రద్ పటేల్, మున్సిపల్ చైర్మన్ చిగుల్లపల్లి మంజుల రమేష్, చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో బాలికల తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు కే రవీందర్ గౌడ్ పాల్గొన్నారు.

## సారయ్య దంపతులకు ఘన స్వాగతం



**ఇల్లందు,ఆగస్టు15(నినాదం న్యూస్):**
విదేశీ పర్యటన ముగించుకొని ఇల్లందుకు విచ్చేసిన ఏఐటియుసి కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె.సారయ్య దంపతులను ఏఐటియుసి,సిపిఐ నేతలు స్వాగతం పలికారు.గురువారం పట్టణంలోని స్థానిక కరెంటాఫీస్ వద్ద ఘన స్వాగతం పలికి నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దేవరకొండ శంకర్,పట్టణ కార్యదర్శి బందం నాగయ్య,బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్,సహాయ కార్యదర్శి గడదాసు నాగేశ్వరరావు,ఫిట్ కార్యదర్శులు సంజీవ చారి,నూనె శ్రీనివాస్,బానోత్ బాలాజీ,నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి,ప్రసాద్ రెడ్డి,షేక్ వలి,నారాయణ,సత్యరాజ్, రాజు,రమేష్, నెల్లి కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీసీ స్టడీస్ సర్కిల్లో జెండా ఆవిష్కరించిన డైరెక్టర్ శ్రీలత



**ఖమ్మం జిల్లా ఆగస్టు 15 నినాదం ప్రతినిధి:** 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని బీసీ స్టడీ సర్కిల్లో డైరెక్టర్ శ్రీలత జెండా ఆవిష్కరించి స్వతంత్ర దినోత్సవం పండుగను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సిబ్బంది నరేష్ సంధ్యారాణి సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**ఆళ్లపల్లి ఆగస్టు 15 నినాదం న్యూస్:**
78వస్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు ఈ మేరకు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శకుంతల, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీను, రైతు వేదిక ప్రాంగణంలో వ్యవసాయ అధికారి అనిల్ కుమార్, ప్రభుత్వ వైద్యశాలలో వైద్యులు రేవంత్, స్థానిక పోలీస్ స్టేషన్ ఏఎస్ ఐ వెంకట్ రెడ్డి, మర్కోడు గ్రామపంచాయతీ, పాతూరు కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ ఎంపిఓ బత్తిన శ్రీనివాస రావు, అటవిశాఖ కార్యాలయంలో రేంజర్ కిరణ్ కుమార్, భగత్ సింగ్ సెంటర్లో మాజీ వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య, రామాలయం గాంధీ విగ్రహం వద్ద గ్రామ పెద్దలు గౌరిశెట్టి నాగభూషణరావు, బస్టాండ్ సెంటర్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రామ నరసయ్య, మండల పరిధిలోని మర్కోడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోప్రధానోపాధ్యాయులు బాబులాల్, ఎంపీపీఎస్ పాఠశాలలో కృష్ణ, ఆయా పాఠశాలలో జాతీయ జెండాను ఎగరవేసి ఘనంగా వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల సిబ్బంది గ్రామస్తులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి మొక్కులు చెల్లించిన మాజీ ఎంపీటీసీ



**కారేపల్లి ఆగస్టు 15 (నినాదం న్యూస్):**
కారేపల్లి మండల కేంద్రంలో శ్రావణమాసం పురస్కరించుకొని గ్రామస్తులు ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. ప్రతి శ్రావణమాసంలో ముత్యాలమ్మకు బోనాలు సమర్పించే ఆనవాయితీలో భాగంగా కుల మతాలకతీతంగా బోనాలు సమర్పించి అమ్మవారికి నైవేద్యం పెట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ సభ్యురాలు ఇమ్మడి రమాదేవి తిరుపతిరావు దంపతులు ముత్యాలమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు..

## అంగన్వాడి కేంద్రంలో జెండా ఆవిష్కరించిన ఉపాధ్యాయురాలు శాంతి




**కారేపల్లి, ఆగస్టు 15 (నినాదం న్యూస్):**
కారేపల్లి మండల పరిధిలోని వెంకట్యా తండా గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో పంద్రాగస్టు వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా జరిగాయి. మూడు రంగుల జెండా పండుగను వేడుకగా జరుపుకునేందుకు చిన్నారులు, గ్రామస్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రం ఉపాధ్యాయురాలు జర్పుల శాంతి జెండా ఆవిష్కరించి గౌరవ వందనం చేపట్టారు. జాతీయ గీతాలాపనతో ప్రాంగణం సందడిగా మారింది. స్వాతంత్ర ఉద్యమంలో ప్రాణాలర్పించిన మహోన్నతమైన వ్యక్తుల గురించి కొనియాడారు.అనంతరం చిన్నారులకు, గ్రామస్తులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో యుపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్ రావు, లోహిత శ్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాలునాయక్, పంచాయతీ కార్యదర్శి గుగులోతు లోకేశ్వరి, పాఠశాల ఉపాధ్యాయులు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ నినాదాలతో హోరెత్తిన కారేపల్లి
### -సీఎం సభకు కారేపల్లి కాంగ్రెస్ నాయకులు

**కారేపల్లి, ఆగస్టు 15 (నినాదం న్యూస్):**
వైరాలో సీఎం రేవంత్ రెడ్డి సభకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, సొసైటీ డైరెక్టర్ బానోత్ హీరాలాల్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం భారీగా తరలి వెళ్లారు. మూడు రంగుల జెండా పట్టి అంటూ నినాదాలతో కారేపల్లి లో మొదటగా ర్యాలీ జరిపారు. ర్యాలీ అనంతరం జై కాంగ్రెస్..సీఎం రేవంత్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు. కారేపల్లి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల నుంచి ప్రైవేటు వాహనలో వైరాకు బయల్దేరి వెళ్లారు..ఈ కార్యక్రమంలో బానోత్ హీరాలాల్ నాయక్ తో పాటు గుగులోతు బాబు నాయక్, నవీన్ నాయక్, రమేష్, రవి, బి సక్రు నాయక్, యువకులు తదితరులు పాల్గొన్నారు..

# వరాలిచ్చే విశిష్ట దేవత వరలక్ష్మి దేవి

- త్రికరణ శుద్ధిగా పూజిస్తే దీర్ఘకాల సుమంగళి

**మణుగూరు ఆగస్టు 15( నినాదం న్యూస్) :**
తెలుగు క్యాలెండర్ ప్రకారం ఆగస్టు 16న శుక్రవారం మహా పవిత్రమైన రోజు ఆ రోజే వరలక్ష్మి వ్రతం. ఈరోజునే మహిళలంతా భక్తిశ్రద్ధలతో పూజిస్తూ వరాలిచ్చే విశిష్ట దేవత వరలక్ష్మి దేవిని త్రికరణ శుద్ధిగా పూజిస్తారు అదే మహిళలకు దీర్ఘకాలం సుమంగళిగా మారుతుంది. ఈ వరలక్ష్మీ వ్రతం ఆచరించడం వలన లక్ష్మీదేవి కృపా కటాక్షం కలిగి ఐశ్వర్యం సిద్ధిస్తుంది సకల శుభాలు జరుగుతాయి. ఈ వ్రతంలో వరాలిచ్చే వరలక్ష్మి తల్లి త్రికరణ శుద్ధిగా పూజించే మహిళలకు భయంతో భక్తితో ఆచరించే పూజలను మన్నించి వరలక్ష్మి దేవి సిరి సంపదలైన ధాన్యం పశు గుణ సంపదను జ్ఞాన సంపదను కలిగిస్తుంది. ఇందులో ప్రత్యేకంగా అమ్మవారి పేరు మీద శాస్త్రీయ అక్షయ దీవెనలతో కూడిన కూడిన వ్రతం ఆచరించే వారికి అమ్మవారు దీవెనలు ఎల్లప్పుడూ ఉంటాయనేది మహిళలు నమ్మకం. వర అంటే శ్రేష్టమైన అని అర్థం శ్రావణమాసం రెండో శుక్రవారం రోజున తెల్లవారుజామున నిద్రలేచి అభ్యంగన స్నానాన్ని ఆచరించాలి. వరలక్ష్మి దేవికి ప్రత్యేకత ఉందంటారు వరలక్ష్మిని పూజిస్తే శ్రేష్టమని శాస్త్ర వచనం విష్ణుమూర్తి




భార్యగా వరలక్ష్మి దేవి పూజ చాలా శ్రేష్టమైనది. ఈ వ్రతాన్ని పూజించమని పార్వతీదేవి ఆది దేవుడైన శివుడను కోరుకుంటుంది. అప్పుడు ఆది దేవుడి శంకరుడు గిరిజకు వరలక్ష్మీ వ్రతం మహత్యాన్ని వివరించాలని చెబుతాడు. ఒకరోజు శివుడు కైలాస పర్వతమున శివుడు తన సింహాసనము మీద కూర్చుని ఉండగా పార్వతీదేవి ఇలా అడిగింది. దేవా ఈ లోకంలో స్త్రీలు ఏ వ్రతం ఆచరిస్తే సర్వసష్టాంగములను %ాఅఱ ఖ%పుత్ర పాత్రులను కలిగి సుఖ సంతోషాలతో ఉంటారు అటువంటి వ్రతం సెలవియ్యుండని పార్వతీదేవి శివుడిని అడగగా శివుడు ఇలా చెప్పాడు. ఓ దేవి స్త్రీలకు పుత్రపాత్రుడు ఆత్రాది సంపత్తులు నిచ్చే వ్రతము ఒకటి ఉంది దాని పేరే వరలక్ష్మీ వ్రతం ఆ వ్రతం శ్రావణమాసంలో శుక్లపష్టమి పూర్ణిమకు ముందుగా వచ్చే శుక్రవారం వరలక్ష్మీ వ్రతం గా ఆచరించాలని సెలవి చ్చాడు. పార్వతి దేవి నాదా వరలక్ష్మీ వ్రతము ఎలా చేయాలి? ఏ దేవతను పూజించాలి ఏ విధంగా చేయాలని శివుడిని అడగగా శివుడు ఇలా సెలవిచ్చాడు పూర్వము మగధ దేశంలో కుండినమని ఒక పట్టణం ఉండేది ఆ పట్టణం అంతా బంగారు ప్రాకారములు బంగారు గోడలు గల ఇల్లు ఉంటాయి. అందులో చారుమతి అనే ఒక బ్రాహ్మణ స్త్రీ ఉండేది ఆమె పతియే ప్రత్యక్ష దైవంగా భావించి తెల్లవారుజామునే పుణ్యస్థను ఆచరించి ప్రతి దేవుడు పువ్వులతో కొలిచి ఆ తర్వాత అత్తమామలకు అవసరమైన సేవలు చేసి ఇంటి పనులన్నీ ఓర్పుతో నేర్పుతో చేసుకుంటూ ఉండేది. అందరితో మంచిగా మాట్లాడేది గయ్యాళి కాకుండా అణువుగానున్న మంగళ ప్రతి వ్రతం చూసి మహాలక్ష్మికి ఆమె మీద అనుగ్రహం కలిగింది. ఒకరోజు కలలో ప్రత్యక్షమై మహాలక్ష్మి ఇలా చెప్పింది ఓ చారుమతి నేను వరలక్ష్మి దేవిని నీ నడవడికను చూసి నాకు నీ మీద అనుగ్రహం కలిగిందని అందుకే నీకు నేను ప్రత్యక్షమయ్యాను శ్రావణమాసంలో శుక్ల పక్ష పూర్ణిమకి ముందుగా వచ్చే శుక్రవారం రోజు నువ్వు నన్ను పూజించితే నీకు కోరిన కోరిన వరాలు ఇస్తానని చెప్పడంతో ఆమె మురిసిపోయింది. వెంటనే మెలకువ వచ్చి నాలుగు వైపులా చూస్తే చారుమతి కి వరలక్ష్మి దేవి కనపడలేదు. దీంతో చారుమతి స్త్రీలంతా ఎంతో భక్తితో పూజిస్తారు వరలక్ష్మీ వ్రతం చేసే వారంతా ఈ మంత్రాలను జపించడం వల్ల శుభ ఫలితాలు వస్తాయని నమ్మకం.ఓం హ్రీం క్రీం లక్ష్మీ బయో నమః అనే మంత్రాన్ని జపించడం వల్ల మీ కోరికలన్నీ నెరవేరుతాయి అని పండితులు చెబుతారు. వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించే పూజా పద్ధతి విధానాన్ని కూడా చారుమతికి కలలో ప్రత్యక్షమైన దైవం ఈ విధంగా చెప్పింది. కొబ్బరికాయలు తెల్ల దారం నోము దారం పసుపు రాసిన కంకణం ఇంట్లో తయారు చేసుకున్న ప్రసాదాలు అక్షింతలు పసుపు కుంకుమలు కలిపిన బియ్యం పంచామృతాలు దీపారాధన కోసం ఒత్తులు నెయ్యి శ్రావణమాసంలో పూర్ణిమ ముందు వచ్చే శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ఆచరిస్తారు.

## మణుగూరులో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**మణుగూరు ఆగస్టు 15( నినాదం న్యూస్) :** 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మణుగూరులో గురువారం ఘనంగా నిర్వహించారు. స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మణుగూరు డిఎస్పి రవీంద్రారెడ్డి కార్యాలయంలో మువెన్నెల జెండాను ఎగరేసి జాతీయగీతం ఆలపించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది ఆయనకు గౌరవ వందనం సమర్పించారు. అలాగే స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రాఘవరెడ్డి స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండాను ఎగరేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అలాగే స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని త్రివర్ణ వర్ణ పథకాన్ని ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాసరావు జాతీయ జెండా ని ఆవిష్కరించి జాతీయ గీతాలను ఆలపించారు. అలాగే మణుగూరు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి సూ రెడ్డి ఆవరణంలో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని జడ్జి మిగతా న్యాయవాదులు ఆలపించారు అలాగే సింగరేణి కాలరీస్ లో జిఎం దుర్గం రామచందర్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు ఈ సందర్భంగా జిఎం దుర్గం రమేష్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమం అనేది మహా పోరాటమని ఇది జీవితాంతం నిలిచిపోయే పోరాటమని ఆ పోరాటాన్ని చేసిన మహనీయులు మహాత్మా గాంధీ సుభాష్ చంద్రబోస్ జోహార్ లాల్ నెహ్రూ లాంటి మహనీయుల ఉద్యమ పోరాట



ఫలితమే నేడు మన దేశానికి మనకు ఉన్న సంఖ్యలు తొలగిపోయినట్లు ఆయన వివరించారు. స్వాతంత్ర ఉద్యమంలో ఎందరో యువకులు, రాజకీయవేత్తలు విద్యావేత్తలు ప్రాణి త్యాగం చేసి పోరాటాలు చేసిన ఫలితమే ఈ స్వతంత్ర ఉద్యమానికి నాంది బలికిందని అని పేర్కొన్నారు. అనంతరం సింగరేణి సంస్థలో పనిచేసే కార్మికులకు అవార్డులు ప్రకటించారు అనంతరం ఆ కార్మికులను శాలువాతో సత్కరించి అభినందించారు.అనంతరం స్థానిక ఎమ్మెల్యే పాయ వెంకటేశ్వర్లు క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరేసి ఆవిష్కరించారు

## మున్సిపాలిటీలో మొండికేసిన త్రివర్ణ పతాకం

- నాడు ఉల్టా..నేడు మోరాయింపు
- మూడు సార్లు దింపితే కానీ ఎగరని పతాకం
- జాతీయ పతాకానికి మరో మారు అవమానం

**ఇల్లందు,ఆగస్టు15(నినాదం న్యూస్):**
మున్సిపాలిటీలో త్రివర్ణ పతాకం మొండికేసింది.గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఇల్లందు మున్సిపాలిటీ కార్యాలయంపై జాతీయ జెండా ఆవిష్కరించే సమయంలో మూడు సార్లు దింపితే కానీ ఎగరలేదు.అన్ని విధాలుగా అర్హత కలిగిన అధికారులు,ప్రజాప్రతినిధులు ఇలా జాతీయ పతాకావిష్కరణ విషయంలో పూర్తిగా విఫలం చెందారని చెప్పుకోవచ్చు.ఉత్తమ మున్సిపాలిటీగా పలు అవార్డులను సొంతం చేసుకున్న ఇల్లందు మున్సిపాలిటీలో నాడు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో,నేడు స్వాతంత్ర దినోత్సవంలో జాతీయ పతాకానికి అవమానం జరిగింది.కాగా ఎట్టకేలకు ముచ్చటగా మూడోసారి జెండా ఎగిరింది.దీంతో అప్పటిదాకా కంగారు పడ్డ వారంతా ఊపిరి పీల్చుకున్నారు. ఏది ఏమైనా మరోమారు జాతీయ పతాకం పట్ల అధికారులు, ప్రజాప్రతినిధుల తీరుపై ప్రజలు,దేశ భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.




## మహిళల సమగ్ర అభివృద్దే.. మహిళా శక్తి లక్ష్యం

- తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలి
- ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు

**కారేపల్లి, ఆగస్టు 15 (నినాదం న్యూస్):**
మహిళల సమగ్ర అభివృద్దే మహిళ శక్తి లక్ష్యం అని, ప్రతి మహిళ ఐకెపి ద్వారా తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని మండల ఐకెపి ఏపిఎం పిడమర్తి వెంకటేశ్వర్లు అన్నారు.గురువారం మహిళా శక్తి యూనిట్ గ్రౌండింగ్ కారేపల్లి మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్ లో ప్రగతి గ్రామ సమాఖ్య నందు రోజా స్వయం సహాయ సంఘం సభ్యురాలు అనంతారపు అంజలి సంఘ%శీ% ద్వారా తీసుకున్న రెండు లక్షల రూపాయలతో మహిళా శక్తి లో భాగముగా నూతనముగా ఏర్పాటు చేసుకున్న బట్టల దుకాణాన్ని ఏపిఎం పిడమర్తి వెంకటేశ్వర్లు, ఐకెపి సీసీ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ.. ఐకెపి ద్వారా మహిళల అభివృద్ధి కొరకు ఎన్నో రకాల శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సక్రమంగా



వినియోగించుకోవాలని సూచించారు.ఐకెపి ద్వారా బ్యాంకు నుండి తీసుకున్న రుణాలను మహిళలు సకాలంలో చెల్లించాలని అన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఐకెపి సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉన్నారని వారి సేవలను వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సీసీ లు అనిల్ కుమార్,చైతన్య, షేక్ సోందు,షేక్ గౌసియా పగడాల పుష్ప కుమారి , వెంకన్న,విజయలక్ష్మి, తోటకూరి సింధు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**వెల్గటూర్,ఆగస్ట్15(నినాదం న్యూస్):**
మండలంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద పాఠశాల విద్యార్థుల ర్యాలీ,సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా మండలంలో ఊరూరా జాతీయ జెండాలు ఎగురవేశారు.ప్రతీ గ్రామం జాతీయ భావంతో పులకించిపోయింది.మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు,పాఠశాలల్లో ఆయా అధికారులు, జాతీయ జెండాను ఎగురవేశారు.మండల తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో శేఖర్,ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీడీవో రవీందర్ రెడ్డి,పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ ఉమసాగర్,గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో ప్రత్యేక అధికారులు జెండా ఎగురేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమర యోధులకు ఘన నివాళు లు అర్పించి,వారి సేవలను కొనియాడారు.ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఎంపీఓ శ్రీనివాస్ లు జిల్లా కేంద్రంలో కలెక్టర్ సత్యప్రసాద్ చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభా పురస్కారాలను అందుకున్నారు.




## సమరయోధుల పోరాట బలం



**ఆళ్లపల్లి ఆగస్టు 15 నినాదం న్యూస్:**
78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని మండల పరిధిలోని మర్కోడు అక్షర శ్రీ వొకేషనల్ జూనియర్ కాలేజీలో ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ కీసరి రమేష్ జెండా ఆవిష్కరణ చేశారు. తదనంతరం వారు మాట్లాడుతూ... సమరయోధుల పోరాట బలం.. అమరవీరుల త్యాగఫలం.. బ్రిటిష్ పాలకులపై తిరుగులేని విజయం.. మన స్వాతంత్ర దినోత్సవం.. సామ్రాజ్యవాదుల సంకెళు తెచ్చుకొని భరత జాతి విముక్తి పొందిన చరిత్రాత్మకమైన రోజు స్వాతంత్ర దినోత్సవం అని వారన్నారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ పాయం రమేష్, రామయ్య, కరుణ, విద్యార్థులు పాల్గొన్నారు.


## సొంత నిధులతో జాతీయ చిహ్నం ఏర్పాటు చేసిన కౌన్సిలర్
### -ప్రజల్లో దేశభక్తి పెరగాలి : వార్డు కౌన్సిలర్ గాజుల భాస్కర్



**జమ్మికుంట, ఆగస్టు 15 (నినాదం న్యూస్) :**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 27 వ వార్డు కౌన్సిలర్ గాజుల భాస్కర్ సుమారు లక్ష రూపాయల సొంత ఖర్చులతో తన వార్డులో జాతీయ చిహ్నాన్ని ఏర్పాటు చేశారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన జాతీయ చిహ్నం వద్ద జాతీయ జెండాను ఎగురవేసి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ గాజుల భాస్కర్ మాట్లాడుతూ, భారతదేశ చిహ్నమైన మూడు సింహాల గుర్తును ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉండాలని ఒక చిన్న సంకల్పంతో సుమారు లక్ష రూపాయలు నా సొంత నిధులను వెచ్చించి జాతీయ చిహ్నాన్ని తీసుకువచ్చి ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ చిహ్నం వద్దనే జాతీయ జెండా ఎగరవేయడం జీవితంలో మరిచిపోలేని ఒక గొప్ప అనుభూతి ని కలిగించిందని ఆయన అన్నారు. నా వార్డు ప్రజల అభిమానం ఆశీస్సులతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టానని భారీ ఆశీస్సులు నాపై ఎల్లప్పుడూ ఉండాలని వార్డు సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ వారికి అందుబాటులో ఉండి సేవ చేయడమే తన లక్ష్యమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఒక మనిషి ధర్మంగా న్యాయంగా జీవించాలంటే ప్రతి రోజు ఈ ఈ చిహ్నం వారికి కనబడితే వారిలో జాతీయ భావం పెరుగుతుందని అందుకే ఈ జాతీయ చిహ్నాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. కాలనీ చౌరస్తాలో ఏర్పాటుచేసి స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రారంభించడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాలనీ పెద్దలు యువకులు మహిళలు పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మున్సిపల్ జవాన్‌కు సన్మానం

**కోరుట్ల, ఆగస్టు 15 (నినాదం న్యూస్):**
తమ వార్డు సూచి శుభ్రతతో ఉండడంలో కీలకపాత్ర పోషిస్తున్న కోరుట్ల మున్సిపల్ జవాన్ లంక రాజేషంకు సన్మానం. కోరుట్ల పట్టణంలోని తొమ్మిదో వార్డుకు చెందిన ఐలాపూర్ రోడ్డు



సంక్షేమ సంఘం సభ్యులు నిర్వహించిన78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలలో రాజేశంను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు మాట్లాడుతూ తమ వార్డులో ప్రతిరోజు పర్యవేక్షణ చేస్తూ ఎప్పటికప్పుడు నిల్వ ఉన్న చెత్తను తీసివేయిస్తూ, మురికి కాల్వలను శుభ్రం చేయిస్తూ రాజేశం నిబద్ధతతో విధులు నిర్వహిస్తున్నాడ న్నారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల రమేష్, మగ్రిపల్లి నవీన్, మేకల నారాయణ వార్డు సభ్యులు పాల్గొన్నారు

## స్వాతంత్ర దినోత్సవ 78వ వేడుకల్లో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ

**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 (నినాదం న్యూస్):**

గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం హనుమకొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వాతంత్ర్య సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం పునరంకితం కావాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 (నినాదం న్యూస్):**
స్వాతంత్ర్య 78వ దినోత్సవ వేడుకలని ప్రజా భవన్ (ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం )లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని జాతీయ జెండా ఎగురావేశారు, జాతీయ గీతాలాపన చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు పోతుల శ్రీమాన్, సయ్యద్ విజయ శ్రీ రజాలి, మాజీ కార్పొరేటర్లు ఏ నాగరాజు, కే మాధవరెడ్డి, నాయకులు బాబాభాయి, సయ్యద్ మాక్సూద్, రజాలి, కోన శ్రీకర్, ఎం పి ఆనంద్, బంక సంపత్ యాదవ్, నల్ల సత్యనారాయణ, రహీమున్నీసా బేగం, మేరీ, తోట రాజ్ కుమార్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర 78వ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ కార్పొరేటర్లు



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 (నినాదం న్యూస్):**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ 23 వ డివిజన్ కొత్త వాడ, గిర్మాజిపేట లోని అందుల ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో స్వతంత్ర 78 వ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 23వ డివిజన్ మాజీ కార్పొరేటర్లు ఎలగం లీలావతి, సత్యనారాయణ పాల్గొని జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో 23వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు దామెర రాజ్ కమల్, లక్క మొగిలి, శ్యామ్, బొల్లు సారంగపాణి, రావుల రాజీవ్, తిరుపతి, ఎం డి అక్బర్, సరిత, తుమ్మ కన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న స్థానిక కార్పొరేటర్

**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 (నినాదం న్యూస్):**

గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ 16వ డివిజన్ వ్యాప్తంగా జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో స్థానిక కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు పోరాడారని, ప్రజలందరూ కుల, మత జాతి, వర్గ బేధాలు లేకుండా కలసి మెలసి ఉండాలని నవ భారత నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మారం, జాన్ పాక, కీర్తినగర్,గరిబ్ నగర్ ల, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, వివిధ కుల సంఘాల పెద్దలు,గ్రామ పెద్దలు, మెప్మా ఆర్ పి లు, మహిళలు,యువకులు,విద్యార్థులు, వివిధ పార్టీ అనుబంధ కమిటీల అధ్యక్ష, కార్యదర్శులు,ఆశా కార్యకర్తలు,అంగన్ వాడి సిబ్బంది, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర 78వ దినోత్సవం జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 (నినాదం న్యూస్):**
వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రము లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే, మాజి ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన అమరుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ, రాష్ట , నియోజకవర్గ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ అంగోతు అరుణ, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా,బ్లాక్ మండల, గ్రామ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

- అందరూ త్యాగాల ఫలితం స్వాతంత్ర్యం
- జిల్లా ప్రజల జీవితాలలో వెలుగు నింపడమే
- నా లక్ష్యం: ఉత్తమ్ కుమార్ రెడ్డి





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 (నినాదం న్యూస్):**
పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర నీటిపారుదల ఆయకట్టు అభివృద్ధి ఆహారం పౌరసరపరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జిల్లా కేంద్రంలోని ఎస్పి కార్యాలయంలో కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే స్వాతంత్ర దినోత్సవమని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదల జీవితాలలో వెలుగులు నింపుతున్నాయని అన్నారు. దేశంలో ఎక్కడ లేనివిధంగా రైతులకు ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేయడం దేశ చరిత్రలోనే అద్భుత ఘట్టమని పేర్కొన్నారు. పౌరసరఫరాల శాఖ ద్వారా 3.224 లక్షల ఆహార భద్రత కార్డు ద్వార నెలకి 594 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. నీటిపారుదల ఆయకట్టు అభివృద్ధి శాఖ ద్వారా జిల్లాలో 519.77 కోట్లతో ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేయడం జరిగిందని 418 కోట్లతో నాగార్జునసాగర్ ఎడమ కాలువ పనులు ఆధునికరించామని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో జిల్లా పోలీసులు అనుక్షణం కృషి చేస్తూ ప్రజలకు మెరుగైన భద్రత రక్షణ కల్పించాలని గంజాయి నార్కోటిక్ పదార్థాలపై ఉక్కు పాదం మోపాలని సూచించారు. సూర్యాపేట జిల్లాను అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వర రావు, ఆర్డిఓ వేణుమాధవ్, జెడ్పి సీఈవో అప్పారావు, డిపిఓ యాదగిరి, డిడబ్ల్యూఓ నరసింహారావు ,డిటిడిఓ శంకర్, డిఈఓ అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఛాంబర్ అధ్యక్షులు బొమ్మినేని

**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 (నినాదం న్యూస్):**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ తూర్పు నియోజకవర్గం వరంగల్ లో ఎందరో అమరవీరుల ప్రాణ త్యాగాల ద్వారా లభించిన భారత స్వాతంత్రం మరెందరో మహా నాయకుల మార్గదర్శనములో అభివృద్ధి చెందుతూ ప్రపంచంలోనే మూడవ ఆర్థిక శక్తిగా నిలిచినదని, ఈ సందర్భంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవడం భారతీయులు అందరికీ ఆనందదాయకమని, ఈ శుభ సందర్భంమును పురస్కరించుకొని గురువారం ఉదయం గం. 8:45 ని.లకు వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కార్యాలయ భవన%శీ% పై జాతీయ పతాకమును వరంగల్ చాంబర్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి ఆవిష్కరించి,అమరుల త్యాగాలను మరొక మారు స్మరిస్తూ, హాజరైన సభ్యులందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమిష్టి కృషితో సాధించిన స్వాతంత్ర%శీ% ను ఎంతో నిష్టతో అభివృద్ధి పరుచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని అందుకు అందరూ ముఖ్య%శీ%గా యువత అన్ని రంగాలలో ముందుకు వచ్చి దేశాభివృద్ధికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చినారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఉపాధ్యక్షులు మొగిలి చంద్రమౌళి, గౌరవ ప్రధాన కార్యదర్శి మడూరి వేద ప్రకాష్, సంయుక్త కార్యదర్శి సాగర్ల శ్రీనివాస్, కోశాధికారి అల్లె సంపత్, చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు కటకం పెంటయ్య, కార్యవర్గ సభ్యులు



కైలాస హరినాథ్, సూదాటి రాజేశ్వరరావు, గాజుల సుమన్, గౌరిశెట్టి శ్రీనివాస్, కో ఆప్షన్ మెంబర్ రాయిశెట్టి సత్యనారాయణ, సలహాదారులు పుప్పాల యుగేందర్, వెల్ది చక్రధర్, అడ్తి సెక్షన్ అధ్యక్షులు ఎన్ రెడ్డి లింగారెడ్డి, కార్యదర్శి కంచ సంపత్, కాటన్ సెక్షన్ అధ్యక్షులు చింతలపల్లి వీరా రావు, చిల్లిస్ సెక్షన్ అధ్యక్షులు రాజేష్, డి కరాణి, ఎక్స్పోర్ట్ అండ్ ఇంపోర్ట్ సెక్షన్ ఉపాధ్యక్షులు దేవ రమేష్ బాబు, కార్యదర్శి గోపాల సత్యనారాయణ, కోల్డ్ స్టోరేజ్ సెక్షన్ అధ్యక్షులు కంభంపాటి శ్రీధర్, కార్యదర్శి గోనె సుదర్శన్ రెడ్డి, ఫ్రూట్ సెక్షన్ అధ్యక్షులు వెల్ది సాంబయ్య, కార్యదర్శి దొంగల చెన్నమల్లు యాదవ్, బారదాన్ సెక్షన్ కార్యదర్శి కోరే వెంకటస్వామి,ఛాంబర్ అనుబంధ సెక్షన్ల కార్యవర్గ సభ్యులు,గౌరవ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ జక్కుల

**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 (నినాదం న్యూస్):**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని పశ్చిమ నియోజకవర్గం కాజీపేట పట్టణం 62వ డివిజన్ లో పలు కాలనీ పెద్దల, పలు యూత్ సభ్యుల, మహిళ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన స్వతంత్ర దినోత్సవం వేడుకల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించిన స్థానిక కార్పొరేటర్ జక్కుల రమా రవీందర్ యాదవ్. జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ కి ఘనంగా సన్మానం చేసిన కాలనీ పెద్దలు, కాలనీవాసులు, స్థానికులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా కాజీపేట పట్టణ ప్రజలకు, 62వ డివిజన్ ప్రజలకు స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, స్వేచ్ఛ, సమానత్వం, రాజ్యాంగ స్ఫూర్తిని చాటుతోన్న ప్రజాప్రభుత్వం ప్రజాస్వామ్యం, స్వతంత్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయం సాధన కోసం ప్రతి ఒక్కరం పునరంకితం కావాలని ఆకాంక్షిస్తూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, మేధసంపతి లో భారతదేశాన్ని ప్రపంచానికి ఆదర్శంగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కంకణ బాదులవ్వాలని కోరుకుంటూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో సోమిడి గవర్నమెంట్ స్కూల్ డిపార్ట్మెంట్ సభ్యులు, భరత్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు, కాకతీయ యూత్ సభ్యులు, హిల్స్ కాలనీ నగర్ సభ్యులు, రెహ్మత్ నగర్ ఎస్సీ కాలనీ వాసులు, విష్ణుపురి కాలనీవాసులు, రెహ్మత్ నగర్ కాలనీవాసులు, వైయస్సార్ నగర్ కాలనీ వాసులు, మెప్మా సభ్యులు, మున్సిపాలిటీ డిపార్ట్మెంట్ సభ్యులు, బొంద్యాల్, కర్ణాకర్, శివరాం, రమేష్, యూత్ సభ్యులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల సేవలు చిరస్మరణీయం

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు15 నినాదం న్యూస్ :**
స్వాతంత్ర్య సమరయోధుల సేవలు చిరస్మరణీయం అని, వారి త్యాగాలతో ఏర్పడ్డ దేశంలో నేడు ప్రజలు ప్రశాంత జీవనం గడుపుతున్నారని, స్వయం పాలనలో మన దేశం ఎంతో అభివృద్ధి చెందిందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి శ్రీ కిరణ్ ఖరే అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి ఎస్పి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ జిల్లా ప్రజలకు , పోలిసు అధికారులు, సిబ్బందికి, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. మాతృ భూమి కోసం ఎందరో మహనీయులు తమ జీవితాలను త్యాగం చేశారని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం, వంటి జాతీయ పండుగలు మనం సమాజానికి ఏవిధంగా సేవచేయాలని మన విధులను గుర్తు చేస్తాయని అన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది నిజాయతీగా పూర్తి బాధ్యతతో పని చెయ్యాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే సామాన్యులకు న్యాయం చేయాలన్నారు. జిల్లాను డ్రగ్ ఫ్రీ మార్చేందుకు పనిచేయాలని, అభివృద్ధి జరగాలంటే భద్రత ముఖ్యమని, శాంతి భద్రతల పరిరక్షణ లో జిల్లా పోలిసులు సమర్థవంతంగా



పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, డిపిఓ ఎఓ వసిం ఫర్హాన, సూపరింటెడే%శీ%ట్ సతీష్, ఇన్స్పెక్టర్లు వసంత్ కుమార్ నరేష్ కుమార్, రత్నం, రామచంద్రరావు, మల్లేష్, పోలిసు అధికారులు, సిబ్బంది, డీపీఓ సిబ్బంది పాల్గొన్నారు.

## మరిపెడలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**డోర్నకల్ /మరిపెడ ఆగష్టు 15(నినాదం న్యూస్ ):**
మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మరిపెడ పిఎస్పిఎస్ కార్యాలయంలో డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్, మున్సిపాలిటీలో కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ సింధూర,ఎంపీడీవో కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్, మరిపెడ పోలీస్ స్టేషన్ లో సీఐ రాజ్ కుమార్ గౌడ్,ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో సైదులు జాతీయ జెండాను ఎగురవేశారు. దేశ స్వతంత్రం కోసం అమరులైన వీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బుచ్చిరెడ్డి,మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు,పిఏసిఎస్ చైర్మన్ యాదగిరి రెడ్డి,మాజీ ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు నాయక్,మాజీ జెడ్పిటిసి శారద రవీందర్ నాయక్,కాంగ్రెస్ జిల్లా నాయకులు వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి,బీఆర్ఎస్ జిల్లా నాయకులు మహేందర్ రెడ్డి,వార్డ్ కౌన్సిలర్లు, పిఏసిఎస్



డైరెక్టర్లు,మున్సిపల్ కమిషనర్,జిల్లా,మండల స్థాయి నాయకులు,ఎస్సై బోలగాని సతీష్, సెకండ్ ఎస్సై గంద్ర సంతోష్,పోలీస్ సిబ్బంది,ఉద్యోగులు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**కోదాడ, ఆగస్టు 15(నినాదం న్యూస్):**
అనంతగిరి మండల వ్యాప్తంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ హిమబిందు ,ఎంపీడీవో కార్యాలయంలో ఇంచార్జ్ ఎంపీడీవో సుష్మ ,పోలీస్ స్టేషన్లో ఎస్సై నవీన్ కుమార్, వ్యవసాయ కార్యాలయంలో ఏవో అందే సతీష్ జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి జెండా ఎగరవేశారు. వారి వెంట సీనియర్ నాయకులు , పాల్గొన్నారు.



## ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**మల్హర్ రావు, ఆగస్టు 15 (నినాదం న్యూస్):**
మల్హర్ రావు మండలంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రవికుమార్ ,మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్యాంసుందర్,కొయ్యూరు పోలీస్ స్టేషన్లో ఎస్ఐ వడ్లకొండ నరేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ రాజు మరియు అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో మరియు వివిధ రాజకీయ పార్టీలో కుల సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంచారు.

## కాకతీయ ప్రెస్ క్లబ్ లో ఘనంగా జిల్లా ఎస్పీ పి.ఆర్.ఓ తాళ్ల పెల్లి రామారావు జన్మదిన వేడుకలు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 నినాదం న్యూస్ :**
భూపాలపల్లి జిల్లా కేంద్రంలోనీ కాకతీయ ప్రెస్ క్లబ్ లో జిల్లా ఎస్పీ పి.ఆర్.ఓ తాళ్ల పెల్లి రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన జర్నలిస్టులు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఎడ్ల సంతోష్,జెల్ది రమేష్,మహమ్మద్ వలి,బండారి రాజు,సలుపాల తిరుపతి,ఆకుతోట ప్రవీణ్,వడ్లూరి సతీష్,బెల్లం తిరుపతి,రాచర్ల సుధాకర్,కొంకుల సాంబయ్య,బండ మోహన్,రాపర్తి పవన్,మేచినేని పూర్ణచంద్రరావు,కల్వచర్ల కృష్ణమూర్తి,కట్కూరి రమేష్,బత్తుల మల్లేశం,అడ్డగట్ల శీను తదితరులు పాల్గొన్నారు..

## మెడికల్ షాపులో తనిఖీలు నిర్వహించిన డ్రగ్స్ ఇన్స్పెక్టర్ ఉమారాణి



**డోర్నకల్ ఆగష్టు 15(నినాదం న్యూస్):**
మహబూబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలోని డ్రగ్స్ ఇన్స్పెక్టర్ ఉమారాణి పలు మెడికల్ షాపులలో తనిఖీలు నిర్వహించారు. విలేకరులు తనిఖీలపై డ్రగ్స్ ఇన్స్పెక్టర్ ను సమాచారం అడిగిన ఎలాంటి విషయాలను వెల్లడించలేదు. ప్రతి నెల సాధారణ తనిఖీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## మల్లయ్య మృతి సిపిఐకి తీరనిలోటు




**చింతపల్లి ,ఆగస్టు 15 (నినాదం న్యూస్):**
సి పి ఐ. నాయకులు సిద్దగొని మల్లయ్య మృతి బాధాకరమని సిపిఐ మండల కార్యదర్శి పోలె వెంకటయ్య అన్నారు. మండల పరిధిలోని చాకలిసేరిపల్లి గ్రామానికి చెందిన కమ్యూనిస్టు పార్టీ నాయకుడు సిద్ధగోని మల్లయ్యఅంత్యక్రియలలో గురువారం ఆయన పాల్గొని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కమిటీ సభ్యులు వింజమూరి నరసింహ, మల్లోజు శేఖరా చారి, సంభారి శంకర్, గ్యార పరశురాములు, ఐతపాక మల్లయ్య, కర్ణకంటి అండాలు, మాదగోని భారతమ్మ, మాదగోని యాదయ్య, ఇస్లావత్ పాప తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ



**చింతపల్లి ,ఆగస్టు 15 (నినాదం న్యూస్) :**
మండల కేంద్రానికి చెందిన ఆదర్శ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు మండలంలోని గడియ గౌరారం గ్రామానికి చెందిన ప్రముఖ పత్తి వ్యాపారి వరికుప్పల వెంకట్ రాములు, మమత, దంపతుల కుమారుడు రాహుల్, కుమార్తె హనీ శ్రీ ల జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు.అనంతరం ఆదర్శ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వృద్ధులు చిన్నారులకు ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే. జానీ, వి.రమేష్ ,ఎస్. కె.మున్నా, వి .శివ , చింటూ పాల్గొన్నారు

## ఉత్తమ సేవలకు ప్రశంసలు




**నూతనకల్ ఆగస్టు 15(నినాదం న్యూస్):**
స్వాతంత్ర దినోత్సవ 78వ వేడుకల సందర్భంగా గురువారం సూర్యాపేట జిల్లా ఐసిడిఎస్ సూపరింటేండెంట్ గుగులోతు హుస్సేనా ఉత్తమ సేవల పురస్కారం పొందారు. కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఇతర ప్రముఖుల చేతుల మీదుగా ప్రశాంతం అందుకున్నారు. ఈ పురస్కారం ఎంపిక చేసిన జిల్లా ఉన్నత అధికారులకు రాష్ట్ర ప్రభుత్వానికి సూపరింటెండెంట్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**చింతపల్లి, ఆగస్టు 15 ( నినాదం న్యూస్) :**
మండలంలోని వివిధ గ్రామాల్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ విజయ్ కుమార్, మండల ప్రజా పరిషత్ కార్యాలయం, మానవ వనరుల కార్యాలయాల వద్ద ఎంపీడీవో సుజాత, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై బీమనమోని యాదయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ శ్రీదేవి, రైతు వేదిక వద్ద మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రావణ కుమారి, ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు బాలకృష్ణారెడ్డి, స్త్రీ శక్తి భవనం వద్ద ఏపిఎం. విజయలక్ష్మి, విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఎ. ఇ.మురళీకృష్ణ, బాలికల హాస్టల్ వద్ద వార్డెన్ రుణా దేవి, ఆదర్శ పాఠశాల వద్ద ప్రిన్సిపాల్ రైస్ ఉన్నిసా బేగం, కస్తూర్బా పాఠశాల వద్ద స్పెషల్ ఆఫీసర్ వాసవి, ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ ధనరాజ్, పశు వైద్యశాల వద్ద డాక్టర్ జి జె పాల్, గ్రంథాలయం వద్ద బిక్షం, వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో రామచంద్ర యాదవ్, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద కమిటీ చైర్మన్ విగ్రహాల దైవాచారి, ప్రెస్ క్లబ్ ల వద్ద ఆయా క్లబ్బుల అధ్యక్షులు అలీ, పుప్పాల వెంకటేశ్వర్లు, తదితరులు త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

**-ఎమ్మెల్యే, బాలు నాయక్**



**చింతపల్లి, ఆగస్టు 15 (నినాదం న్యూస్) :**
క్రీడలు శారీరక వ్యాయామంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు.మండల కేంద్రంలోని ప్రముఖ రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు నల్ల రఘుమా రెడ్డికి చెందిన మైదానంలో స్థానిక ఎం సి సి. ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గురువారం నిర్వహించిన ముక్కోణపు ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ను ఆయన తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారుల కోసం క్రీడా మైదానాన్ని ఇప్పించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో క్రీడలను నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. క్రీడలను నిర్వహించడంలో ముఖ్యపాత్ర వహించిన ఎం సి సి. క్రికెట్ క్లబ్ సభ్యులను ఆయన అభినందించారు. ఈ క్రీడా నిర్వహణకు ప్రథమ బహుమతి కింద 10 వేల రూపాయలను లింగంపల్లి చంద్ర ప్రకాష్, విజేతలకు షీల్డ్ లను అందించడానికి స్థానిక మాజీ సర్పంచ్ కొమిరి శెట్టి వెంకటయ్య, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండి. జహంగీర్, గోవింద్ యాదగిరి, ఎండి .యూసుఫ్ బాబా, ఉప్పల యాదయ్య, వీరమల్ల యాదయ్య, ఎల్లంకి వికాస్,లు క్రీడల నిర్వహణకు విరాళాలు అందించడం పట్ల క్రీడా నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, కాసారపు శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ నల్లవెల్లి సదానందం, మాజీ ఉపసర్పంచ్ ఎస్ కే. సలీం పాషా, గోవింద్ రవి, మోర వెంకటరమణ, గోవిందు ప్రసాద్, కోటి,
తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 ( నినాదం న్యూస్):**



సూర్యాపేట పట్టణంలోని ఎస్వీ డిగ్రీ కళాశాలలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు . కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డా. వి .వెంకటేషులు జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. మహనీయుల త్యాగాలు మరువలేనివని విద్యార్థులు స్వాతంత్ర స్ఫూర్తిని అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం ఎన్ సి సి విద్యార్థులు పరేడ్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# జన హృదయ నేతకు జన నీరాజనం







- నియోజకవర్గంలో ఘనంగా వోడితల ప్రణవ్ జన్మదిన వేడుకలు
- అపర భద్రాద్రిలో ప్రత్యేక పూజలు చేసిన యువ నేత
- జమ్మికుంట శివాలయంలో అన్నదానం
- హుజురాబాద్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల రక్తదానం
- నియోజకవర్గంలో అంబరాన్నంటిన సంబరాలు

**జమ్మికుంట, ఆగస్టు 15 (నినాదం న్యూస్) :**
హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ యువనేత వోడితల ప్రణవ్ బాబు జన్మదిన వేడుకలు అభిమానులు ఆత్మీయులు కార్యకర్తలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వాతంత్ర దినోత్సవం నాడు నియోజకవర్గంలో రెండు పండుగలు జరిగాయి ఒకటి జాతీయ జెండా ఆవిష్కరణ చేసి స్వతంత్ర పోరాట యోధులను స్మరించు కొని జండా ఆవిష్కరణలు చేసి స్వీట్లు పంపిణీ చేయగా మరొకవైపు జనహృదయనేత యువకిశోరం ప్రణవ్ బాబు జన్మదిన వేడుకలను నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రతి మండల కేంద్రంలోని ప్రతి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి కేకులు కట్
చేసి మిఠాయిలు పంచిపెట్టి అభిమానులు అంగ రంగ వైభవంగా నిర్వహించారు. గురువారం ప్రణవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు అనంతరం ప్రణవ్ ను కాంగ్రెస్ నాయకులు పూలమాల తో సత్కరించి కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రణవ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

అపర భద్రాద్రిలో ప్రత్యేక పూజలు చేసిన ప్రణవ్.

అపర భద్రాద్రిలో పేరుగాంచిన సీతారామచంద్రస్వామి దేవస్థానంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్రాబాద్ ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంగిలే రామారావు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి సామల రాజారెడ్డి నాయకులు వంగ రామకృష్ణ బిసి నాయకులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున సంబరాలు చేశారు ఈ సందర్భంగా ప్రణవ్ బాబుకు ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించి ఆశీర్వదించారు.

జమ్మికుంట గాంధీ చౌక్ లో ఘనంగా ప్రణవ్ జన్మదిన వేడుకలు.

యువ నేత హుజురాబాద్ భవిష్యత్తు ఎమ్మెల్యే వోడితల ప్రణవ్ జన్మదిన వేడుకలు పట్టణం లోని గాంధీ చౌరస్తాలో వేలాదిమంది అభిమానుల మధ్య కాంగ్రెస్ పార్టీ నేతలు ఘనంగా ప్రణవ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.
చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి ప్రణవ్ ను గజమాల తో సత్కరించి ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన భారీ కేక్ ను ప్రణవ్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలోని శివాలయంలో ప్రణవ్ అన్నదానం నిర్వహించారు. అనంతరం పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజల అభిమానాన్ని మర్చిపో లేనని తనను మీ కుటుంబ సభ్యులలో ఒకరిగా గుర్తుంచుకో నాపై అభిమానంతో మీరు చేస్తున్న ఈ కార్యక్రమాలను జీవితాంతం గుర్తుంచు కుంటా నని మీ అభిమానానికి నేను కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ముందుగా ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నాను శ్రీ సీతారామచంద్రస్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖంగా ఉండాలని మీ అందరి సంతోషమే తన సంతోషమని అన్నారు. శివాలయంలో అన్నదానం చేసిన సందర్భంగా మాట్లాడుతూ అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు చేస్తున్న ఈ అన్నదాన కార్యక్రమం నిజంగా అద్భుతమని ఆయన కొనియాడారు. ఒకరోజు కాదు రెండు రోజులు కాదు ప్రతిరోజు అన్నదానం నిర్వహించడం అనేది గొప్ప విషయమని మీరు చేస్తున్న ఈ సేవకు ఆ శివుడి ఆశీస్సులు మీపై ఎల్లప్పుడూ ఉంటాయని భవిష్యత్తులో తప్పకుండా తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. తనపై ప్రేమతో రక్తదానం శిబిరం ఏర్పాటు చేసి రక్తదానం చేయడం నిజంగా గొప్ప విషయమని ఒక మనిషి ప్రాణాపాయ స్థితిలో ఉంటే అవసర మయ్యేది రక్తమే అని అలాంటి రక్తాన్ని తన జన్మదినం సందర్భంగా ఇచ్చిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మీకు అండగా నేను ఉంటానని మీరు నాపై ప్రేమను కూడా ఇలాగే ఉండేలా చూడమని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు ప్రణవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సొల్లు బాబు మండలాధ్యక్షుడు కొల్లూరి కిరణ్ మహిళా అధ్యక్షురాలు వేముల పుష్పలత సోషల్ మీడియా కన్వీనర్ మిడిదొడ్డి నవీన్ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్, జమ్మికుంట పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ గూడెపు సారంగపాణి మొలుగూరి సదయ్య మండల అధ్యక్షుడు పుల్లూరి సదానందం మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి నాయకులు జిల్లా నాయకులు సాయిని రవి మహమ్మద్ సజ్జు ఎర్ర సతీష్ రెడ్డి పథకాల అనిల్ కౌన్సిలర్లు పొన్నగంటి మల్లయ్య రావికంటి రాజు శ్రీపతి నరేష్ గౌడ్ దిడ్డి రాము బొంగోని వీరన్న గౌడ్ దేశిని సదానందం బిక్షపతి స్వరూప శ్రీహరి పోనగంటి సారంగం పొనగంటి రామ్మూర్తి కుతాడి రాజయ్య నాయకులు పాతకాల అనిల్ దొడ్డ శ్రీకాంత్ నవీన్ అజయ్ సలీం ముద్దమల్ల రవి శ్రీనివాస్ చిన్నింటి నాగేంద్ర మానుపాటి సూర్య సామాజికవేత్త సాబీర్ అలీ పర్లపెల్లి నాగరాజు చిన్నాల శ్రీకాంత్ యాదవ్ వినయ్ రాచపల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## నవతెలంగాణ పుస్తక ప్రదర్శనశాల ప్రారంభించిన ఎమ్మెల్యే

**కోదాడ, ఆగస్టు 15(నినాదం న్యూస్):**
పట్టణంలో పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన నవతెలంగాణ పుస్తక ప్రదర్శనశాలను ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పబ్లిక్ క్లబ్ చైర్మన్ పట్టాభి రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో ఇప్పటివరకు ఓపెన్ డ్రైనేజ్ సిస్టం ఉన్నది. దీనివల్ల అనేక ఇబ్బందులు పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్నారు. త్వరలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం ఏర్పాటు మంత్రి ఉత్తంకమార్ రెడ్డి సహకారంతో చేయబోతున్నట్లు ఆమె తెలిపారు. వైద్య రంగంలో కూడా కోదాడ పట్టణాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. హైదరాబాద్ టు విజయవాడ బుల్లెట్ ట్రైన్ ఏర్పాటుకు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కృషి చేస్తున్నట్టు తెలిపారు. అన్ని గ్రామాలలో సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మాణాల కోసం నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.నవతెలంగాణ పత్రిక తొమ్మిదవ వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. పుస్తక ప్రదర్శనశాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి అని ఆమె కోరారు. అన్ని పుస్తకాలను పరిశీలించారు.అనంతరం నవతెలంగాణ పుస్తక ప్రదర్శనశాల జిల్లా బ్రాంచ్ ఇంచార్జ్ గద్దపాటి రఘువరన్, నవతెలంగాణ యాడ్స్ ఇన్చార్జ్ పురుషోత్తం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి పుస్తకాన్ని బహుకరించారు.పబ్లిక్ క్లబ్ కమిటీ వారు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని ఘనంగా సన్మానించారు. ముందుగా పబ్లిక్ క్లబ్ ఆడిటోరియం



ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జుట్టుకొండ బసవయ్య, సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ముత్యాలు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి రాంబాబు,పబ్లిక్ క్లబ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగేశ్వరరావు, నాగిరెడ్డి, ప్రముఖ న్యాయవాది పబ్లిక్ క్లబ్ మాజీ అధ్యక్షులు మేకల వెంకట్రావు,బాలసాహితీవేత్త పుప్పాల కృష్ణమూర్తి, పబ్లిక్ క్లబ్ సభ్యులు రాధాకృష్ణ, భద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను బంధిస్తున్న.. ప్రభుత్వం

**నూతనకల్ ఆగస్టు 15 (నినాదం న్యూస్):**



సీతారామ ప్రాజెక్టు నీరుని భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాద్ జిల్లాల ఏజెన్సీ ప్రాంతానికి మళ్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నిరసన తెలియజేసినందుకు ప్రజలపై, వారి నాయకత్వం వహిస్తున్న సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు తుపాకుల నాగేశ్వర రావు పై జరిపిన పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో అన్నారు. ముఖ్యమంత్రి, ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులు వచ్చిన సందర్భంగా ఈ రెండు జిల్లాల ఏజెన్సీ ప్రజల తరఫున ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు తెలిపిన నిరసన కార్యక్రమంపై ఇల్లందు పోలీసులు ఉక్కుపాదం మోపడాన్ని ఖండిస్తున్నాం అన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలి

**చింతపల్లి, ఆగస్టు 15 (నినాదం న్యూస్) :** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి భారతీయ పౌరుడు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సర్దార్ పబ్లిక్ రైట్స్ ఫోరం ఇన్చార్జ్ బావుండ్లపల్లి చెన్నయ్య అన్నారు. మండలంలోని వీటి నగర్ లో ఉన్న ఈ ఎల్. ఆల్ఫా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కార్యాలయం వద్ద గురువారం ఆయన జాతీయ పతాకాన్ని ఎగరవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో వీరుల త్యాగాల ఫలితంగా ఫలించిన స్వాతంత్ర భారతదేశంలో అన్ని వర్గాల ప్రజలకు స్వేచ్ఛ సమానత్వం లభించాలంటే ఆర్థికపరమైన సమానత్వంతోనే సాధ్యమని అన్నారు.స్వశక్తి తో అభివృద్ధి చెందిన ఈ ఎల్ ఆల్ఫా యాజమాన్యంకురుమేటి రామకృష్ణ నిరుద్యోగ నిర్మూలనకు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. సమాజంలో అట్టడుగు వర్గాలకు చేయూతనివ్వాలని కంపెనీ యాజమాన్యాన్ని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వింజమూరు కృష్ణ మాదిగ, నల్ల సైదులు, ఆల్ఫా కంపెనీ మేనేజర్ తంగళ్ళ కృష్ణ , దుర్గేష్ , రవి , రాజేష్ , సరిత , దామర రామకృష్ణ , రాజేష్ , అయోధ్య , మహేష్ , అరుణ, కొంగల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



## రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయం



**చింతపల్లి, ఆగస్టు 15 (నినాదం న్యూస్):**
రైతుల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం కృషి చేస్తుందని పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య అన్నారు.మండల కేంద్రంలోని గడియ గౌరారం పిఎసిఎస్ కార్యాలయం వద్ద గురువారం ఆయన స్వాతంత్ర దనోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని అన్నారు. రెండు లక్షల మేర రుణాలను మాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సి ఇ ఓ. రాజశేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ నల్ల సుధాకర్ రెడ్డి, డైరెక్టర్లు ఎస్. రామరాజు , బి.లక్ష్మయ్య, ఎస్.లక్ష్మమ్మ, ఈ . మల్లేష్, ఆర్. మధు, టి .పాపయ్య, వి. శ్రీను ,లతో పాటు మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, మాజీ ఎంపిటిసి.సదానందం , మాజీ కోఆప్షన్ సభ్యులు ఎం డి . జహంగీర్ , ఎం డి.రియాజ్ పాషా, వార్డ్ సభ్యులు ఎం డి.సిద్దక్ బాబా,మాజీ ఉప సర్పంచ్ సలీం ,గోవిందు యాదగిరి, గోవిందు రవి , రైతులు ,కార్యాలయ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు

## జగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్నారులకు బ్యాగుల పంపిణీ

**చింతపల్లి, ఆగస్టు 15 ( నినాదం న్యూస్) :**
మండలంలోని హోమంతాలపల్లి గ్రామంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు హైదరాబాదులోని జగతి ఫౌండేషన్ చైర్మన్ దుర్గా కళ్యాణి, రామ్ చందర్ లు గురువారం చిన్నారులకు బ్యాగులను పంపిణీ చేశారు. పాఠశాలలో జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దూపాటి రమేష్ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు విద్య పట్ల ఆసక్తి కలిగించడానికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రోత్సాహక బహుమతులను అందించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో లలిత రెడ్డి , పూర్ణచంద్ర రెడ్డి , అశోక్ రెడ్డి , పాఠశాల ఉపాధ్యాయులు నాగరాజు, ప్రేమలత, జయశ్రీ, అంగన్వాడీ ఉపాద్యాయులు ఎం. జయమ్మ, పద్మావతి, బహుమతుల దాత కవిత , గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్డీవో సార్ ఏంటిది

**-జాతీయ గీతాలాపన ఆపి మరి ఫోన్ చూస్తున్న ఆర్డీవో**

**కోదాడ,ఆగస్టు 15(నినాదం న్యూస్):**



కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండాను ఎమ్మెల్యే ఎన్.పద్మావతిరెడ్డి ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపిస్తుండగా...స్థానిక ఆర్డీవో సూర్యనారాయణ కు ఫోన్ రావడంతో జాతీయ గీతాన్ని మధ్యలో ఆపేసి ఫోన్ చూస్తున్న ఆర్డీఓ. దీనిని గమనించిన పలువురు.జాతీయ గీతం వస్తుంటే ఎంతటి వారైనా ఆగి జాతీయగీతం ఆలపిస్తారు కానీ కోదాడ ఆర్డీవో ఎమ్మెల్యే పక్కన ఉండగానే ఫోన్ చూడటం ఏంటని ప్రశ్నిస్తున్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న రైటర్ శేఖర్

**తుంగతుర్తి,ఆగస్టు 15(నినాదం న్యూస్):**
నాగారం మండల కేంద్రంలోనీ పోలీస్ స్టేషన్లో రైటర్ గా విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ శేఖర్ గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ ల చేతుల మీదుగా ఉత్తమ అవార్డును ప్రశంసా పత్రమును అందుకున్నారు.విధి నిర్వహణలో భాగంగా ప్రజలకు ఉత్తమ సేవలు అందించినందుకు ప్రభుత్వం గుర్తించి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డులను అందజేస్తారనీ నాగారం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ ఉత్తమ అవార్డును అందుకోవడం గర్వించదగ్గ విషయమని ఎస్సై ఎం ఐలయ్య తెలిపారు.



# జమ్మికుంటలో రెప రెపలాడిన మువ్వన్నెల జెండా

- ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరించిన అధికారులు



**జమ్మికుంట, ఆగస్టు 15 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో 78 వ స్వాతంత్ర వేడుకలను అధికారులు ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో పట్టణ సీఐ వరగంటి రవి జెండా ఆవిష్కరణ చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అవుతుందని రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉంటుందని చట్టాన్ని గౌరవిస్తూ సమాజంలో జీవించాలని ప్రజలకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా పోలీసులు అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై టి వివేక్ పలువురు పోలీస్ సిబ్బంది హెూంగార్డులు ఉన్నారు.

**తహసిల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన ఎమ్మార్వో.**

పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో రమేష్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 78 సంవత్సరాల భారత స్వాతంత్ర దినోత్సవం లో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని రాబోయే రోజుల్లో కూడా వచ్చిన స్వాతంత్రాన్ని గౌరవిస్తూ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మండలంలోని ప్రజలందరికీ కూడా రెవెన్యూ శాఖ తరపున స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ శ్రీనివాస్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ సీనియర్ అసిస్టెంట్ అనిల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఎంపీడీవో కార్యాలయంలో జెండా వందనం చేసిన ఎంపీడీవో భీమేష్.**

జమ్మికుంట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో భీమేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రజలకు ప్రజాపాలన అందిస్తున్నారని ప్రజలందరికీ కూడా మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తరపున స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నామని మీకు అందుబాటులో మా సిబ్బంది ఎప్పుడూ ఉంటారని సమస్య ఏదైనా మా దృష్టికి వస్తే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు కార్యదర్శి సిబ్బంది తదితరులు ఉన్నారు.

**మున్సిపల్ ఆఫీసులో జెండా ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్.**

జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ జెండాకు వందనం చేసి కార్యాలయ సిబ్బందికి కౌన్సిలర్ల కు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్ మేనేజర్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీధర్ సానిటరీ ఇన్స్పెక్టర్ బోళ్ల సదానందం కార్యాలయ సిబ్బందితోపాటు పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## నీట్‌లో మెరిసిన వెంకట సూర్య తేజ

### -సూర్య తేజ ను అభినందించిన పట్టణ సీఐ వరగంటి రవి



**జమ్మికుంట, ఆగస్టు 15 (నినాదం న్యూస్) :**
ఇటీవల ప్రకటించిన నీట్ ఫలితాలలో జమ్మికుంట పట్టణానికి చెందిన గూడూరి వెంకట సూర్య తేజ స్టేట్ 9వ ర్యాంకు సాధించగా గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో పట్టణ సీఐ వర గంటి రవి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తండ్రి నాగేందర్ పట్టణంలో వెంకట సూర్య ఎలక్ట్రానిక్ షాపును నడుపుకుంటూ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి చదివించడం ఎంతో అభినందనీయమన్నారు. వెంకట సూర్య తేజ నీ ట్ ఫలితాలలో జాతీయ స్థాయిలో 418 ర్యాంక్, ఓబీసీ కేటగిరిలో జాతీయస్థాయిలో 117 వ ర్యాంకు సాధించడం, 720 మార్కులకు 706 మార్కులు సాధించడం అనేది ఈ ప్రాంతానికి గర్వకారణమని ఆయన తెలిపారు. ఇలాంటి విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకొని ప్రణాళిక బద్ధంగా చదివి తమ లక్ష్యాన్ని చేరుకోవాలని విద్యార్థులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వివేక్, ఏ బూసి శ్రీనివాస్, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు

## ఐఎంఏ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ



**జమ్మికుంట, ఆగస్టు 15 (నినాదం న్యూస్) :**
ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హుజురాబాద్ జమ్మికుంట బ్రాంచ్ ఆధ్వర్యంలో గురువారం జమ్మికుంట పట్టణంలో జాతీయ జెండా ను ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ అంకం సుధాకర్ ఆవిష్కరించారు. పట్టణంలోని లోటస్ డయాగ్నొస్టిక్ సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన జాతీయ పతాకాన్ని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ అంకం సుధాకర్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఉడుగుల సురేష్ మాట్లాడుతూ, భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అవుతుందని ఎంతోమంది పోరాట యోధుల ప్రాణాల బలిదానం తో భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందని వచ్చిన స్వాతంత్రాన్ని మనం కాపాడుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని వారు అన్నారు. మహాత్మ గాంధీ చూపిన మార్గంలో మనమందరం కూడా నడవాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని గౌరవించాలని వారు సూచించారు. నేటి యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి ఆరోగ్యాలను ఖరాబు చేసుకుంటున్నారని యువత దేశానికి దిక్సూచి ఇలా తయారవ్వాలి కానీ చెడు అలవాట్లకు బానిసలై ఆరోగ్యంతో పాటు కుటుంబాన్ని కూడా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు అన్నారు. భవిష్యత్తులో కొత్త కొత్త వ్యాధులు పుట్టుకొస్తున్నాయి వాటి నుండి మనం జాగ్రత్తగా ఉండాలంటే ముందస్తుగా సరైన ఆహారపు అలవాట్లను అలవర్చుకొవాలని ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని వారు తెలిపారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గతంలో ఎన్నో ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించామని భవిష్యత్తులో మరిన్ని ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించి పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించడంతోపాటు ఉచితంగా మందులు కూడా అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు డాక్టర్ ముక్క రాజేశ్వరయ్య డాక్టర్ వి సత్యం సావిత్రి డాక్టర్ ముక్క రాము డాక్టర్ వి శ్రీనివాస్ వాణి రావికంటి మురళి సింధు డాక్టర్ ఉడుగుల అనిత డాక్టర్ ముషం సురేష్ ప్రణీత డాక్టర్ దేవేందర్ ఆమని డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి ప్రశాంతి డాక్టర్ తిరుపతి స్వర్ణలత డాక్టర్ సురంజన్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## గార్డియన్ స్కూల్లో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు




**జమ్మికుంట, ఆగస్టు 15 (నినాదం న్యూస్) :**
78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని గురువారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి లో సాహితీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గార్డియన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలందరూ స్వతంత్ర పోరాట వీరుల వేషధారణ ధరించి, ఫ్లాగ్ మార్చ్ చేస్తూ స్వతంత్ర పోరాటంలో చేసిన వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా సాహితి ఫౌండేషన్ చైర్మన్ రాముల కుమార్ జెండా ఆవిష్కరణ చేసి పిల్లలను ఉద్దేశించి స్వతంత్ర ఉద్యమ నాయకుల త్యాగాలను దేశం కోసం వారు చేసిన కృషిని బ్రిటిష్ వారి చెంత నుండి దేశాన్ని విడిపించడానికి వారు పడ్డ కష్టాన్ని పిల్లలకు తెలియజేసి రానున్న కాలంలో భారత దేశ స్వతంత్ర స్ఫూర్తిని కొనసాగించాలని మనమంతా బావి భారత పౌరులుగా ఎదిగి భారతదేశ కీర్తిని ప్రపంచవ్యాప్తంగా చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ అంకుష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ స్కూల్‌లో స్ఫూర్తిదాయకంగా పంద్రాగష్టు వేడుకలు



**కరీంనగర్, ఆగస్టు 15(నినాదం న్యూస్ )**
భారతదేశ స్వాతంత్ర్యం చాలా చారిత్రాత్మకమైనదని స్ఫూర్తిదా యకమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి. నరేందర్‌రెడ్డి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠ శాలలో ఆల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్, అల్ఫోర్స్ బాలికల జూనియర్ కళాశాల అల్ఫోర్స్ బాలికల ఎ.సి జూని యర్ కళా శాల వారు సంయు క్తంగా దేశ భక్తిని పెంపొందించే విధంగా వేడుకగా నిర్వహిం చినటువంటి ఆల్ఫోర్స్ స్వాతంత్ర్య దినోత్సవాలకు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు జాతీయ నాయకుల,చిత్రపటాలకు ఘనంగా పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నేడు ప్రతి ఒక్కరు దేశంలో ఉన్నతమైన స్థితిలో ఉన్నారని భద్రంగా జీవనాన్ని కొనసాగిస్తున్నారని తెలియజేస్తూ ప్రతి ఒక్కరు దేశభక్తిని చాటి జాతీయ నాయకుల అడుగుజాడల్లో పయనించి వారు తెలిపిన నిభందనలను పాటించి ఖ్యాతిని గడించాలని కోరారు. నేడు భారతదేశం అగ్రవర్న దేశాలకు ధీటుగా సంచలనాత్మకంగా అభివృద్ధి సాధిస్తు ముందజంలో నిలవడం భారతీయులందరికి ఎంతో గర్వించదగ్గ విషయమని చెప్పారు. నేడు భారతదేశం సాంకేతిక రంగంలో చారిత్రాక విప్లవాలను సాధిస్తు ఆవిష్కరనలకు నాంది పలుకడం చాలా గొప్ప విషయమని చెప్పారు. ఇటీవల కాలంలో భారత్ సాంకేతిక రంగంలో అనేక మార్పులు తీసుకరావడమే కాకుండా అందరికి అందుబాటులో ఉండే విధంగా సాంకేతిక రంగాన్ని మారుస్తున్నారని చెప్పారు.

## భారత జాతికి బ్రిటీష్ కబంద హస్తల నుంచి
# విముక్తి చేసి, దేశాన్ని నిర్మించింది కాంగ్రెస్ పార్టీ

- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు



**కోరుట్ల, ఆగస్టు15 (నినాదం న్యూస్):**
కోరుట్ల నియోజకవర్గ కేంద్రంలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు కొత్త బస్టాండ్ వద్ద జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ 1857 సిపాయిల తిరుగుబాటు సందర్భంలో వీరోచితంగా పోరాడిన ఝాన్సీలక్ష్మీబాయి మొదలు కొని వేలాది మంది స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలర్పించి స్వాతంత్ర్య జ్యోతిని వెలిగించారన్నారు. స్వాతంత్ర్యం నా జన్మహక్కని చాటిన లోకమాన్య బాల గంగాధర్ తిలక్, శాంతి అహింసలతో స్వాతంత్ర్య పోరాటాన్ని శిఖరాగ్రానికి చేర్చిన మహాత్మాగాంధీ, ఆజాద్ హింద్ ఫౌజ్ ను నడిపి సమరసేనానిగా నిలిచిన సుభాష్ చంద్రబోస్, చిరునవ్వుతో ఉరికంబమెక్కిన ధీరోదాత్తుడు భగత్ సింగ్ వంటి ఎందరో మహనీయుల త్యాగఫలం నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలోనూ నవభారత నిర్మాణంలోనూ మహెూన్నతమైన పాత్ర పోషించిన తొలిప్రధాని జవహర్ లాల్ నెహ్రూ, తొలి హెూంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్, మహెూన్నత తాత్వికుడు సంస్కర్త భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వంటి మహనుభావుల సేవలు చిరస్మరణీయాలని జువ్వాడి నర్సింగరావు అన్నారు. ప్రజా సంక్షేమం ప్రభుత్వాల ప్రధాన బాధ్యత కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి బాధ్యతను సరిగా నిర్వర్తించకపోగా పేదలకు అందించే సంక్షేమ పథకాలకు ఉచితాలు అనే పేరును తగిలించి అవమానించడం గర్హనీయమని అన్నారు. భారతదేశ సహజీవన సౌభ్రాతృత్వ విలువల పరిరక్షణ కోసం మనం మరొక్కసారి ప్రతినబూనుదమని, స్వాతంత్ర్య ఉద్యమ ఆశయాలను కాపాడుకోవడం కోసం కలిసికట్టుగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో ముందుకు పోదామని ఆశాభావం వ్యక్తం చేశారు. కొందరు మత చిచ్చురేపుతు, శాంతి సామరస్య వాతావరణాన్ని దెబ్బతీయాలనీ తద్వారా అభివృద్ధిని ఆటంకపరచాలనీ విచ్ఛిన్నకర శక్తులు ప్రయత్నిస్తున్నాయాన్నారు. దీన్ని మేధావి లోకం యువకులు విద్యార్థులు ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండి ఈ శక్తుల కుట్రలను తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణారావులు పట్టణంలోని పలు ప్రధాన కూడళ్ళు వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెనే హాస్పిటల్ సేవలకు ప్రత్యేక ప్రశంసలు



**కరీంనగర్, ఆగస్టు 15(నినాదం న్యూస్ ):**
గ్రామీణ ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం ద్వారా అర్హులైన పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించినందుకు గాను నేడు సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో రెనే హాస్పిటల్ చైర్మన్ ప్రో.డా. బంగారి స్వామి మేనేజింగ్ డైరెక్టర్ డా.రజనీ ప్రియదర్శిని ప్రశంసా పత్రాలు తెలంగాణా రాష్ట్ర చీఫ్ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జిల్లా ఎస్. పి. అఖిల్ మహజన్ నుండి హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా రవీంద్రా చారి జనరల్ మేనేజర్ అరవింద్ రావులు తీసుకున్నారు. ఈ సందర్భంగా రెనే హాస్పిటల్ చైర్మన్ ప్రోడా.బంగారి స్వామి మాట్లాడుతూ, ఈ ప్రత్యేక ప్రశంసలు అందుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని ఇలాంటి ప్రశంసలు అందుకోవడం ద్వారా మా భాధ్యత ఇంకా పెరిగిందని, అర్హులైన పేదలకు అందుబాటులో అసమాన వైద్యం అందించడమే మా ప్రాథమిక లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమానికి మమ్మల్ని గుర్తించి ఎంపిక చేసిన అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలకు కరెంట్ మోటర్ వితరణ

- విద్యార్థుల సౌలభ్యం కోసమే వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు
- మురికి పూర్ణిమను అభినందించిన ఉపాధ్యాయులు



**జమ్మికుంట, ఆగస్టు 15 (నినాదం న్యూస్):**
పేద విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందించినప్పుడు వారు చక్కని విద్యను అభ్యసించి భావి భారత పౌరులుగా ఎదుగుతారని, జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలకు మెరుగైన సౌకర్యాల కొరకు జమ్మికుంట వాసవి వనిత క్లబ్ ద్వారా శక్తి మేరకు సహాయ సహకారాలు అందిస్తున్నామని వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మురికి పూర్ణిమ పూర్ణిమ తెలిపారు. 78 వస్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మురికి పూర్ణిమ కార్యదర్శి వ్యాంసాని భాగ్యలక్ష్మి , తంగళ్ళపల్లి రాజ భాస్కర్ పూర్వ అధ్యక్షులు గౌరీశెట్టి అపర్ణ ఆధ్వర్యంలో కొత్తపల్లి లోని ప్రభుత్వ పాఠశాలకు విద్యుత్ మోటార్ ను వారు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఓసారి పాఠశాలలను సందర్శించినప్పుడు విద్యార్థులు తాగునీటికి పరిశుభ్రత కొరకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని కళ్లారా చూసిన వాసవి వనిత క్లబ్ సభ్యులు ఒక మోటరును పాఠశాలకు అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఆ హామీ మేరకు గురువారం జమ్మికుంట వాసవి వనిత క్లబ్ వారు ఈ పాఠశాల విద్యార్థుల కొరకు ఒక కరెంటు మోటరును వితరణగా ఇవ్వడం జరిగినది. విద్యార్థుల అవస్థలను చూసిన జమ్మికుంట వనిత వాసవి క్లబ్ సభ్యులు ఈ పాఠశాలకు మోటర్ ను ఇచ్చి ఆదుకున్నందుకుగాను వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జరీనా అంజుమ్ కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న కాలంలో మీ క్లబ్ తరఫున మా పాఠశాలకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలని కోరినారు. ఈరోజు పాఠశాలలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలను ప్రదర్శించగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు పుర ప్రముఖులు విద్యార్థులకు చక్కటి సందేశాలు అందించారు. ఈ కార్యక్రమంలో వాసవి వంట క్లబ్ సభ్యులు జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ దేశమే స్వప్న కోటి కౌన్సిలర్ బొద్దుల అరుణ రవీందర్ ఉపాధ్యాయులు రాజేందర్, రమేష్, ఐలయ్య స్వామి అవినాష్,స్రవంతి, రేణుక విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పారమితలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**కరీంనగర్, ఆగస్టు 15(నినాదం న్యూస్):**
పారమిత విద్యాసంస్థలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు,స్థానిక నగరంలోని పారమిత విద్యాసంస్థలు,ఎక్స్ ప్లోరికా లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాఇ.ప్రసాదరావు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా విద్యార్థులు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. విద్యార్థులచే నిర్వహించబడిన మార్చ్ ఫాస్ట్ చూపరులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా ఇ.ప్రసాదరావు సందర్భంగా విద్యార్థులకు, తల్లితండ్రులకు ఉపాధ్యాయులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనుకర్ రావు, వినోద్ రావు, రాకేశ్, వియుయం.ప్రసాద్, రమణ,హనుమంత రావు, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత,శర్మిష్ఠ, శ్రీకర్, సమన్వయకర్తలు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రూ.2లక్షలు రైతులకు రుణమాఫీ చేసి మా ప్రభుత్వం చరిత్ర సృష్టించింది

- స్వాతంత్ర్య సాధనకు పోరాడిన త్యాగధనుల అందరికీ జోహార్లు
- రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది
- రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత పకడ్బందీగా అమలు చేస్తాం
- నిరుపేదలు ప్రతి ఒక్కరికి సొంత ఇంటి కల నిజం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.
- శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి





**కరీంనగర్, ఆగస్టు 15(నినాదం న్యూస్ ):**
భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా ప్రజలకు, స్వాతంత్ర్య సమరయోధులకు, ప్రజాప్రతినిధులకు, విద్యార్థిని, విద్యార్థులకు, జర్నలిస్టులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నాను. నేడు దేశమంతటా ఆనందోత్సాహాలతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నాం. భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్ర ఎంతో విశిష్టమైనది. మన జాతిపిత మహాత్మా గాంధీ, లాలా లజపతిరాయ్, బిపిన్ చంద్రపాల్, బాలగంగాధర్ తిలక్, భగత్ సింగ్, పండిట్ జవహర్ లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, సర్దార్ వల్లభాయ్ పటేల్, లాల్ బహదూర్ శాస్త్రి, గోపాల కృష్ణ గోఖలే, మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ లాంటి ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగా మన దేశానికి స్వాతంత్ర్యం లభించిందని రాష్ట్ర ఐటీ శాసన సభ వ్యవరాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. కరీంనగర్ పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో 78వ స్వాతంత్ర వేడుకలలో ప్రజలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ, స్వాతంత్ర్య సాధన కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన ఎందరో స్వాతంత్ర్య సమరయోధులను, త్యాగమూర్తులను, రాజ్యాంగ నిర్మాతలను ఈ సందర్భంగా స్మరించుకుందాం. వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను దేశవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటు న్నాం. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమ స్యల పరిష్కారంలో ముందుం ది. ప్రజలకు ఇచ్చిన ప్రజా ప్రభుత్వం గ్దానాల మేరకు అభయహస్తం హామీలను ఒక్కొక్కటిగా అధికారంలోకి వచ్చిన 48 గంటల నుంచే అ మలు చేయడం ప్రారంభిం చింది. రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. మహిళలు పైసా ఖర్చు లేకుండా రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే సౌలభ్యం ఈ పథకం ద్వారా లభిస్తోంది. కరీంనగర్ జిల్లాలో ఇప్పటివరకు 1,82,06,742 మంది మహిళలు ఈ ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. దీని ద్వారా మహిళలకు 7,268.32 రూపాయల లబ్ధి చేకూరింది. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత పకడ్బందీగా అమలు చేయడంతో పాటు, ఈ పథకం కింద పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించాలనే లక్ష్యంతో, రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచి అమలు చేస్తున్నాం. ఈ పథకం వల్ల కరీంనగర్ జిల్లాలో12,969 మంది పేదలు చికిత్సలు పొందగలిగారు. మాతా, శిశు ఆరోగ్య కేంద్రాల ద్వారా ఏప్రిల్ 2024 నుండి జూలై 31, 2024 వరకు 687 సాధారణ కాన్పులు, 1595 శస్త్ర చికిత్స కాన్పులను విజయవంతంగా నిర్వహించడం జరిగింది నిరుపేదలు ప్రతి ఒక్కరికి సొంత ఇంటి కల నిజం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందిరమ్మ పథకం కింద ఈ ఒక్క సంవత్సరంలోనే 4 లక్షల 50 వేల గృహాలు నిర్మించ తలపెట్టాం. ప్రతి నియోజకవర్గంలో 3,500 గృహాలు నిర్మించడం జరుగుతుంది.నానాటికీ పెరుగు తున్న ధరల ప్రభావం పేదప్రజలపై పడరాదన్న సంకల్పంతో మహాలక్ష్మి పథకం కింద కేవలం 500 రూపాయలకే వంట గ్యాస్ సరఫరా చేసే కార్యక్రమాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోంది గృహ జ్యోతి కార్యక్రమం కింద 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తోంది. కరీంనగర్ జిల్లాలో ఇప్పటి వరకు 1,39,329 జీరో బిల్లులు జారీ చేయడం జరిగింది. దేశంలో ఎన్నడూ జరగని రీతిలో, ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రూపాయల వరకు రైతుల రుణమాఫీచేసి రాష్ట్ర ప్రభుత్వం చరిత్ర సృష్టించింది. రెండు లక్షల రూపాయల వరకు ఏకకాలంలో రుణం మాఫీ చేయడంతో రాష్ట్రంలోని రైతాంగం నేడు పండుగ జరుపు కుంటుందన్నారు.

## త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన అడిషనల్ డిసిపి

### రామగుండము కమిషనరేట్ ప్రజలకు 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన అడిషనల్ డీసీపీ



**గోదావరిఖని ఆగస్టు 15 (నినాదం న్యూస్):** రామగుండము కమిషనరేట్ కార్యాలయంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా సాయుధ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గౌరవ వందనాన్ని పతాకానికి అందిస్తూ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ అడ్మిన్ మాట్లాడుతూ రామగుండం కమీషనరేట్ ప్రజలకు పోలీస్ అధికారులకు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే భారతదేశ మంతటా ఈరోజు ఆనందంగా జరుపుకుంటున్న స్వాతంత్ర్య దినోత్సవానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని బారత దేశపు ప్రజలకు ఒక అందమైన ప్రశాంతమైన జీవితాన్ని ఇవ్వడానికి ఎంతో మంది త్యాగధనుల పుణ్యఫలం స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణత్యాగం వలన స్వాతంత్ర్య సిద్ధించిందని, స్వాతంత్ర్య వచ్చిన తర్వాత సుపరిపాలనలో మన దేశం ఎంతో అభివృద్ధి చెందిందని, సర్వస్వం అర్పించి మనకు స్వేచ్ఛను కల్పించిన త్యాగధనులకు మనస్ఫూర్తిగా అంజలి ఘటిస్తూ దేశానికి అంకితం కావడంలోనే ప్రతి మనిషికి సార్ధకత లభిస్తుందని అన్నారు. పోలీసు అధికారులుగా మనమంతా జాతి సమగ్రతకై, శాంతి సమాజ స్థాపనకై తద్వారా ప్రజల అభివృద్ధికి బాటలు వేసేందుకు దృఢనిశ్చయంతో పని చేయాలని, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ నీతి నిజాయితీగా సేవలు అందించాలని తెలిపారు. ప్రజలకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవనం గడిపే విధంగా చూస్తాం అన్నారు. ఈ కార్యక్రమం లో గోదావరి ఖని ఏసీపీ రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు , టాస్క్ ఫోర్స్ ఏ సి పి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, సీఐ లు, ఎస్ఐ లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్, శ్రీనివాస్, సూపరింటెండెంట్ మనోజ్ కుమార్, సిసి పవన్ రాజ్, గౌస్, వివిధ వింగ్స్ , సిపిఓ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సుల్తానాబాద్ మండలంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**సుల్తానాబాద్, ఆగస్టు 15 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండల వ్యాప్తంగా 78వ స్వతం త్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.సు ల్తానాబాద్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో సీఐ సుబ్బారెడ్డి,మున్సిపల్ కార్యాలయం ముం దు మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమ ల్లు,తాహశీల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ మధుసూదన్ రెడ్డి,మండల ప్రజా పరిషత్ కార్యా లయంలో మండల స్పెషల్ ఆఫీసర్ జగన్మోహన్ రెడ్డి,కోర్టులో మెజిస్ట్రేట్ దుర్గ గణేష్,పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,సర్వాయి పాపన్న విగ్రహం పాత జెండా వద్ద మున్సిప ల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ, గౌడ వీధిన మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత అన్న య్య గౌడ్,వివిధ ప్రభుత్వ కార్యాలయంలో జా తీయ జెండాను ఆవిష్కరించారు. 78వ స్వా తంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయం ముందు విద్యార్థుల నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులు భారత్ మాతాకీ జై అంటూ ర్యాలీ నిర్వహిం చారు.ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో దివ్యదర్శనరావు,మాజీ ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు,మినుపాల ప్ర కాష్ రావు,కౌన్సిలర్లు దున్నపోతుల రాజయ్య, కూకట్ల గోపి,పారుపల్లి జ్ఞానేశ్వరి గుణపతి,రే వెల్లి తిరుపతి,గుర్రాల శ్రీనివాస్, నిషాద్ రఫీక్, చింతల సునీత రాజు, ముస్త్యలరవీందర్, తో పాటు వివిధ ఆఫీసుల సిబ్బంది,కాంగ్రెస్ శ్రేణు లు, ఉపాధ్యాయులు,విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.

## అవినీతి రహిత సమాజాన్ని నిర్మిద్దాం

### యూత్ ఫర్ యాంటీ కరప్షన్





**హైదరాబాద్, (నినాదం న్యూస్) :** మహనీయుల కలలుగన్న ఆశయాలను నేరవేర్చేందుకు ప్రతి ఒక్కరూ నిజాయితీతో కూడిన జీవితాన్ని అవలంభించాలని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి అన్నారు. హైదరాబాద్ సోమాజిగూడలోని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ కేంద్ర కార్యాలయంలో 78వ స్వతంత్ర్య దినోత్సవ వేడుకల సంధర్భంగా ఫౌండర్ రాజేంద్ర పల్నాటి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అవినీతి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ ప్రశ్నించే తత్వాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ గ్రామాలలో, కళాశాలలో విద్యార్థులకు ప్రశ్నించే తత్వాన్ని అలవాటు చేసే బాధ్యతను యూత్ ఫర్ యాంటీ కరప్షన్ తీసుకుందన్నారు. దానితో పాటు నిజాయితీ అధికారులను, నాయకులను గుర్తించి వారిని నేటి తరానికి పరిచయం చేసే బాధ్యతను యూత్ ఫర్ యాంటీ కరప్షన్ తీసుకుందన్నారు. ఈ వేడుకలలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ బృందం డాక్టర్ రవిశంకర్, అశోక్ కుమార్, డాక్టర్ స్రవంతి, జయరాం, డా. స్నిగ్ధ, గీత, కొన్నె దేవేందర్, వరికుప్పల గంగాధర్, కొమటి రమేష్ బాబు, రాజేశ్, రమేశ్, ప్రశాంత్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి భారీ జాతీయ జెండాను ప్రదర్శించి జెండాను ఎగరవేసిన కార్పోరేటర్



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 15 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పిపీ నగర్ లో గల ఎ ఎం ఎస్ స్కూల్ యాజమాన్యం విద్యార్థిని విద్యార్థులతో కలిసి 500 మీటర్ల నిడివి గల భారీ జాతీయ పతాకాన్ని వీధులలో ప్రదర్శించారు. అనంతరం పాఠశాల వద్ద ఏర్పాటుచేసిన జాతీయ పతాకాన్ని బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఎగురవేసి జాతీయ జెండాకు వందనం చేసి గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సాయి నేత, రావుల శేషగిరి యువసేన సభ్యులు, డివిజన్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## ఎందరో మహనీయుల పోరాటాల ఫలితమే దేశానికి స్వాతంత్ర్యం

### ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలు నేరవెర్చాలి - రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్



**గోదావరిఖని ఆగస్టు 15 (నినాదం న్యూస్):** ఎందరో మహనీయుల పోరాటాలు, మరెందరో బలిదానాల ఫలితమే దేశానికి స్వాతంత్ర్యమని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. 78 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రామగుండం నియోజకవర్గం కార్పోరేషన్ పరిధిలో తిలక్ నగర్ డౌన్ సీనియర్ సిటిజన్ హాల్ తిలక్ నగర్ డౌన్ ఆటో స్టాండ్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ జాతీయ జెండా లను ఎగురవేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహాత్మా గాంధీ నడిపించిన భారత స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తి తో శాంతియుత మార్గంలో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం, తొలి సిఎం కేసీఆర్ పాలనలో దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 78 ఎళ్లు అయునా ఎక్కడ వేసినా గొంగలి అక్కడనే ఉన్నాదన్నారు. దేశంలో నిరుద్యోగం పెరిగి యువత ఉద్యోగ ఉపాధిలేక నానా గోస పడుతున్నాని అన్నారు. కేసీఆర్ 10 ఎళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుకు సాగిందన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందించి ప్రతి ముఖంలో అనందం నింపరన్నారు.దేశానికే ఆదర్శవంత పాలనను కేసీఆర్ అందించారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపింది తొలి సిఎం కేసీఆర్ అన్నారు. ప్రజలను మభ్యపెట్టి హామిలిచ్చి గద్దెనెక్కినా పాలకులు ప్రజలందరికీ ఇచ్చిన హామిలను నేరవెర్చలాని ప్రజలు డిమాండ్ చేస్తున్నారన్నారు. పోరాటం ద్వారనే దేశాని స్వాతంత్ర్యం సాధించామని పోరాటం ద్వారనే స్వరాష్టాన్ని సాధించాలని పోరాటం ద్వారనే మనహక్కులను మనం సాధించుకోవాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పిటీసీ అముల నారాయణ కార్పోరేటర్లు పెంట రాజేష్ కల్వచర్ల కృష్ణ వేణి బాదె అంజ లి గాధం విజయ టిబిజికె ఎస్ మిర్యాల రాజిరెడ్డి వడ్డెపల్లి శంకర్ జహి ద్ పాషా బిఆర్ ఎస్ నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు గోపు అయిలయ్య యాదవ్ చెలకలపల్లి శ్రీనివాస్ మేతుకు దేవరాజ్ పిల్లి రమేష్ అచ్చే వేణు నూతి తిరుపతి ఆడప శ్రీనివాస్ నూనె శరత్ కుమార్ చల్లా రవీందర్ రెడ్డి తోకల రమేష్ చల్లగురుగుల మెగిళి రాజేష్ జిట్ట వేన ప్రశాంత్ కుమార్ ఇరుగురాళ్ల శ్రావన్ కోడి రామకృష్ణ సట్టు శ్రీనివాస్ పాలడుగుల కనకరాజు రామరాజు గఫార్ పాల్గొన్నారు.

## అంగన్వాడి పిల్లల మధ్య ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

### ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ మేకల సదానందం



**గోదావరిఖని ఆగస్టు 15 (నినాదం న్యూస్):** రామగుండం కార్పొరేషన్ 47వ డివిజన్ అడ్డగుంటపల్లి లో ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా రాజ్ ఠాగూర్‌కి మా 47 వ డివిజన్ ప్రజల పక్షాన కార్పొరేటర్ మేకల సదానందం హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. సదానంద మాట్లాడుతూ మన రామగుండం ప్రజలు,తెలంగాణ రాష్ట్ర ప్రజల దీవెనలతో ఇలాంటి పుట్టినరోజు పండుగలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో ఉన్నత పదవులు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా అడ్డగుంటపల్లి మహా శక్తి అమ్మవారు పోచమ్మ తల్లి గుడిలో పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలాగే 47వ డివిజన్లో ఉన్న అన్ని అంగన్వాడి స్కూల్లో పిల్లలకు జ్యోతి గాంధీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పాకెట్ మనీ మరియు పిల్లలు కూర్చోవడానికి కుర్చీలు బహుకరించడం జరిగింది. 47వ డివిజన్ కార్పొరేటర్ మేకల సదానందం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మైనార్టీ అధ్యక్షుడు కాజనజీముద్దీన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కీర్తి నాగరాజు ,బీసీ సెల్ నాయకులు మెరుగు రాము యూత్ నాయకులు బొమ్మిడేని సురేష్ సోషల్ మీడియా నాయకులు సాయి మరియు రాజు మరియు మహిళా నాయకురాలు సీనియర్ సిటిజన్స్ అంగన్వాడీ టీచర్స్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అద్భుత ఘట్టన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 నినాదం న్యూస్:** 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తాండూర్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన 100 అడుగు జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, తాండూర్ లో భారీ జాతీయ జెండాను ఏర్పాటు చేసిన మున్సిపల్ చైర్ పర్సన్, కమీషనర్ మరియు కౌన్సిలర్లతో పాటు మున్సిపల్ సిబ్బందిని అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మున్సిపల్ పారిశుద్ధ కార్మికులను సన్మానించిన ఎమ్మెల్యే బియ్యని మనోహర్ రెడ్డి సన్మానించారు, ఈకార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్స్ సభ్యులు, అధికారులు, సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

### చెరువులు, కుంటలు, బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారికి

## ముచ్చెమటలు పట్టిస్తున్న హైడ్రా

- నిజాంపేట్ కార్పొరేషన్ ప్రగతి నగర్‌లో ఎర్రకుంట చెరువులో హైడ్రా కూల్చివేతల జోరు
- అక్రమార్కులు, అక్రమ నిర్మాణాలపై హైడ్రా చర్యలు అభినందనీయమని పలువురి ప్రశంసలు



**కుత్బుల్లాపూర్,ఆగస్టు 15 (నినాదం న్యూస్):**తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా స్వతంత్ర ప్రతి పత్తితో ఏర్పా టు చేసిన హైడ్రా చెరువులు, కుంటలు, బఫర్ జోన్లలో అక్రమ నిర్మా ణాలు చేపట్టిన అక్రమార్కులకు ముచ్చెమటలు పట్టిస్తున్నారు. స్థానిక ప్రజలు ప్రజాప్రతినిధులు ఆధారాలతో ఫిర్యాదు చేస్తున్న అక్రమ నిర్మా ణాలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఐపీఎస్ ఉక్కు పాదం మోపు తున్నారు. అందులో భాగంగా శుక్రవారం తెల్లవారుజాము నుండి కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ ఎర్రకుంట చెరువులో అక్రమంగా నిర్మించిన బహుళ అంత స్తుల భవనాలను అత్యాధునిక భారీ ఎంత సామాగ్రితో సమూలంగా కూల్చివేశారు. ఇప్పటివరకు అధికారులు ఎక్కడ అక్రమ నిర్మాణాలు కూల్చివేసిన జెసిపిల సహాయంతో కొంతమేరకు కూల్చివేసి చేతులు దులుపుకునేవారు. నేడు హైడ్రా ఆవిర్భావంతో అక్రమ నిర్మాణాలపై దృష్టి పెట్టి వాటి నిర్మూలనకు చర్యలు చేపట్టడంతో అక్కడి నిర్మాణాలు ఆనవాళ్లు లేకుండా కూల్చివేయడం హైడ్రా ప్రత్యేకతగా పలువురు ప్రశంసిస్తున్నారు. దశాబ్దాల కాలంగా చెరువులో కుంటలు అక్రమార్కుల చేతిలో బందీగా మారిపోయి బక్కులు అంతస్తుల భవనాలు వెలియడంతో వర్షాకాలం లోతట్టు ప్రాంతాలలో వెలిసిన భవనాలన్నీ వరద నీటితో నిండిపోయి స్థానిక ప్రజానికం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కనేవారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన హైడ్రా కమిషనర్ రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్ శివారు ప్రాంతంలో చెరువులు, కుంటలు, బఫర్ జోన్, ఎఫ్ టి ఎల్ ప్రాంతాలను ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఆ నిర్మాణాలు నేలమట్టం చేయడం తప్పదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఐపీఎస్ ఈ సందర్భంగా వివరించారు.



## మహనీయుల అడుగుజాడల్లో నడవాలి

- జాతీయ జెండా ఆవిష్కరణలో కాసాని శిరీష వీరేశం దంపతులు
- బాచుపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్లో జాతీయ జెండా ఎగురవేసిన కార్పొరేటర్ కాసాని సుధాకర్











**కుత్బుల్లాపూర్, ఆగస్టు 15 (నినాదం న్యూస్):**భారత స్వాతంత్రోద్యమంలో తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా వదిలి భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి పెట్టిన మహనీయుల ఆశయాలను ఆచరిస్తూ వారి అడుగుజాడల్లో నడవాలని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 21వ డివిజన్ కార్పొరేటర్ కాసానీ శిరీష వీరేశం దంపతులు తెలిపారు. గురువారం జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 21 డివిజన్ సాయి నగర్ ప్రభుత్వ పాఠశాలలో అధ్యాపక బృందం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కార్పొరేటర్ దంపతులు శిరీష వీరేశములు ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 77 సంవత్సరాలు పూర్తయి 78వ సంవత్సరంలోకి అడిగిడుతున్న శుభ సందర్భంలో నియోజకవర్గ, కార్పోరేషన్, డివిజన్ ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం ఏ ఒక్కరి సొత్తు కాదని దేశంలోని ప్రజలందరూ సమాన హక్కులతో జీవించడమే స్వాతంత్ర్య లక్ష్యం అన్నారు. స్వతంత్ర భారతావనిలో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధిని సాధించి మహనీయులు చూపిన సన్మార్గంలో నడిచి ఆదర్శవంతంగా జీవించాలని వివరించారు. అనంతరం కార్పోరేటర్ దంపతులు పాఠశాల విద్యార్థులతో సరదాగా కొంతసేపు గడిపారు. చిన్నారులతో కలిసి గంతులు వేస్తూ ఫోటోలు సైతం దించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు కాసాని శిరీష వీరేశం అనుచర నేతలు అభిమానులు పాల్గొన్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా 19వ డివిజన్ కార్పొరేటర్ కాసాని సుధాకర్ బాచుపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి సతీష్ పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా కాకతీయ పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**మంథని ఆగస్టు 15 (నినాదం న్యూస్) :**మంథని పట్టణంలో కాకతీయ పాఠశాలలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కాకతీయ హై స్కూల్ ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి జాతీయ జెండా పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ ఎందరో త్యాగదనుల ఫలితమే ఈరోజు ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని వారన్నారు మనకు స్వతంత్రం, స్వేచ్ఛ.. ఇవి భారతీయులకు దక్కాయంటే దాని వెనుక ఎంతో మంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగం ఉందని వారన్నారు. ఇలా ఎంతో మంది తమ జీవితాలను పణంగా పెట్టి భారతదేశానికి స్వేచ్ఛను ప్రసాదించారు.తమ పోరాటంలో ప్రజల్లో స్వాతంత్ర్య కాంక్ష పెంచేందుకు ఉత్తేజపరిచే ప్రసంగాలను చేశారు. వాళ్ళందరినీ స్మరించుకుంటూ వారికి నివాళులర్పిస్తూ అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల విద్యార్థులు పాఠశాల నుండి గాంధీ చౌక్ వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు జై జవాన్ జై కిసాన్ అంటూ నినాదాలు చేశారు. పాఠశాలలో విద్యార్థులు నృత్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు

## ప్రజల్లో దేశభక్తి, జాతీయ భావాన్ని పెంపొందించడమే లక్ష్యం

- దంత వైద్యురాలు మహాలక్ష్మి శ్రీనివాస్
- మహాలక్ష్మి దంత వైద్యశాల ఆధ్వర్యంలో జాతీయ జెండా ప్లాగుల పంపిణ

**సుల్తానాబాద్, ఆగస్ట్ 15 (నినాదం న్యూస్):** ప్రజల్లో దేశభక్తి,జాతీయ భావాన్ని పెంపొందించ డమే లక్ష్యమని అందులో భాగంగానే జాతీయ జెండా ప్లాగుల పంపిణీ చేసే కార్యక్రమానికి నిర్వ హించామని దంత వైద్యురాలు మహాలక్ష్మి శ్రీని వాస్ తెలిపారు.గురువారం మండల కేంద్రంలో ని మహాలక్ష్మి దంత వైద్యశాల ఆవరణ లో 78వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీ య జెండా ప్లాగులు పంపిణీ చేస్తూ,శుభాకాంక్ష లు తెలియజేశారు.ఈ సందర్భంగా దంత వైద్య శాల మేనేజింగ్ డైరెక్టర్ నిట్టూరి శ్రీనివాస్,వైద్య రాలు మహాలక్ష్మి మాట్లాడుతూ ప్రజల్లో దేశభక్తి, జాతీయ భావాన్ని పెంపొందించడమే లక్ష్యం అ ని,అందులో భాగంగానే ప్రజలకు జాతీయ జెండా ప్లాగులు, కీచైన్స్ పంపిణీ చేశామని అన్నారు. అలాగే సుల్తానాబాద్ పట్టణ, మండల ప్రజలకు 78వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేస్తూ అతి త్వరలో సుల్తానాబాద్ సర్కిల్ పరిధి లో గల సుల్తానాబాద్,ఎలిగేడు,ఓదెల,కాల్వ శ్రీ రాంపూర్, జూలపల్లి మండలాలలో ఉచిత దంత వైద్య శిబిరాలు అవగాహన సదస్సులు నిర్వహి స్తాతామని చెప్పారు.మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో మానుపటి సమ్మయ్య, జాంగిర్,హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఏపీఎంగా దివిటి శివయ్య

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 నినాదం న్యూస్:** 78వ భారత స్వతంత్ర వేడుకలను పురస్కరించుకొని వికారాబాద్ కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి, రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్, డిఆర్డిఓ చేతుల మీదుగా డిఆర్డిఏ నుండి జిల్లాలో ఉత్తమ ఏపీఎంగా ప్రశంస పత్రాన్ని అందుకుంటున్న కోట్ పల్లి మండలం ఏపీఎం దివిటి శివయ్య, తన సేవలను గుర్తించి ప్రశంస పత్రాన్ని అందించిన ప్రభుత్వా యంత్రాంగానికి ధన్యవాదాలు తెలియజేస్తూ మరింత ఉత్సాహంతో పని చేస్తామని తెలియజేశారు.





చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పథకాన్ని ఎగరవేస్తున్న నాయకులు.

చేవెళ్ల ఆగస్టు 15(నినాదం న్యూస్):

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**మంథని ఆగస్టు 15( నినాదం న్యూస్):** 78వ స్వాతంత్ర దినోత్సవన్ని పురస్కరించుకొని గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో (బాలికలు) ఘనంగా నిర్వహించారు. కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ తోడేంగ శ్రీలత త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో ఎంతో విశిష్ట మైనదని స్వాతంత్ర సాధన కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన స్వాతంత్ర సమరయోధులను త్యాగమూర్తులను వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నామని వారు అన్నారు. స్వాతంత్ర సాధనకు పోరాడిన త్యాగదనుల అందరికీ ఈ సందర్భంగా జోహార్లు అర్పిస్తున్నా మని వారు తెలిపా రు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ హను మంతరావు, డిప్యూటీ వార్డెన్ విశ్వశాంతి కళాశాల అధ్యాపకులు రజిత, శైలజ, అరుణశ్రీ, సువర్ణ సుమన, నాన్ టీచింగ్ స్టాఫ్ విధ్యార్థినులు పాల్గొన్నారు.

## సేవ పథకాలనుఅందుకుంటున్న అన్న తమ్ముళ్ల

**ఒకే కుటుంబంలో నలుగురు అన్న తమ్ముళ్లకు ఉత్తమ సేవ పథకాలు**



**సుల్తానాబాద్, ఆగస్టు 15 (నినాదం న్యూస్):** పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన వివిధ విభాగల్లో విధులు నిర్వర్తిస్తున్న నలుగురు అన్న తమ్ముళ్లు స్వాతం త్ర దినోత్సం సందర్భం గా జిల్లా కేంద్రం లో గురువారం ఉత్తమ సేవ పథకాలు వారి వారి ఉన్నత ధికారులచే పథకాలను అందుకున్నారు. కాంప ల్లి లక్ష్మన్ బాబు సింగరేణి,కాంపల్లి దేవయ్య ఎల్ ఐ సి, కాంపల్లి నారాయణ బాబు పోలీస్ డిపార్ట్ మెంట్ లో ఎస్ ఐ, కాంపల్లి రాఘవ గోపాల మిత్రుల లో సూపర్ వైజర్ లు సేవ పథ కాలను అందుకున్నారు. దింతో గ్రామం లో పలువురు హర్షించి శుభాకాంక్షలు తెలిపారు.

## బెల్లంపల్లిలో ఘనంగా 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు...



**బెల్లంపల్లి ఆగస్టు 15 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నాయకులు అధికారులు ప్రజలు గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక జూనియర్ సివిల్ న్యాయస్థానంలో న్యాయమూర్తి ముఖేష్,మున్సిపల్,కాంగ్రెస్ కార్యాలయాల్లో బెల్లంపల్లి గడ్డం వినోద్,ఆర్ డి ఓ కార్యాలయంలో ఆర్ డి ఓ హరికృష్ణ,తాహసిల్దార్ కార్యాల యంలో తాహసిల్దార్ కెవై ప్రసాద్,ఏసిపి కార్యాలయంలో ఏసిపి ఎ రవికుమార్, టిఎన్టియుసి కార్యాలయం వద్ద ప్రధాన కార్యదర్శి టి మని రామ్ సింగ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ప్రిన్సిపల్ కాంపల్లి శంకర్ లు జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలకు సిబ్బందికి స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్ డి ఓ,తాహసిల్దార్ కార్యాలయాల్లో అధికారులు విద్యార్థులకు పుస్తకాలు,పెన్నులు అందజేశారు. అదేవిధంగా స్థానిక జెడ్ పి ఎస్ ఎస్ బజార్ ఏరియా పాఠశాల విద్యార్థులు పాఠశాల నుండి అంబేద్కర్ కాంటా చౌరస్తా వరకు స్వతంత్ర దినోత్సవ నినాదాలు చేస్తు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. స్థానిక శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు అందరిని అలరించాయి.

### చిన్నారి డ్యాన్సర్ అయాన్ తాజ్ కు ప్రశంసా పత్రం..



**బెల్లంపల్లి ఆగస్టు 15 (నినాదం న్యూస్):** దాదాపు ఐదు సంవత్సరాల నుండి నృత్య కళారంగంలో రాణిస్తు,రాష్ట్ర స్థాయి సాంస్కృతిక పోటీల్లో పాల్గొంటు ఎన్నో అవార్డులను గెలుచుకొని కళారంగంలో అతి చిన్న వయసులోనే మంచిర్యాల జిల్లాకు ఎంతో వన్నె తీసుకొచ్చిన బెల్లంపల్లి పట్టణానికి చెందిన లిటిల్ స్టార్ అయాన్ తాజ్ కు గురువారం స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణరాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేణుగోపాలరావు,జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ లు ప్రశంసా పత్రం అందజేశారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన లోటస్ పాఠశాలలో విద్యనభ్యసించే ఈ చిన్నారి నృత్య కళాకారుడు ఈ సంవత్సరం జిల్లాలోనే కళారంగంలో ఎంపిక కావడం పట్ల పలువురు హర్షంవ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరెన్నో అవార్డులు గెలుపొంది బెల్లంపల్లి కీర్తిప్రతిష్టలు నలుమూలల వ్యాపింపజేయాలని పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆటో యూనియన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...



**బెల్లంపల్లి ఆగస్టు 15 (నినాదం న్యూస్):** 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ కాంటా ఏరియా ఆటోస్టాండ్,స్టేట్ బ్యాంక్,శాంతిఖని ఏరియాలలోని ఆటోస్టాండ్ ల వద్ద తెలంగాణ రాష్ట్ర ఎస్సి,ఎస్టి కమీషన్ కమిటీ సభ్యులు రేణికుట్ల ప్రవీణ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 200సంవత్సరాలు బ్రిటీష్ పాలనలో మగ్గుతున్న భారతదేశ దాస్య శృంఖలాల విముక్తికై ఎంతోమంది అమరవీరులు,త్యాగా ధనులు తమ విలువైన ప్రాణాలు అర్పించారని వారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎందరో త్యాగధనుల పోరాటమే స్వాతంత్ర్యం

### మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



**మంథని ఆగస్టు 15 (నినాదం న్యూస్):** ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. గురువారం మంథని సింగిల్ విండో కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ.... 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మంథని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ రమా సురేష్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంతోమంది త్యాగదనుల ప్రతిఫలంగా మనం ఈరోజు స్వేచ్ఛాయుత వాతావరణం లో జీవితాలను గడుపుతున్నామని అటువంటి త్యాగమూర్తులను నిరంతరం స్మరించుకుంటూ వారి ఆశయాలతో ముందుకెళ్లాలని సూచించారు. భారతదేశం సర్వ మతాలకు పుట్టినిల్లు అని కుల మతాల కతీతంగా తమంత ఒకటేనని చాటి చెప్పే విధంగా దేశ సర్వతో ముఖాభి వృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు. అదేవి ధంగా మంథనిలో రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో మంథని ఆర్డిఓ వి హనుమన్ నాయక్ తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో రాజయ్య మంథని పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. రాజు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి సంఘ ఉపాధ్యక్షులు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మి- మొండయ్య,దేవళ్ల విజయ్ కుమార్, టిపిసిసి ఎలక్షన్ కోఆర్డినేషన్ కమిటి మెంబర్ శశిభూషన్ కాచే,మున్సిపల్ చైర్పర్సన్ పెండ్లి రమ, మాజీ ఎంపిపి కొండ శంకర్, ఎఎంసి మాజి చైర్మన్ ఆకుల కిరణ్, ఆజింఖాన్, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బాణయ్య, కౌన్సిలర్లు వీకె రవి, గుండా విజయ లక్ష్మీ- పాపారావు, నక్కనాగేంద్ర, కుర్ర లింగయ్య, కాంగ్రెస్ మండల పార్టి అధ్యక్షులు అయిలి ప్రసాద్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముస్కుల సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మూల పురుషోత్తం రెడ్డి, ఓడ్నాల శ్రీనివాస్, కుదుదుల వెంకన్న, ఆకుల శ్రీనివాస్,పర్శవేన మోహన్, డిగంబర్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, సంఘ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజేపి పార్టీ ఆద్వర్యంలో ఘనంగా 78వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు

### జెండా ఆవిష్కరించిన రామగుండం బిజేపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి



**గోదావరిఖని ఆగస్టు 15 (నినాదం న్యూస్):** స్వాంతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా గోధావరిఖని ప్రధాన చౌరస్తాలో రామగుండం బిజేపి పార్టీ ఆద్వర్యంలో స్వాతంత్రదినోత్సవ వేడుకలని ఘనంగా నిర్వహించారు.. బిజేపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి జాతీయ జేండాని ఆవిష్కరించడం జరిగింది. చౌరస్తాలో బీజేపి నాయకులు, కార్యకర్తలు జాతీయజెండాలని ప్రదర్శించిన తీరు దేశభక్తిని చాటి, అందరినీ ఆకట్టుకుంది. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య దినోత్సవం, ఆగస్ట్ 15 న జరుపుకునేదని, కేవలం చారిత్రక ప్రాముఖ్యత కలిగిన రోజు మాత్రమే కాకుండా, దేశం యొక్క అస్తిత్వాన్ని నిర్మించడానికి...ఎందరో మహనీయులు చేసిన త్యాగాలు మరియు పోరాటాల యొక్క భావోద్వేగపూరిత జ్ఞాపకం అన్నారు. ప్రతి సంవత్సరం త్రివర్ణ పతాకం ఎగురవేయడంతో, కోటానుకోట్లు మనసుల్లో భావోద్వేగాలు ఉప్పొంగుతాయని, స్వయం పాలన, శృంఖలాలను తెంచేందుకు పోరాడిన రక్తం, చెమట, పోరాటం కన్నీళ్ళను గుర్తు చేస్తుంది అని అన్నారు. స్వాతంత్ర్యానికి జరిపిన ప్రయాణం చాలా సుదీర్ఘమైనది మరియు కఠినమైనదని, ఒక స్వతంత్ర భారతాన్ని కలగన్న ఎందరో స్వాతం త్ర్య సమరయో ధులు పట్టుదలతో ఒక్క తాటి మీదకి వచ్చి.. మహాత్మ గాంధీ యొక్క హింసా రహిత నిరసన నుండి భగత్ సింగ్ యొక్క నిప్పు కనికలు చిందే తిరుగుబాటు వరకు, ప్రతి ఒక్కరు దేశ కాంక్ష స్ఫూర్తికి తోడ్పడ్డారని తెలిపారు...స్వాతంత్ర్య దినోత్సవం అంటే, కేవలం గతాన్ని స్మరించుకోవడం మాత్రమే కాదని భవిష్యత్తును నిర్మించుకోవడం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేరుగు హన్మంత్ గౌడ్ ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గాండ్ల ధర్మపురి ,చెన్నూర్ అసెంబ్లీ ప్రభారీ ,క్యాతం వెంకటరమణ సీనియర్ నాయకులు కోమల మహేష్ ,పిడుగు కృష్ణ,కొండపర్తి సంజీవ్ మండల అధ్యక్షులు కోడూరు రమేష్, గుండబోయిన భూమయ్య, గోపాగోని నవీన్ గౌడ్, మరియు బీజేపీ నాయకులు మచ్చ విశ్వస్, చిలుక శంకర్, ఐత పవన్, మేరుగు శ్రీనివాస్, ప్రవీణ్, కుర్రే రాజేందర్, కన్నూరు భాస్కర్, రాకేష్, గంగరాజు, జనగామ సాగర్,మామిడి వీరేశం, కొమ్మాల స్వామి, ఆకాష్ గౌడ్, అపర్ణ, పద్మ, దాసరి ఉషాలు, అంకార్ భరత్, బియ్యల మహేందర్, మామిడి వీరేశం,భాషబోయిన వాసు, అందె రాజ్ కుమార్, చెన్నూరు రమేష్, విశ్వనాథ్, చింటూ, తదితరులు పాల్గొన్నారు...

## పిఆర్టీయూటీఎస్ నూతన కార్యవర్గం ఎన్నిక

**మంథని ఆగస్టు 15( నినాదం న్యూస్):** పిఆర్టీయూటీఎస్ మంథని మండల సర్వ సభ్య సమావేశం స్థానిక జడ్పీ హెచ్ ఎస్(బాలికలు ) మంథని పాఠశాల లో గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రు సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయుల అన్ని రకాల సమస్యలు పరిష్కరించే విధంగా పిఆర్టియు సంఘం కృషి చేస్తుందని వారు తెలిపారు. ఈ సమావేశంలో పిఆర్టియుటిఎస్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు అధ్యక్షులుగా దొంతుల కుమార్ ప్రధాన కార్యదర్శిగా ఎర్రం రమేష్అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఉమా మహేష్ మహిళా వైస్ ప్రెసిడెంట్ గా జి రమాదేవి కార్యదర్శి ఏ . శ్రీకాంత్ మహిళా సెక్రటరీ ఎస్ . శ్రీలత లను ఏకగ్రీవంగా ఎన్నికైనారు. మంథని మండలం లో ఉపాధ్యాయులకు సేవలు అందించి ఇటీవల జరిగిన బదిలీలలో వేరే మండలాలకు బదిలీ అయిన ఉపాధ్యాయులకు మంథని మండల శాఖ పక్షాన సన్మానం చేయడం జరిగింది.

## యువతి అనుమానస్పద మృతి

**పెద్దపల్లి రూరల్, ఆగస్టు 14 ( నినాదం)** పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామానికి చెందిన జోగుల శారద(35) అనే దివ్యాంగురాలు మంగళవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. మృతురాలు బంధువుల కథనం ప్రకారం.. నిట్టూరుకు చెందిన జోగుల చంద్ర య్య మాధవి దంపతులకు ముగ్గురు సంతానంలో శారద దివ్యాం గురాలు. మంగళవారం ఉదయం తల్లిదండ్రులు చంద్రయ్య, మాధవి, సోదరులు అజయ్,వెంకటేష్ పొలం పనులకు వెళ్లారు. మధ్యాహ్నం సోదరుడు వెంకటేష్ భోజనానికి వచ్చినప్పుడు శారద బాగానే ఉంది. కాగా సాయంత్రం నాలుగు గంటలకు తండ్రి చంద్రయ్య ఇంటికి వచ్చేసరికి శారద కుర్చీలో మృతి చెంది కనిపించింది. ఆమె మెడపై గాయాలు ఉన్నాయి. శారద తండ్రి చంద్రయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# తిర్యాణి మండల అభివృద్ధి కోసం గిరిజనుడి పాదయాత్ర!



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 15(నినాదం న్యూస్):** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండలం మారుమూల ప్రాంతం, అభివృద్ధి కీ ఆమడ దూరం లో ఉన్నది. ఈ మండలం లోని మారుమూల గ్రామాలకు ఇప్పటి వరకు సరైన రహదారి సౌకర్యం లేదు, మండలంలో ఎక్కువ శాతం అటవీ ప్రాంతం కావడంతో, ఈ మండలంలో రహదారుల నిర్మాణానికి అటవీ, పర్యావరణ అనుమతులు తప్పనిసరి. దేశంలోనే కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అత్యంత వెనుకబడిన జిల్లాగా, నీతి అయోగ్ పేర్కొన్నది. అందులో తిర్యాణి మండలం మరింత వెనుక బడిన ప్రాంతం. ఈ మండల కేంద్రానికి ఎప్పుడో వేసిన రోడ్డు పూర్తిగా పాడైపోయింది. ఈ ప్రాంతం అభివృద్ధి కాకపోవడానికి ముఖ్య కారణం రహదారు లేకపోవడం, గతంలో ఈ ప్రాంతానికి వచ్చిన జిల్లా కలెక్టర్ కాళ్ళు పట్టుకొని, తిర్యాణి మండల కేంద్రానికి వచ్చే రోడ్డును బాగుచేయాలనీ ధర్ము అనే గిరిజనుడు వేడుకొన్నాడు,అంతే కాకుండా, మహాత్మ గాంధీ వేశాధారణ తో మండల కేంద్రంలో నిరసన తెలిపాడు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం, మౌలిక సౌకర్యాల కోసం, నాయకులను, అధికారులను కలిసి పలు మార్లు వినతి పత్రాలు అందజేశాడు. ఐన ఈ ప్రాంత అభివృద్ధి, నత్త నడకన కొనసాగుతున్నది. నాయకులు, అధికారులు ఇచ్చిన హామీలు, వాగ్దానాలు అమలుకు నోచుకోవడం లేదు. శాంతి యుతంగా, అహింస మార్గంలో రకరకాల పద్ధతులలో, ప్రతి సందర్భంలలో తన నిరసన వ్యక్తం చేశాడు. తన మండలం అభివృద్ధి కోసం ధర్ము, 78స్వాతంత్ర దినోత్సవం రోజున గాంధీ వేశాధారణలో మరో సారి తన నిరసన వ్యక్తం చేశాడు. తిర్యాణి మండలం అభివృద్ధి కోసం ధర్ము చేస్తున్న ఈ కార్యక్రమాలకు ప్రజల నుండి మద్దతులభిస్తున్న, అధికారులు, నాయకులు మాత్రం తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ధర్ము మాత్రం తన మండల అభివృద్ధి కోసం గత కొన్ని నెలలుగా, శాంతి యుతంగా, అహింస మార్గంలో తన ప్రయత్నాలు తాను చేస్తూనే ఉన్నాడు. 78వ స్వాతంత్ర దినోత్సవం రోజున తన పాద యాత్ర ప్రారంభించనున్నట్లు తెలిపాడు. తిర్యాణి మండల కేంద్రం నుండి హైదరాబాద్ లోని సచివాలయం వరకు పాద యాత్ర కొనసాగించనున్నట్లు తెలిపాడు. తన పాద యాత్ర విజయవంతం కావడానికి అందరి సహకారం అందించాలని వేడుకొంటున్నాడు, తిర్యాణి మండలంలోని సమస్యల పరిష్కారానికి, ఇకనైనా అధికారులు, నాయకులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుకుంటూన్నారు. ఈ గిరిజనుడి పాద యాత్ర విజయవంతమై, తిర్యాణి మండల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు చెప్పాడుతారని ఆశీద్దాం.

## స్వాతంత్ర్య సమరంలో వీరమరణం పొందిన త్యాగధనులను స్మరిద్దాం!

### జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 15(నినాదం న్యూస్):** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో గురువారం రోజున స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎస్పీ జాతీయ జెండా ఆవిష్కరించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ముందుగా పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, అమరుల ఫోటో లకు పూలమాల అలంకరించి నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఎందరో మహానుభావులు కష్ట,నష్టాలకు ఓర్చి వారి విలువైన జీవితాలను, ప్రాణాలను త్యాగం చేసిన మనకు స్వాతంత్ర్యం అందించడం జరిగిందని అలాంటి మహనీయులను స్మరించుకుందాం అని పేర్కొన్నారు. ఎంతోమంది ప్రాణ త్యాగం చేయడం జరిగిందనీ వారి గురించి పిల్లలకు, విద్యార్థులకు, భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరి పైన ఉందని పేర్కొన్నారు. మనము (పోలీసులు) ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ మన వంతు భాధ్యతగా దేశసేవ కొరకు పాటు పడాలని, సిబ్బంది తమ విధులను భాధ్యతాయుతంగా నిర్వహించి,పోలీస్ శాఖకు మంచి పేరు ప్రతిష్ట తీసుకురావడానికి కృషి చేయాలని సూచిం చారు. పోలీస్ అధికారులు సిబ్బంది వారివారి విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తు, నీతి నిజాయితీగా సేవలు అందించాలని సూచించారు. తదనంతరం జిల్లాలో విధుల పట్ల ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు మరియు పోలీస్ సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది. ప్రశంసా పత్రాలు అందుకున్న వారిలో 1. పెద్దయ్య ఆర్ ఐ అడ్మిన్, 2. మధుకర్ ఎస్సై కౌటాల , 3. ప్రవీణ్ కుమార్ ఎస్సై లింగాపూర్, 4. మహేందర్ ఎస్సై కాగజ్నగర్ రూరల్, 5. వెంకటేష్ ఎస్సై టాస్క్ ఫోర్స్, 6. కిరణ్ కుమార్ ఆర్ఎస్ఐ స్పెషల్ పార్టీ, 7. ఓదేలు ఆర్ఎస్ఐ ఆపరేషన్, 8. సందీప్ ఆర్ఎస్ఐ స్పెషల్ పార్టీ, 9. లవన్ కుమార్ ఆర్ఎస్ఐ స్పెషల్ పార్టీ, 33 మంది పోలీస్ సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ప్రభాకర్ రావు, ఆసిఫాబాద్ డీఎస్పీ సదయ్య, కాగజ్ నగర్ డిఎస్పీ కరుణాకర్, డిఎస్పీ రమేష్,డిసిఆర్బి సిఐ రాణా ప్రతాప్, సిఐ లు, ఎస్ఐ లు,పోలీస్ ఉన్నత అధికారులు, డిపిఓ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర వేడుకలు



**కాగజ్ నగర్ ఆగస్టు 15 (నినాదం న్యూస్):** కొమరం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో మంగళవారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పలు వార్డులు చౌరస్తాలు ,పాఠశాల లు ,ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేశారు. పట్టణంలోని గాంధీ చౌక్ లో సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు, బస్టాండ్ సమీపంలోని మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, రాజీవ్ గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి రావి శ్రీనివాస్ ,పెట్రోల్ పంప్ చౌరస్తాలో బిఎస్పి రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జాతీయ జెండాలను ఎగరవేశారు .కాగజ్నగర్ సిఐ శంకరయ్య ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

### అమర వీరుల త్యాగాలను స్మరించుకుందాం!



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 15(నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్ పట్టణం లోని బి. ఆర్. ఎస్. భవన్ లోగురువారం రోజున 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండానను ఎమ్మెల్యే కోవలక్ష్మి ఎగురా వేశారు. అనంతరం స్వాతంత్ర అమర వీరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. అమర వీరుల పోరాట పటిమ, ధైర్య సాహసాలను కొనియాడారు. వారి పోరాటం, త్యాగం వలెనే మనమందరం స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటున్నామని అన్నారు. వారి ఆశయాలను కొనిసగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో , మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు,సింగల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్,పార్టీ కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా 78స్వాతంత్ర్య వేడుకలు!




**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 15(నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్లో గురువారం రోజున 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగానాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డా.బండ ప్రకాష్ హాజరైనారు. జాతీయ జెండాను ఎగరవేశారు అనంతరం వివిధ శాఖల్లో మంచి పనితీరు కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం పాఠశాలల విద్యార్థుల చేత సంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు, ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు కోవ లక్ష్మి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, ఎస్పీ డీవీ శ్రీనివాస రావు, అడిషనల్ కలెక్టర్లు దీపక్ తివారీ, దాసరి వేణు మరియు అన్ని శాఖల అధికారులు, విద్యార్థులు స్థానికులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి పథకంలో మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి



**మంచిర్యాల టౌన్ ఆగస్టు 15 (నినాదం న్యూస్):** మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా ప్రభుత్వం చేపట్టిన ఇందిర మహిళ శక్తి పథకంతో ఆర్థిక అభివృద్ధి దిశగా మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందని ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, పౌర సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాలు భవన సముదాయంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ పరిధిలోని స్నేహలత గ్రామైక్య సంఘం - హాజీపూర్ ఆధ్వర్యంలో ఇందిర మహిళ శక్తి పథకంలో భాగంగా 6 లక్షల రూపాయల రుణ సదుపాయంతో ఏర్పాటు చేసిన ఇందిర మహిళ శక్తి క్యాంటీన్ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, డిసిపి భాస్కర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వ మహిళా శక్తి పథకం ద్వారా ఆర్థిక చేయూత అందించి ప్రోత్సహిస్తుందని అవకాశం సద్వినియోగం చేసుకున్న మహిళలు ఆర్థిక స్వావలంబన పొందాలని తెలిపారు. మహిళా శక్తి పథకంలో భాగంగా మీ సేవ కేంద్రంలో అదనంగా జిరాక్స్, లామినేషన్, స్టేషనరీ,ఇతర సేవలు చేసుకోవచ్చని గ్రామ సంఘాలు, మహిళా సమగ్ర సభ్యులు తమ సంఘాల ఆడిటింగ్ ఎప్పటికప్పుడు చేసుకోవాలని తెలిపారు. మహిళా సంఘాలు నిర్వహించే పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని మహిళా క్యాంటీన్లలోతో పాటు పొందుపరిచిన అంశాలు వినియోగించుకుని పౌల్ట్రీ ఫామ్, చేపల ఫుడ్ స్టాల్, డైరీ ఫామ్ నిర్వహణతో అదనపు ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, పోలీస్ శాఖ అధికారులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జనహిత సేవాసమితి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**(బెల్లంపల్లి ఆగస్టు 15 నినాదం న్యూస్):** 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని జనహిత సేవాసమితి ఆధ్వర్యంలో బెల్లంపల్లి పాత బస్టాండ్ ఏరియాలో గురువారం భారీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేత,టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి లు హాజరై స్థానిక బజార్ ఏరియాలోని తెలుగు తల్లి విగ్రహానికి పూలమాల వేసి అనంతరం జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవ సమితి అధ్యక్షులు,కమిటీ సభ్యులు,బస్తీ వాసులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం | తెలంగాణ
16.8.2024
www.ninadam.co.in

# ఘనంగా మోతే శోభన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**హైదరాబాద్, (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీటీయుసి రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి జన్మదిన వేడుకలు తార్నా కలోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్ర మంలో గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, పవన్ కళ్యాణ్ ,నవీన్ రెడ్డి, మినీ లారీ అసోసియేషన్ సభ్యులు, వివిధ పార్టీల ముఖ్య నేతలు కార్యకర్తలు నాయకులు తరలివచ్చి మోతే శోభన్ రెడ్డిని శాలువాతో సత్కరించి పూల బోకే అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వివిధ సంఘాలు నాయకులు తీసుకువచ్చిన కేకును కట్ చేసి అన్నదానం నిర్వహించారు. అంతకుముందు సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు ఎమ్మెల్యేలు ఉన్నతాధికారులు శోభన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## నిరాడంబరంగా కార్మిక నేత
# మోతె శోభన్‌రెడ్డి జన్మదినం

- గోల్కొండ కోట వద్ద శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్‌రెడ్డి
- తార్నాకలో కార్మిక నాయకులు, స్థానికుల రాకతో సందడి
- భారీ కేక్ కట్ చేసి, టపాసులు కాల్చిన అభిమానులు

**హైదరాబాద్, ఆగస్ట్ 15:** స్ఫూర్తిమంతమైన స్వాతంత్ర్య దిన్సోతవం నాడు కార్మిక నేత, తెలంగాణ ఉద్య మకారుడు, టీటీయూసీ కార్మిక విభాగం వ్యవస్థాపక అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి జన్మదిన వేడుకలు నిరాడంబరంగా జరిగాయి. తార్నా కలోని నివాస ప్రాంగణానికి ఉదయం నుంచే కార్మిక, విద్యార్థి నాయకులు, కార్మికులు, తార్నాక డివిజన్ ప్రజలు తరలివచ్చి ఆయనకు శుభాకాం క్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జీహెచ్ ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి తో కలిసి తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం గోల్కొండ కోట వద్ద తెలంగాణ సర్కా రు ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడు కల ప్రాంగణానికి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డితో కలిసి వెళ్లి సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా శోభన్‌రెడ్డిని ఆత్మీ యంగా పలకరించిన సీఎం రేవంత్‌రెడ్డి.. ఆయ నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తదనం తరం తార్నాకకు చేరుకున్న సందర్భంగా కార్మిక నాయకులు, పార్టీ నాయకులు, అభిమానుల సమ క్షంలో భారీ కేక్ కట్ చేశారు. ఒక్కొక్కరుగా శోభ న్‌రెడ్డి కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. విజయ డ్కెరీ మినీ లారీ అసోసియేషన్ సభ్యులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, తెలంగాణ ఉద్యమ కారులు, తార్నాక డివిజన్‌వాసులు, కార్యకర్తలు హాజరై భారీ గజమాలతో సత్కరించారు. ఈ



సందర్భంగా పలువురు నాయకులు, ఉద్యమ కారులు మాట్లాడుతూ.. కార్మికుల ఆదరాభి మానాలు చూరగొన్న శోభన్‌రెడ్డి, వారి హక్కులు, సంక్షేమ కోసం ఎంతగానో పాటుపడ్డారని గుర్తుచే శారు. తెలంగాణ ఉద్యమం పురుడు పోసుకున్న నాటి నుంచి తన సతీమణి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి సహకారంతో ప్రత్యేక రాష్ట్ర గళాన్ని వినిపించారని తెలిపారు. రానున్న రోజు ల్లో చట్టసభల్లోకి అడుగుపెట్టి, ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. తన పట్ల అభి మానాన్ని చూపి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటానని, సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రజాపాలన ధ్యేయంగా తన కార్యా చరణా కొనసాగుతుందని తెలిపారు. తన జీవితం ప్రజాసేవకే అంకితమని ఈ సందర్భంగా మోతె శోభన్‌రెడ్డి ఉద్ఘాటించారు.

# ఎల్ఐసీ జోనల్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

## జాతీయ పతాకాన్ని ఎగురవేసిన జోనల్ మేనేజర్ పునీత్ కుమార్ సింఘాల్

**హైదరాబాద్, (నినాదం న్యూస్) :** 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఎల్ఐసీ ఆఫ్ ఇండియా జోనల్ మేనేజర్ పునీత్ కుమార్ సింఘాల్ జోనల్ కార్యాలయ ప్రాంగణంలో ఆగస్టు 15న జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. దాదాపు రెండు శతాబ్దాల బ్రిటిష్ పాలన తర్వాత దీర్ఘకాల పోరాటం ఫలితంగా 1947 ఆగస్టు 15న దేశం స్వాతంత్ర్యం పొందిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం ఈ సందర్భంగా జరిగిన సభను ఉద్దేశించి పునీత్ కుమార్ మాట్లాడుతూ, మన దేశాన్ని ప్రత్యేకంగా నిలిపే మన స్వాతంత్ర్య పోరాట విలువలను గుర్తు చేసుకునే సమయం స్వాతంత్ర్య దినోత్సవమని అన్నారు. మన సమాజం శ్రేయస్సు కోసం కృషి చేయడం, మన తోటి పౌరులకు ఆర్థిక మరియు సామాజిక భద్రత కల్పించడం మనకు లభించిన గొప్ప అవకాశమని ఆయన పేర్కొన్నారు. ఈ కర్తవ్యాన్ని మనమందరం నిజాయితీగా అమలు చేయాలని పిలుపునిచ్చారు. ఎల్ఐసీ, ఎల్లప్పుడూ తమ వినియోగదారుల అవసరాల పట్ల శ్రద్ధ వహిస్తుందని అన్నారు. వారి భీమా మరియు పెట్టుబడి అవసరాలను తీర్చడానికి కొత్త ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. వినియోగదారుల సేవలపై మరింతగా దృష్టి పెట్టడం, మన వాటాదారులందరికీ విలువను పెంచడంపై దృష్టి పెట్టాలని జోనల్ మేనేజర్ పునీత్ కుమార్ పిలుపునిచ్చారు. ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ అధికారులు రాజేష్ భరద్వాజ్, ఉతుప్ జోసెఫ్,



ఎల్ఐసీ జోనల్ మేనేజర్ పునీత్ కుమార్ సింఘాల్ జాతీయ పతాకాన్ని ఎగురవేసిన దృశ్యం

ఎంఎంపీ శ్రీనివాస రావు, ఆర్ఎల్ఎన్ స్వామి, ప్రమోద్ కుమార్ సాహూ, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య జెండా పండుగలో పాల్గొన్న ద్వారంపూడి నాగిరెడ్డి

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 15 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సుభాష్ నగర్ డివిజన్ లో నిర్వహించిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో కాంగ్రెస్ పార్టీ సుభాష్ నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ద్వారంపూడి నాగిరెడ్డి హాజరై జాతీయ జెండాల ఎగరవేశారు.



అందులో భాగంగా ఆటో స్టాండ్ యూనియన్, ఎంపీపీ ఎస్ స్కూల్ సుభాష్ నగర్, సుభాష్ నగర్ ఫేస్ వన్ వెల్ఫేర్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఆయన పాల్గొని జెండాలను ఎగురవేశారు. అనంతరం ద్వారంపూడి నాగిరెడ్డి మాట్లాడుతూ నేటి మన స్వాతంత్ర్య సంబరాలు ఎందరో సమరయో ధుల త్యాగ ఫలంగా భరతమాత దాస్యశృంఖలాలకు విమోచన కలిగించి స్వతంత్ర భారత అవనిగా వెలుగొందిన భారతదేశం మహనీయుల ఆశల పల్లకిగా అభివర్ణించారు. అమర వీరుల త్యాగ ఫలాన్ని భవిష్యత్ తరాలకు అందించేలా మనం కృషి చేయాలని సూచించారు. దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ పిల్లలకు మిఠాయిలు పంపిణీ చేశారు.



## గోల్కొండ కోటపై మోగిన ఒగ్గుడోలు వాయిద్యం

- స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు అందిన ఆహ్వానం - పల్లె నుంచి కదిలిన ఒగ్గుడోలు కళాబృందం
- ఇదో గొప్ప అవకాశం అంటున్న ఒగ్గుకళాకారులు

**కొడంగల్. నినాదం :** స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి జెండా ఎగురవేసే కార్యక్రమంలో భాగంగా ఒగ్గుకళాకారులు పల్లె నుంచి తరలి వెళ్లారు. ఈసందర్భంగా ఒగ్గు కళాకారులు తమ వాయిద్యాన్ని మోగించి, కళా ప్రదర్శనలు చేశారు కొడంగల్ నియోజకవర్గం లోని నాందార్ పూర్ గ్రామం నుంచి వెళ్లిన ఒగ్గుకళాకారులు సంతోషాన్ని వ్యక్తపరిచారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ప్రతి ఏట జరిగే గోల్కొండ కోటపై జరిగే జండా పండుగ కు తమకు ఆహ్వానం అందిస్తున్నారని,ప్రతిఏటా తమ కళను ప్రదర్శిస్తున్నామని, ఇందుకు సహకరిస్తున్న రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ ,ఉస్తాదు ఒగ్గు రవి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఒగ్గుకళాకారులు బీరప్ప, శివకుమార్, నర్సిములు, రాఘవేందర్,మహేష్ తదితరులు పాల్గొన్నారు



## మహదేవపూర్ చౌరస్తాలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ వేడుకలు

**హాజరైన కార్పొరేటర్, అసోసియేషన్ సభ్యులు**

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 15 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ మహదేవపూర్ చౌరస్తాలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక కాంగ్రెస్ నేత జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇక్కడ ఏర్పాటుచేసినా జాతీయ జెండాను ఆవిష్కరించుటకు డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి ముఖ్యఅతిథిగా హాజరై జెండాను ఎగరవేశారు. అనంతరం జెండాకు వందనం చేసి జాతీయగీతం ఆలపించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రాజారెడ్డి, నరేందర్ రెడ్డి, పద్మ, కొండల్ రావు, రాంబాబు, శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, కిష్టారెడ్డి, సుబ్రహ్మణ్యం, వీరయ్య, యాదగిరి, శ్రీనివాస్, నాగూర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.





# సమగ్రాభివృద్ధి లక్ష్యంగా ప్రజాపాలన సంక్షేమానికి పెద్దపీట

**43,125 మంది రైతులకు 273.82 కోట్ల రూపాయల రుణమాఫీ పూర్తి - రూ.142 కోట్లతో రామగుండం లో 355 అదనపు పడకల ఆసుపత్రి భవనం నిర్మాణం - ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళల ఆర్థిక ఎదుగుదలకు తోడ్పాటు - ఉత్తమ ప్రతిభ కనబర్చిన 140 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేత - స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద**

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 15(నినాదం):** ప్రజల సమగ్రాభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతోందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో పరేడ్ గ్రౌండ్స్ లో గురువారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద ముఖ్య అతిథిగా పాల్గోన్నారు. పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరంజాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తుందని , పెద్దపల్లి జిల్లాలో ఇప్పటి వరకు రూ.1.5 లక్షల రుణాలు ఉన్న 43,125 మంది రైతులకు 273.82 కోట్ల రుణమాఫీ పూర్తి చేశామని తెలిపారు. గురువారం సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రూ. 2 లక్షల వరకు రుణాలు ఉన్న రైతుల ఖాతాలలో నిధులు జమ అవుతాయని శారద తెలిపారు. యాసంగి పంట కొనుగోలుకు 311 కొనుగొలు కేంద్రాలు ఏర్పాటు చేసి 54,288 మంది రైతుల వద్ద నుండి రూ.733 కోట్ల విలువైన 616 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 48 గంటలలోగా చెల్లింపులు చేసామని తెలిపారు. వానాకాలం పంట నుంచి సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ ప్రభుత్వం ప్రకటించిందన్నారు. రైతు నేస్తం కార్యక్రమం ద్వారా వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు రైతులకు అవసరమైన సలహాలు సూచనలు నేరుగా అందిస్తున్నామన్నారు. జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో అమృత్ - 2 క్రింద రూ.314.92 కోట్లు ఖర్చు చేస్తూ వాటర్ సంపుల నిర్మాణం, పైప్ లైన్, బల్క్ ఫ్లో మీటర్, వాటర్ ట్యాంకులు, సివర్ ట్రంక్ మెయిన్ నిర్మాణం మొదలగు పనులను, టి. యూ.ఎఫ్. ఐ.డి.సి నిధుల క్రింద రూ.174 కోట్లు ఖర్చు చేస్తూ అవసరమైన సిసి రోడ్లు, సిసి డ్రైన్లు, సెంట్రల్ లైటింగ్,మున్సిపల్ భవన నిర్మాణాలు మొదలగు అభివృద్ధి పనులను చేపట్టామని తెలిపారు. ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్ మెంట్ క్రింద ప్రస్తుతం సంవత్సరం జిల్లా లోని ఎస్సీ విద్యార్థులకు 1,25.38 528 మంది ఎస్టీ విద్యార్థులకు 17 లక్షలు,300 మంది మైనార్టీ విద్యార్థులకు రూ. 62 లక్షలు , 2594 మంది బీసీ, ఈబీసీ విద్యార్థులకు రూ.3 కోట్ల పైగా నిధులను విడుదల చేశామని అన్నారు.



**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు...**

స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని చిన్నారులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. పెద్దపల్లి మహాత్మ జ్యోతిబాపూలే విద్యార్థులు దేశ్ దేశ్ కీ రంగీలా, గాయత్రి స్కూల్ విద్యార్థులు మేరా భారత్ కో సలాం , జిల్లా ప్రజా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థులు ఇదే మన భారతం, కాకతీయ అరబిందో స్కూల్ విద్యార్థులు ఇండియా వాలే , శ్రీరాంపూర్ మండలంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం విద్యార్థులు జగతి సిగల్ లో జాబిలమ్మ అనే గేయాల అనిపై చేసిన ప్రదర్శనలు అలరించాయి. అనంతరం ముఖ్య అతిథి జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 140 మంది ఉద్యోగస్తులకు ప్రశంసా పత్రాలను అందజేసారు. 51 కోట్ల 30 లక్షల విలువ గల ఆస్తుల పంపిణీ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఇందిరా మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య సంఘం పరిధిలోని 433 సంఘాలకు 45.14 కోట్ల విలువ గల బ్యాంకు లింకేజీ రుణం చెక్కును అందించారు, 48 మెప్మా సంఘాలకు రూ.5.23 కోట్ల రుణాలను పంపిణీ చేశారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద 58 కుటీర పరిశ్రమల ఏర్పాటుకు 92.50 లక్షల రుణాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ప్రిన్సిపల్ జిల్లా, సెషన్స్ జడ్జి డాక్టర్ డి. హేమంత్ కుమార్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, మహిళ కమిషన్ రాష్ట్ర సభ్యురాలు కటారి రేవతి రావు, అదనపు కలెక్టర్లు జె .అరుణశ్రీ, శ్యాం ప్రసాద్ లాల్, డి.సి.పి. ఎం.చేతన, ఆర్.డి.ఓ. బి.గంగయ్య, కలెక్టరేట్ ఏఓ. శ్రీనివాస్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా కస్తూరి లక్ష్మారెడ్డి

**సుల్తానాబాద్, ఆగస్ట్ 15 (నినాదం న్యూస్):** సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర వైస్ చైర్మన్ గా కస్తూరి లక్ష్మారెడ్డిని నియ మించారని స్టేట్ చైర్మన్ సంపత్ కుమార్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కస్తూరి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన నియమానికి సహకరించిన నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పు ల విజయ్ కుమార్, జనరల్ సెక్రటరీ మామిడాల మనోహర్ కి,సౌత్ ఇండియా చైర్మన్ హనుమాన్ గౌడ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అ లాగే నాపై నమ్మకంతో వైస్ చైర్మన్ అప్పజెప్పి నందుకు పదవికి తగు న్యాయం చేస్తానని పే ర్కొన్నారు.



## యువకుడి ఆత్మహత్య...

**మంథని ఆగస్టు 15( నినాదం న్యూస్):** ముత్తారం మండలం పారుపల్లి గ్రామానికి చెందిన తగరపు వినోద్ (20) క్రిమిసంహారిక మందు తాగి మృతి చెందాడు.పోలీసుల కథనం ప్రకారం.. తగరపు లింగయ్య లక్ష్మి దంపతులకు ఐదవ సంతానం వినోద్ అ క్రమంలో కుటుంబం పై అప్పుల భారం పడడంతో తరుచూ కుటుంబసభ్యులు అప్పుల విషయంపై చర్చించుకుంటున్న తరుణంలో మనస్థాపానికి గురైన వినోద్ జూలై 27న ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.విషయం గమనించిన తల్లిదండ్రులు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడినుండి మెరుగైన వెద్యం కోరకు కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ గురువారం ఉదయం మరణించాడు.మృతుని తండ్రి లింగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గోపతి నరేష్ తెలిపారు.

## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థానిక ప్రధాన కార్యాలయంలో
# 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**హైదరాబాద్, (నినాదం న్యూస్) :** హైదరాబాద్ కోఠిలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్థానిక ప్రధాన కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకాన్ని బ్యాంక్ సీజీఎం రాజేష్ కుమార్ ఎగురవేశారు. అనంతరం జాతీ య గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా సీజీయం రాజేష్ కుమార్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం అవిశ్రాంతంగా పోరాడిన వీరయోధులకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఒక గొప్ప నివాళి అని అన్నారు. వారి త్యాగాల వల్లనే ఈరోజు మనం స్వేచ్ఛాయుతమైన, ప్రజాస్వామ్య దేశంలో జీవిస్తున్నామని, వారు చేసిన త్యాగాలకు మనం ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. ఈ ప్రత్యేక సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేయడం తనకు గర్వంగా, ఆనందంగా ఉందని వ్యక్తం చేశారు. మనలాంటి విభిన్న సంస్కృతులు కలిగిన దేశంలో ఐక్యతే మన బలం అని రాజేష్ కుమార్ పేర్కొన్నారు. లెక్కలేనన్ని సంస్కృతులు, భాషలు, సంప్రదాయాలతో మన దేశం అల్లిక జరిగిన ఒక చక్కని పట్టువస్త్రం లాంటిదని, ఒక్కొక్క సంప్రదాయం మనల్ని నిర్వచించే గొప్ప సంప్రదాయాలకు దోహదం చేస్తుందని అన్నారు. ఐక్యత అనేది ఒక ఆచరణాత్మక అవసరం, ఇది మన సమిష్టి బలాన్ని ఉపయోగించుకుని మనం ఎదుర్కొనే విభిన్న సవాళ్లను పరిష్కరించడానికి మనకు శక్తినిస్తుందని తెలిపారు. ఐక్యంగా నిలబడటం ద్వారా, మన వైవిధ్యం విభజనకు కాకుండా బలం కోసం ఒక మూలంగా మారేలా చూసుకొనవచ్చునని అన్నారు. సుసంపన్నమైన మరియు సామరస్యపూర్వక భవిష్యత్తుకు మార్గం సుగమం చేయవచ్చని అన్నారు. 1947లో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, భారతదేశం సామాజిక-ఆర్థిక మరియు సాంకేతిక రంగాలలో గణనీయమైన పురోగతి సాధించిందని, నేడు మనం ప్రపంచం గుర్తించి, గౌరవించే ఒక ప్రపంచ శక్తిగా ఉన్నామని, ఈ ఆర్థిక పరివర్తనలో బ్యాంకింగ్ రంగం కీలక పాత్ర పోషించిందని అన్నారు. అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ ఆర్థిక పరివర్తనలో ముందంజలో ఉందని, ఆర్థిక సేవలను అందించడమే కాకుండా, లక్షలాది మంది భారతీయులకు అధికారం కల్పించి, వారిని అధికారిక బ్యాంకింగ్ రంగంలోకి తీసుకువచ్చామని తెలిపారు. ఆర్థిక చేర్పు, సామాజిక బాధ్యత మరియు జాతి నిర్మాణం పట్ల తమ నిబద్ధత చెక్కుచెదరలేనిదని పేర్కొన్నారు. మన దేశ పురోగతి యొక్క ప్రయాణంలో నిరంతర భాగస్వామిగా ఉన్న ఎస్‌బీఐ కుటుంబంలో భాగమైనందుకు తామందరం గర్వపడుతున్నామని రాజేష్ కుమార్ అన్నారు. కాలక్రమేణా, ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, పీఎంఎస్‌బీవై, పీఎంజేజేబీవై వంటి ప్రభుత్వ సామాజిక భద్రతా పథకాలకు బ్యాంక్ చురుకుగా తమ మద్దతు ఇస్తున్నదని ఆయన చెప్పారు. ఈ పథకాలు దేశవ్యాప్తంగా ప్రజల జీవితాలను మార్చాయని తెలిపారు. జాతి నిర్మాణంలో మన పాత్ర కేవలం సంఖ్యల గురించి మాత్రమే కాదని, జీవితాలను స్పృశించడం మరియు మార్పు తీసుకురావడం గురించి అని ఆయన అన్నారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే లక్ష్యంతో వికసిత భారత్ కలను సాకారం చేయడానికి మనమందరం కలిసి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్‌బీఐ మార్చి 2024 నాటికి ?3.25 ట్రిలియన్ల వ్యాపారాన్ని దాటిందని, ప్రస్తుతం ?3.43 ట్రిలియన్ల వ్యాపారాన్ని కలిగి ఉందని అన్నారు. ఈ విజయానికి సిబ్బందికి తన అభినందనలు తెలియజేశారు. సైబర్ నేరాల ముప్పు పరిశ్రమ ఎదుర్కొంటున్న పెద్ద సవాలు అని, వినియోగదారులను మరియు బ్యాంకును రక్షించడానికి అన్ని సమయాల్లో అప్రమత్తంగా మరియు చురుకుగా ఉండాలని అని ఆయన ఉద్యోగులను కోరారు. సైబర్ నేరాల ఫిర్యాదులను పరిష్కరించడానికి ఎస్‌బిఐ 24 గంటలూ పనిచేస్తోందని, ప్రస్తుత డిజిటల్ లావాదేవీల ప్రపంచంలో వివిధ రకాల నష్టాలను తగ్గించేందుకు సైబర్ భద్రతా ప్రక్రియలతో సహా భద్రతా చర్యలను నిరంతరం అప్‌గ్రేడ్ చేయాలని తమ బ్యాంక్ లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. ఎస్‌బీఐ లో కొత్త శాఖలు, సేవా విభాగ ప్రారంభం, విభజన భయానక స్మృతి దినోత్సవం వేడుకలు మెరుగైన కస్టమర్ సేవలను అందించేందుకు వీలుగా ఛానల్ మేనేజ్‌మెంట్ మరియు కస్టమర్ సర్వీస్ విభాగం యొక్క కొత్త ప్రాంగణాన్ని ఈరోజు ప్రారంభించారు. కస్టమర్ సంతృప్తిని అందించడమే తమ ముఖ్య ఉద్దేశమని, ప్రతి అడుగులోనూ కస్టమర్లకు ఆనందాన్ని కలిగించడానికి తమ సిబ్బంది అంకితభావంతో పనిచేస్తారని తెలిపారు. అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల ప్రజల అవసరాలను తీర్చడానికి, ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో 75 కొత్త శాఖలను ప్రారంభించాలని యోచిస్తున్నామన్నారు. వీటిలో ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) ప్రాంతంలో 15 శాఖలు ఉంటాయని తెలిపారు. 1947లో భారతదేశ విభజన సమయంలో జరిగిన విషాద సంఘటనలను గుర్తుచేసుకునేందుకు బుధవారం రోజున హైదరాబాద్ ప్రధాన శాఖలో విభజన భయానక స్మృతి దినోత్సవ ప్రదర్శనను సీజీఎం రాజేష్ కుమార్ ప్రారంభించారు. అనేక సాంప్రదాయ నృత్యాలు ప్రదర్శించారు. క్రీడలు, నృత్యం, విద్య మరియు అనేక ఇతర రంగాలలో ఉత్కృష్టమైన సాధన చేసిన సిబ్బంది మరియు వారి పిల్లలను ఈ సందర్భంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు రష్మీ సిన్హా, ప్రకాష్ చంద్ర బరోర్ (జనరల్ మేనేజర్ ఎన్డబ్ల్యూ-2), రవి కుమార్ వర్మ (జనరల్ మేనేజర్ ఎన్డబ్ల్యూ-1), డిప్యూటీ జనరల్ మేనేజర్లు మరియు ఇతర ఉన్నతాధికారులు, ఉద్యోగులు మరియు వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741